ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, జూలై 18, 2007

1వ శా. ప. II స. వాల్యూం -- II నంబరు --2

శక సంవత్సరము - 1929, ఆషాఢం - 27

## WEDNESDAY, THE 18th JULY, 2007

## 1 L.C. I I S. VOL-- I I No. - 2

27 - Ashadh, 1929 - S.E.

#

శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పాలడుగు వెంకటరావు |
| | | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీమతి పుల్లా పద్మావతి |
| | | శ్రీ పి. యాదగిరి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి.సుశీల |

--------

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
అధికార నివేదిక

(మొదటి శాసన పరిషత్తు )
(రెండవ సమావేశము : రెండవ రోజు )
**బుధవారము, జూలై 18, 2007**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సంతాప ప్రతిపాదన

   1. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ సుంకర సత్యనారాయణ గారి మృతి పట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీమతి సి.హెచ్. సంతోషమ్మగారి మృతి పట్ల

4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

5. ప్రకటనలు

   1. వైస్ ఛైర్మన్ ప్యానల్ గురించి
   2. ఇండిపెండెంట్ సభ్యులు ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌గా ఏర్పడుట గురించి
   3. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తులో టి.డి.ఎల్.పి. నాయకుడు, ఉపనాయకుల పేర్ల గురించి
   4. కొందరు సభ్యులు కలిసి డెమోక్రాటిక్ పీపుల్స్ ఫ్రంట్‌గా ఏర్పడుట గురించి
   5. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరరావు గారి అరెస్టు గురించి
   6. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు సభ్యులు శ్రీ జల్లి విల్సన్‌ని పోలీస్ కస్టడీలోనికి తీసుకొనుట గురించి

6. ప్రత్యేక ప్రస్తావన

7. లఘుచర్చ

   నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టుటకు తీసుకోవలసిన చర్యల గురించి


---------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

*( సభ సమావేశం కాగానే టి.ఆర్.ఎస్. సభ్యులు లేచి నిలుచుని తమ ఎడ్జర్నమెంట్ మోషన్‌ను చర్చకు చేపట్టవలసిందిగా కోరారు )*

*( టి.ఆర్.ఎస్. సభ్యులు " సచార్ కమిటీ నివేదిక అమలుకు శాసన మండలి ఏకగ్రీవ తీర్మానం చేయాలి " అనే ప్లకార్డును అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు )*

MR. CHAIRMAN: No adjournment motions now. You can mention it after completion of the question hour.

శ్రీ సిహెచ్. సీతారాములు : సర్, మా పార్టీ నుంచి మేము కూడా ఎడ్జర్నమెంట్ మోషన్‌ను ఇచ్చాము.

MR. CHAIRMAN: I will not allow interruptions in the question hour.

శ్రీ కె.దిలీప్ కుమార్ : సర్, మా ఎడ్జర్నమెంట్ మోషన్ మీద డిస్కస్ చేయాలని మేము కోరాము, మీరు కాదన్నారు. కనీసం ప్రొటెస్ట్ చేయడానికైనా అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: You can mention it after completion of the question hour.

శ్రీ కె.దిలీప్ కుమార్ : మేము ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: Please resume your seats. Kindly mention it after completion of the question hour.

శ్రీ కె.దిలీప్ కుమార్ : నా రిక్వస్ట్ ఏమిటంటే, నేను ప్రొటెస్ట్ చేస్తాను.

MR. CHAIRMAN: Let the House go with the question hour. You can mention it after completion of the question hour. The decision was taken in the Rules Committee, which is there in the Rules Book. Kindly cooperate with the chair.

**(ఈ దశలో టి.ఆర్.ఎస్. సభ్యులు శ్రీ హెచ్.ఎ.రెహమాన్, ఆర్.సత్యనారాయణ వెల్‌లోకి వచ్చారు)**

Don't violate the Rules of the House. It is not good.

# నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

# నిత్యావసర వస్తువుల పంపిణీకై గ్రేడింగు పద్ధతి

ప్రశ్న నెం.1(44)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ – గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరకుల పంపిణీ కోసం మునిసిపల్ కార్పొరేషన్లలో గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతున్నదా ?

(ఆ) రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో పంపిణీ చేస్తున్న కిరోసిన్, చక్కెర కోటాను పెంచే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా ?

**ఆహార, పౌర సరఫరాలు, నియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి ( శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి )ః**

(అ) లేదండీ

(ఆ) లేదండీ

శ్రీ కె.లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, మన ప్రియతమ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ మన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను మంజూరు చేయడం సర్వత్రా ఆమోదయోగ్యం, హర్షణీయమైన విషయం. అనేక వేల మంది పేదలకు రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో కేవలం కలగానే మిగిలిపోయిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విజయవంతంగా చేపట్టి పేద, మధ్య తరగతి ప్రజలందరికీ అందజేయడం జరిగింది. పేదలకు తెల్ల రేషన్ కార్డులను, మధ్య తరగతి, సామాన్య ప్రజలకు పింక్ రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. రాజమండ్రిలో 40,000 మందికి కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది.

( వెల్‌లో వున్న టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. CHAIRMAN: The House is adjourned for five minutes.

(Then the House adjourned at 10.07 am)

**(శాసన పరిషత్తు తిరిగి విరామం అనంతరం ఉ.10.15 ని.లకు సమావేశమైనది.)**

**( గౌ.వ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చన్ అవర్

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి: నేను ఇందాకే చదివాను.

جناب ابراہیم بن عبداللہ مسقطی ۔ چیرمین صاحب! میری آپ سے گذارش ہے کہ سچر کمیٹی رپورٹ پر عمل آوری جلد سے جلد ہونا چاہیئے ۔ All Party Delegation لے کر وزیر اعظم منموہن سنگھ صاحب کے پاس جانا چاہیئے ۔

(అంతరాయం )

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి: అధ్యక్షా, కిరోసిన్ పంపిణీలో భారత ప్రభుత్వం చేసిన సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచిన మంత్రివర్గ సమన్వయ సూచనల మేరకు మున్సిపల్ కార్పొరేషన్‌లో 10 లీటర్లు రు.9.50 చొప్పున ఇవ్వడం జరిగింది. మండల కేంద్రాల్లో 5 లీటర్ల చొప్పున రు.9.50కి ఇవ్వడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో గరిష్టంగా 3 లీటర్లు రు.9.50కి ఇవ్వడం జరిగింది. పై అన్ని ప్రాంతాలలో గరిష్టంగా 2 లీటర్లు రు.9.50 చొప్పున లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుంది. 1999 జూలైలో దీపం పథకం ప్రారంభమయిన తరువాత 5.5 లీటర్ల చొప్పున ఒక్కొక్కరికి 21 కిలో లీటర్ల కిరోసిన్ కోటా ప్రభుత్వం తగ్గించడం జరిగింది. ఈ ప్రభుత్వం గౌరవ రాజశేఖరరెడ్డిగారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికిఈ విషయాన్ని తీసుకువెళ్లడం జరిగింది. 21 కిలో లీటర్లు పెంచాలని అడిగిన తరువాత 3,535 కిలో లీటర్లు మాత్రమే కేటాయింపు చేశారు. 17,400 కిలో లీటర్ల కిరోసిన్ పెంచడానికి ఈ మధ్యకాలంలో కేంద్ర మంత్రిని కోరడం జరిగింది. కేంద్ర పరిధిలో ఈ కార్యక్రమం వారి సూచన మేరకు జరుగుతుంది.

శ్రీ కె.లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్: ఇందాక చెప్పినట్లు, రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో పేద వర్గాలవారికి అర్హులైన పేదలకు తెల్లరేషన్‌కార్డులు ఇవ్వడం చాలా భారీఎత్తున జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా, ఈ రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న అందరికి తెల్ల కార్డులు ఇవ్వడం, సామాన్య, మధ్య తరగతి ప్రజానీకానికి గులాబి రంగు కార్డులు ఇవ్వడం, పెద్ద ఎత్తున జరుగుతున్న సందర్భంలో గత రెండు నెలలూ ఎక్కడ ప్రజా పథం కార్యక్రమంలో కార్డు లేదంటున్నారో, వారికి రీ-సర్వే చేయించి అర్హులైన వారందరికి తెల్ల కార్డులు భారీఎత్తున ఇస్తున్నారు. విప్లవాత్మకమైన మార్పులు రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తరఫున వచ్చిందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా, ఆ సంగతి మనందరం గుర్తు చేసుకోవలసినదే. రాజమండ్రిని మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేసిన తరువాత ఆన్‌పార్‌విత్‌ది అదర్ మున్సిపాలిటీస్ హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ నగరాలలో ఫెయిర్ ప్రైజ్ షాప్స్ ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ అవుతున్నాయి.

ఉ.10.20

హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ లలో ఏవిధంగా పది లీటర్ల కిరోసిన్ ఇస్తున్నారో అదే విధంగా రాజమండ్రి కార్పోరేషన్ పరిధిలో కూడా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ః అధ్యక్షా, మీరు ఇంతకు ముందు హౌసును ఎడ్జోర్న్ చేశాను, మా రిక్వెస్ట్‌కు మీరు ప్రతిస్పందించాలని కోరుతున్నాం .

CHAIRMAN: You mention after Tea Break.

శ్రీ యం .వి. యస్. శర్మ ః ఈ చౌకధర దుకాణాల ద్వాం నిత్యావసర వస్తువుల పంపిణీని తెల్లకార్డులున్న పేద వారందరికీ ensure చేయడం లేదు. విశాఖపట్నం, హైదరాబాదు లాంటి మహానగరాలకు వలస వచ్చిన వారు చాలా మంది వున్నారు. వారందరికీ రేషన్ కార్డులు లేక, వంట గ్యాస్ లేక , కిరోసిన్ పంపిణీ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై మంత్రిగారు స్పందించి ఏవిధమైన నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ యం . మాణిక్ రావు ః అధ్యక్షా, రాజమండ్రి, హైదరాబాదు చాలా పెద్ద మున్సిపల్ కార్పోరేషన్స్ . రంగారెడ్డి జిల్లాలోని తాండూరు చిన్న మున్సిపాలిటీ. దానికి బియ్యం కేటాయింపుల విషయంలో ఎప్పుడూ షార్టేజే , షార్టేజ్ కిరోసిన్ అయితే ఒక బ్యారెల్ తీసుకుంటే ఆటోమేటిక్‌గా ఐదు లీటర్లు తక్కువగా వుంటుంది. ఎందుకని అడిగితే– సివిల్ సప్లైస్ నుంచే తక్కువగా వస్తోంది, మేము ఏమి చేయలేమంటున్నారు. ఇది జనరల్ కాంప్లెయింట్. ఫుడ్ కార్పోరేషన్ రైస్ చూస్తే it is not upto the mark. నెక్స్ట్ టైము కావాలంటే మీకు ఫుడ్ సప్లై కార్పోరేషన్ నుంచి వచ్చే ప్యాకెట్‌ను తీసుకొచ్చి మీముందు పెడతాను. It is not useful for anybody. Either the Government of India or the Government of Andhra Pradesh does not have any control. I request the Hon'ble Minister to ensure that the system going on is changed.

శ్రీ కె. ఆర్. అమోస్ ః అధ్యక్షా, ఈ కిరోసిన్ డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి ఏఏ నార్మ్స్ ప్రకారం డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారో చెప్పారు. కిరోసిన్ సరిగా అందడం లేదని చాలా వరకు ప్రజల్లో అపోహలున్నాయి. దానికి కారణాలు కూడా వెతకవలసిన అవసరం వుంది. గతంలో గవర్నమెంటు వైపు నుంచి షాపు లెవెల్ వరకు ఫుడ్ అడ్వయిజరీ కమిటీలను వేశారు. అవి సరిగా ఫంక్షన్ చేసినట్లయితే ఈ నిత్యావసర వస్తువులు ఏ మార్గాల ద్వారా తరలిపోతున్నాయి, అందరికీ ఎందుకు అందడం లేదనే విషయాన్ని తెలుసుకోవచ్చు. ఈ కమిటీలకు కొన్ని అడిషనల్ పవర్స్ ఇచ్చి , ఎక్కడైతే ఈ వస్తువులను పంపిణీ చేస్తున్నామో అక్కడ మానీటర్ చేసే విధంగా, ఎవరైతే నిత్యావసర వస్తువుల కోసం వస్తారో వారికే ఇచ్చేలా చర్యలు తీసుకుంటే ప్రజలకు న్యాయం జరుగుతుందని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

SRI RUDRARAJU PADMARAJU: The Hon'ble Minister has just now mentioned that they are supplying ten liters of kerosene in cities, 5 liters in Municipalities and three in villages. నేను ముఖ్యంగా కోరేదేమంటే – సిటీస్‌కు సంబంధించి కుకింగ్ గ్యాస్ ఉంటుంది, అక్కడ కరెంటు కూడా నిరంతరాయంగా వుంటుంది, అక్కడ పది లీటర్లు ఇవ్వడం తప్పని కాదు గానీ గ్రామాలలో కరెంటు సరిగా వుండదు, అదే విధంగా కుకింగ్ గ్యాస్ సమస్య కూడా వుంటుంది . కాబట్టి దయచేసి గ్రామ స్థాయిలో వుండే వారికి కిరోసిన్ ఏమైనా పెంచే ఆలోచన, అవకాశం వుందా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, ఈ డిపియల్ సెంటర్స్ ద్వారా రేషన్ కార్డులు ఇవ్వడంలో కొన్ని పొరపాట్లు జరిగాయి. చాలా చోట్ల వైట్ కార్డుల వారికి పింక్ కార్డులు ఇచ్చారు. అంత్యోదయ అన్న యోజన క్రింద గుర్తించిన వారికి కూడా పింకు కార్డులు రావడం జరిగింది. కొన్ని చోట్ల ఫోటోలు తీశారు గానీ కార్డులు ఇవ్వలేదు. లోకల్‌గా వుండే అధికారులు, జిల్లా కలెక్టర్, అధికారులను అడిగితే కమిషనరేట్ నుంచి కంప్యూటర్ లాక్ ఓపెన్ చేసిన తర్వాత రెక్టిఫై చేస్తామంటున్నారు. చాలా మండలాలలో కొన్ని వందల మంది పేద వారికి ఈ తెల్ల రేషన్ కార్డులు రాలేదు. ఆరు నెలల నుంచి రేషన్ కార్డులు అందని పరిస్థితి వుంది. కావున అర్హులైన వారందరికీ, అదే విధంగా అంత్యోదయ అన్న యోజన క్రింద గుర్తించబడిన వారికి వెంటనే రేషన్‌కార్డులు అందజేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, ప్రభుత్వం ఈ కార్డుల మీద బియ్యం, షుగర్, కిరోసిన్ పంపిణీ చేయడం జరుగుతోంది. షుగర్ విషయంలో మార్కెట్ రేటు, ప్రభుత్వం రేటు తేడా లేదు కాబట్టి సమస్య లేదు. కాని కిరోసిన్ పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెటుకు పోతోంది. దాన్ని అరికట్టడానికి ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకున్నారో తెలియజేయవలసిన అవసరం వుంది. ఫుడ్ అడ్వయిజరీ కమిటీలను గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వేశారు, కాని అవి ఎక్కడా సక్రమంగా పని చేయడం లేదు. అందుకే అనేక రకాల ఇబ్బందులు వస్తున్నాయి. ఈ కమిటీల సమావేశాలు సరైన పద్ధతిలో , ఇన్‌టైములో జరపవలసిన అవసరం వుంది. దాని మీద కూడా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటరమణారెడ్డి : సార్, గతంలో 5 వ తారీఖు నుంచి 25 వ తారీఖు వరకు కిరోసిన్ సరఫరా జరిగేది. కాని ఈ మధ్య ప్రభుత్వం 20 వ తారీఖు లోపలే సరఫరా చేయాలని నిబంధన పెట్టడం వల్ల కొంత కిరోసిన్ కోటా ల్యాప్స్ అయ్యే అవకాశం వుందని చాలా మంది డీలర్స్ చెబుతున్నారు. కావున దాన్ని 25 వ తారీఖు వరకు పెంచాలని కోరుతున్నాను. ఫుడ్ అడ్వయిజరీ కమిటీలు జిల్లా స్థాయిలో గాని, మండల స్థాయిలో గాని సమావేశమవడానికి ఒక డేటును ఫిక్స్ చేసి, ప్రతి రెండో సోమవారమా లేక ఇంకొక రోజా ఆలోచించి అవి తప్పకుండా సమావేశమయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఈ సమావేశాలు రెగ్యులర్‌గా జరిగితే ప్రజలకుండే సమస్యలు తొలగిపోవడానికి అవకాశం వుంది. దాన్ని ఒక mandatory గా పెట్టి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్. చిన్నరాజప్ప : అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ తెల్లకార్డులు ఇస్తోందని మంత్రిగారు చాలా గొప్పగా చెప్పారు. కాని హౌస్‌హోల్డ్స్‌లో 25 శాతం అనర్హులైన వారికి తెల్లకార్డులు ఇవ్వడం జరిగింది. ఈ తెల్లకార్డులను ఒక వ్యాపారంగా చేసి ఆనాటి ఎంఆర్ఓలు అనర్హులకు, భూస్వాములకు, ధనిక వర్గాల వారికి ఈ కార్డులను ఇచ్చి దుర్వినియోగం చేసిన పరిస్థితి వుంది. అదే విధంగా సివిల్‌సప్లైలో కిరోసిన్ సకాలంలో అందడం లేదు. బ్లాక్ మార్కెటింగుకు తరలిపోతోంది. తెల్లకార్డులు తీసుకున్న అనర్హులైన వారి విషయంలో రీసర్వే చేసి, వాటిని క్యాన్సిల్ చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుందా? అదే విధంగా కిరోసిన్ సక్రమంగా పేద ప్రజలకు అందించే విధంగా ప్రభుత్వం ఏమి చర్యలు గైకొంటుందో తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రేషన్ కార్డులు ప్రజలకు ఇస్తున్నట్లుగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూడా ఇస్తే బాగుంటుంది. ప్రత్యేకంగా సివిల్ సప్లైస్ నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులకు బియ్యం ఇస్తే

బాగుంటుంది. కారణమేమంటే – కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు డి.ఏ. ఇచ్చిన తర్వాత ఇక్కడ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆరు నెలలకో, లేక ఎనిమిది నెలలకో, ఒకోసారి సంవత్సరానికో రాష్ట్ర ప్రభుత్వం డి.ఏ. ఇస్తోంది. ఈ మధ్య కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతాయి. కావున ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఒక పర్టిక్యులర్ కలర్‌తో ( పింక్ అండ్ వైట్ కార్డుల మాదిరిగా) రేషన్ కార్డులు ఇచ్చి, వారికి సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు ద్వారా నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తే బాగుంటుంది. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన డి.ఏ. కొద్దిగా లేటైనా ఫర్వాలేదు కాబట్టి ఆ దిశలో చర్యలు తీసుకోవాలని అమాత్యుల వారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణ : అధ్యక్షా, వెనుకబడిన ఆదిలాబాదు జిల్లాలో పౌరసరఫరా వ్యవస్థ చాలా దారుణంగా తయారైంది. ముఖ్యంగా ఏజన్సీ ఏరియాలో అంటే నార్నూరు, సిర్పూర్ ఇలాంటి మండలాలలో కావచ్చు, ఇన్నారెడ్డి మండలంలోని మారుమూల గ్రామాలు కావచ్చు, లేకపోతే చెన్నూరు, సిర్పూర్, బెజ్జూరు మండలాలు కావచ్చు, ఈ ప్రాంతాలలో కిరోసిన్ ఏమాత్రం అందడం లేదు. అక్కడ కొన్ని గ్రామాలలో కరెంటు లేకపోవడం వల్ల – ఆదిమ మానవుని కాలంలో ఏవిధంగా నైతే మంటలు వేసుకుని చుట్టూ కూర్చునే వారో, అదే విధంగా కిరోసిన్ లేకపోవడం వల్ల ప్రజలు రాత్రి పూట మంటలు వేసుకుని అందరూ కూర్చుని ఆ వెలుతురులో భోజనాలు తొందరగా ముగించుకుని పడుకుంటున్న పరిస్థితి వుంది. ఒక వైపు గ్రామాలలో కరెంటు లేదు, మరొక వైపు కిరోసిన్ సక్రమంగా సరఫరా కావడం లేక ప్రజలు చాలా దారుణమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరీంనగర్ జిల్లాలో మంథని, మహదేవ్‌పూర్, కాటారం వంటి వెనుకబడ్డ ప్రాంతాలలో కిరోసిన్ సరఫరా చాలా అస్తవ్యస్థంగా తయారైంది. కావున ఈ పరిస్థితులను మార్చడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీ వై. వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, 13.7.2007 నాడు గవర్నమెంట్ జి.ఒ.నెం.93 విడుదల చేసింది. అందులో జిల్లా లెవల్, మండల లెవల్, విలేజ్ లెవల్ ఫుడ్ అడ్వైజరీ కమిటీలని చెప్పారు. జిల్లా లెవల్‌లో ఫుడ్ అడ్వైజరీ కమిటీలు జరుగుతున్నాయి, మండల స్థాయికి వచ్చేసరికి, ఎం.పి.టి.సిలతో జరగాలి. అవి ఎక్కడా జరగడం లేదు. గ్రామ స్థాయికి వచ్చేసరికి సర్పంచ్ అధ్యక్షతన ఫుడ్ అడ్వైజరీ కమిటీలు జరగాలి. అక్కడ కూడా కనీసం నామమాత్రంగా ఎక్కడా జి.ఒ విడుదల అయిన తరువాత ఒక్క మీటింగ్ కూడా జరగలేదు. ఆ విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తుందో దయచేసి పరిశీలించాలి. అలాగే కొన్ని ప్రాంతాలలో రెడ్ కార్డ్స్ ఉన్నవారికి కిరోసిన్ ఇవ్వమని చెబుతున్నారు. ప్రభుత్వం ఏమో ఒక పూట కరెంట్ తీసేస్తుంది. కిరోసిన్ లేక కరెంట్ లేక గ్రామీణ ప్రాంతాలలోని వారు ఏ రకంగా జీవన గడపాలో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడారు. కొంత మంది సభ్యులు చాలా విపులంగా వారి యొక్క హృదయ స్పందన చెప్పడం జరిగింది. ప్రభుత్వం కూడా అదే ఉద్దేశ్యంతో సివిల్ సప్లైస్ యాక్టివిటీని క్రింది స్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకూ పటిష్టం చెయ్యాలని, పేద వారికి అందవలసిన ఫలాలను అందించాలని ముఖ్యమంత్రి గారు 140 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి ఐరిస్ విధానం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇంతకు ముందు ఈ రాష్ట్రంలో వైట్ కార్డులు కోటి 22 లక్షలుంటే ఐరిస్ చేసిన తరువాత కోటి డెబ్బై లక్షల వరకూ పెరిగింది. అంటే దాదాపు నలభై ఏడు లక్షల కార్డులు పేద

వర్గాల వారికి ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుంది. అదే విధంగా అంత్యోదయ అన్నయోజన కార్డులు 1436045 అన్నపూర్ణ కార్డులు 55,895, టోటల్ బి.పి.ఎల్ కార్డులు కోటి 39 లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై తొమ్మిది ఉంటి ప్రస్తుతం 184,99,790 బి.పి.ఎల్ కార్డులున్నాయి. అంటే 45,60,161 కార్డులు పెరిగాయి. మొత్తం మీద తీసుకుంటే 25 లక్షల 49 వేల 221 కార్డులు పెరిగాయి. ఈ మధ్య కాలంలో నేను సంబంధిత కేంద్ర మంత్రి దగ్గరకు వెళ్లి కిరోసిన్ కోటా పెంచమని అడిగాము. గౌరవ సభ్యులిచ్చిన సూచనల మేరకు, ఎక్కడైనాచిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఎఫ్.సి.ఐ స్టాక్స్ గురించి గౌరవసభ్యులు చెబుతున్నారు. లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంట్ ద్వారా తూనికల శాఖను మరింత కట్టుదిట్టం చేసాము. రైడ్స్ కుడా జరిపిస్తున్నాము. చాలా చోట్ల డి.పి.ఎల్ సెంటర్స్ పెట్టాము. ప్రజా పథంలో ఇంతకు ముందు కార్డ్స్ కావాలని యం.ఆర్.ఒ ఆఫీసు చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగేవారు. కాని ఈ మధ్య కాలంలో రాష్ట్రప్రభుత్వం ఐరిస్ విధానం పెట్టింది. కొంతమందికి తెల్ల కార్డులు రాలేదు. త్వరలో వారికి కూడా తెల్ల కార్డులు అందేలా ప్రయత్నం చేస్తాము. జిల్లా, రాష్ట్ర సలహా మండలి గురించి చెప్పారు. ఈ క్వశ్చన్‌కి సంబంధం లేదు. అయినా పూర్తి వివరాలు చెబుతాను. దాని గురించి సలహా మండలిలో చర్చిస్తున్నారు. ఇంకా కొన్ని గ్రామాలలో జరగవలసిన పరిస్థితి ఉంది. అవి కూడా సంబంధిత కలెక్టర్స్‌కి, జాయింట్ కలెక్టర్స్‌కి ఆదేశాలివ్వడం జరిగింది. అసెంబ్లీ సమావేశాల తరువాత ప్రతి జిల్లా రెవ్యూ మీటింగ్‌లో అందరి ప్రజాప్రతినిధులను పిలిపించి, వారి హృదయ స్పందనను తెలుసుకొని, సామాన్య మానవుడికి నిత్యావసర వస్తువులు అందేలా ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మనవిచేస్తున్నాను.

## నీటిపారుదల ప్రాజెక్టు పనులలో శాఖల మధ్య సమన్వయం

ప్రశ్న నెం. 2(10)

శ్రీ దాడి వీరభద్ర రావు – గౌరవనీయులైన భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. అనకాపల్లి సహకార చెక్కర ఫ్యాక్టరీ సభ్యులు కానివారికి చెరకు హార్వెస్టింగు ఛార్జీలను, చెల్లించగా ఆ ఛార్జీలను ఫ్యాక్టరీ సభ్యులకు చెల్లించని విషయం వాస్తవమేనా

ఆ. అయితే , హార్వెస్టింగు ఛార్జీలను సభ్యులకు చెల్లించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (డా.జె. గీతారెడ్డి)**

అ. సాధారణంగా సహకార చెక్కర ఫ్యాక్టరీలు హార్వెస్టింగు ఛార్జీలను సభ్యులకు చెల్లించవు. అయితే, అనకాపల్లి సహకార చెక్కర ఫ్యాక్టరీ తనకు అవసరమైనంత చెరుకును పూర్తిగా పొందడానికి బోర్డు అనుమతితో ఒక ప్రోత్సాహక చర్యగా సభ్యులు కాని వారికి హార్వెస్టింగు ఛార్జీలను చెల్లించింది.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, స్థానికులకు న్యాయం జరగడం లేదనే నినాదం రాష్ట్రమంతటా వస్తుంది. అనకాపల్లిలో షుగర్ ఫ్యాక్టరీలో షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించినటువంటి మెంబర్స్, షేర్ హోల్డర్స్ ఎవరైతే షుగర్ కేన్ సప్లై చేసారో వారికి తక్కువ అమౌంట్ పే చేస్తూ, ఇతర షుగర్ ఫ్యాక్టరీల తాలుకా ఏరియాస్‌లో ఉన్న వారందరికీ ఎక్కువ పేమెంట్ చేసేసిస్టమ్‌ని ఇక్కడ ప్రవేశపెట్టడం వల్ల లోకల్‌గా ఫ్యాక్టరీ తాలుకా మెంబర్స్

డీమోరలైజ్ అవుతున్నారు. క్రిందటి సంవత్సరం 145 రూపాయలు తక్కువ ఇచ్చారు, ఈ సంవత్సరం 90 రూపాయలు తక్కువ ఇచ్చారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారు. దీనికి కారణం లక్షా ఇరవై ఎనిమిది వేల టన్నులు లోకల్‌గా క్రషింగ్‌చేయడానికి ఎగ్రిమెంట్ ఇచ్చిన తరుణంలో ఆ రైతు దగ్గర నుండి చెరుకును తీసుకోవడానికి నానా ఇబ్బందులు పెట్టి ఇతర ప్రాంతాల నుండి చెరుకును తీసుకురావడానికి కారణాలు ఏమిటి? తీసుకొచ్చిన వారిలో కొన్ని క్లరికల్‌గా కొంతమంది కుమ్మక్కై ఏమి చేసారంటే, లోకల్‌గా ఉన్నటువంటి వారి దగ్గర నుండి తీసుకొని నాన్ లోకల్ అనే పేరు రాసి, బిల్స్ ఎక్సెస్‌గా క్లెయిమే చేసారని కొంతమంది స్టాఫ్‌కి మేనేజ్‌మెంట్‌కి మోలు ఇవ్వడం జరిగింది. దానిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ జరుపుతారా? ప్రతి వాడు హార్వెస్టింగ్ చేస్తారు. దానికి ప్రత్యేకించి లోకల్ పీపుల్‌ని ఇగ్నోర్ చెయ్యవలసిన అవసరం ఏమిటి? ఈ ఫ్యాక్టరీకి 11 షుగర్ ఫ్యాక్టరీల కోపరేషన్ ఉంటే ఈ షుగర్ ఫ్యాక్టరీకి మూడు సంవత్సరాల నుండి ఫుల్ టైం యం.డి లేడు. ఎవరెవరినో రిటైర్డ్ అయిన వారిని తీసుకొచ్చి వారి చేత మేనేజ్‌మెంట్ చేయిస్తున్నారు. ఇటువంటి ఇర్రెగ్యులారిటీస్‌ని అరికట్టడానికి ఫుల్ టైం యం.డిని ఎప్పటి లోగా నియమిస్తారు? 11 కోపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో రైతులకి పేమెంట్స్ లేక సుమారు అరవై కోట్ల రూపాయలు బకాయి పడిన విషయం వాస్తవమేనా? దానిని చెల్లించడానికి తగినటువంటి చర్యలు ఏ విధంగా తీసుకుంటారు, ఎప్పటిలోగా తీసుకుంటారు.

డా.జె. గీతారెడ్డి: అధ్యక్షా, మెంబర్స్‌కి అన్యాయం జరుగుతుందని చెబుతున్నారు. షేర్ హోల్డర్స్‌కి తక్కువ రేటు ఇస్తున్నారని చెబుతున్నారు. నాన్ జోనల్‌లో ఉన్నటువంటి వారికి ఎక్కువ ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. వాస్తవం ఏమిటంటే, క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అనకాపల్లి ..

వారు అక్కడి సభ్యులే. చాలా సార్లు దాడి వీరభద్రరావు గారు ఎం.ఎల్.ఏగా ఎన్నికయ్యారు. 1934లో స్టార్ట్ అయినటువంటి ఓల్డెస్ట్ షుగర్ ఫ్యాక్టరీ అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీ. దాని సామర్థ్యాన్ని పెంచుకోవాలని వన్ ల్యాక్ 30 థౌజెండ్ టన్నుల క్రష్ చెయ్యాలని అనుకున్నారు. అంత క్రేన్ దొరకదు. జోన్ అండ్ నాన్ జోన్ ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. అంత సప్లై కానప్పుడు, మెంబర్స్ ఏమి చేసారంటే, ఔట్ సైడ్ జోనర్స్ నుండి తీసుకొచ్చారు. అన్యాయం ఏమి జరగలేదు. ఎందుకంటే, 7 పర్చేసింగ్ సెంటర్స్ ఉన్నాయి. వైజాగ్‌లో షుగర్ ఫ్యాక్టరీస్‌కి చుట్టుపక్కల నలభై, యాభై పర్చేసింగ్ సెంటర్స్ ఉన్నాయి. వేరే జిల్లాలలో లేదు. అక్కడ మంచి ఫెసిలిటీస్ క్రియేట్ చేసారు.

ఉ.10.40/~~ఎస్‌డిపి/డివిఎల్~~

~~(క్వ.నం.2 కం)~~

~~(గీతారెడ్డి కం)~~

ఈ ఒక్క ఫ్యాక్టరీకే ఏడు పర్చేజింగ్ సెంటర్స్ ఉన్నాయి. అవన్ని దగ్గర, దగ్గరగానే ఉంటాయి. కాబట్టి మెంబర్స్ తమ కేన్‌ను పర్చేజింగ్ సెంటర్స్‌కు తీసుకుని వస్తారు. ఆ తరువాత కోఆపరేటివ్ షుగర్ సొసైటీ వాళ్లు ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు కూడా తామే భరించి కేన్‌ను ఫ్యాక్టరీకి తరలిస్తారు. అయితే మనం అవుట్‌సైడ్ జోన్ నుండి తెప్పిస్తున్నాం. అది 25 కి.మీ.దూరం ఉండొచ్చు, 50 కి.మీ. ఉండొచ్చు. మనం కేన్ క్రష్ చేయాలి. క్రష్ చేయాలనప్పుడు మనకు లక్ష టన్నుల చెరుకు మాత్రమే ఉంది. ఇంకా 25 టన్నులు చేయాలి. దాన్ని మనం బయట నుండి తెప్పిస్తున్నాము. కాబట్టి ఆ మేరకు మనం ఇన్సెంటివ్ ఇవ్వాలి. కాబట్టి బోర్డు తీర్మానం చేయాలి. The Board is very competent. ఆ బోర్డు తీర్మానం మేరకు ఆ 90 రూ.లు , తర్వాత 50 రూ.లు కట్టడం జరిగింది. That is why we are saving almost the same amount. వాళ్లకు ఏ విధంగా అయితే కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ భరిస్తుందో ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్, వాళ్లకు ఆ డబ్బు సేవ్ అవుతుంది. ఆ భారం పడటం లేదు. ఆ భారాన్ని కోఆపరేటివ్ షుగర్ సొసైటీ భరిస్తుంది అని వారికి మరొకసారి తెలియచేస్తున్నాను. అలాగే వారు అన్నది ఏమిటంటే, నాన్ లోకల్ మెంబర్స్‌కు ఎందుకు ఇచ్చారని. మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే, I can only supply the information I got. స్థానికంగా రానందు వల్లే బయట నుండి తీసుకోవలసి వచ్చిందని అంటున్నారు. మిస్‌యూజ్ ఆఫ్ సిస్టమ్ అంటున్నారు. మరి అలాంటి మిస్‌యూజ్ జరిగిందని స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకుని రండి వీరభద్రరావుగారు. దాని గురించి తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాము. రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం చాలా, చాలా ట్రాన్సపరెంట్ ప్రభుత్వం. We are not afraid of any kind of enquiries. సిబిఐ ఎంక్వయిరి వేసిన ప్రభుత్వం ఇది. తప్పు జరిగితే చెప్పండి మేము తప్పకుండా ఎంక్వయిరీ వేయిస్తాము. No full time M.D. అన్నారు. No full time M.D. అంటే we are looking into the matter. Naturally, there are some problems. కొన్ని సమస్యలు ఉన్నాయి. అది చేస్తాము. అఫ్‌కోర్స్, 11 కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌కు ఏరియర్స్ ఉన్నాయన్నారు. అది ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా, వారి మీద ఉన్న గౌరవంతో సమాధానం చెపుతున్నాను. ఈ విషయం ప్రభుత్వానికి బాగా తెలుసు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా మేము ఆప్కాబ్‌తో మాట్లాడటం జరిగింది. వారికి ఉన్న ఏరియర్స్‌ను తొందరగానే మేము చెల్లించే ప్రయత్నంలో ఉన్నాము. ఆప్కాబ్ కూడా అగ్రీ అయిపోయింది. నిజానికి ఈ విషయం మీదనే ఈరోజు మధ్యాహ్నం మూడు గంటలకు ముఖ్యమంత్రి దగ్గర మీటింగ్ ఉంది. రైతుల్ని ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. వారు వీధిన పడకుండా చాలా ప్రయత్నాలు చేస్తోంది. వీరభద్రరావుగారు మీకు ఒక విషయం చెపుతాను. మీరూ ఒప్పుకోవలసిందే. నడుస్తున్నటువంటి ఈ ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసి, దాన్ని ప్రయివేట్‌పరం చేసే పద్ధతిలో మీరు పెట్టారా లేదా? మనకు ఉన్నటువంటి 18 కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీల్లో 7 ఫ్యాక్టరీలను ప్రయివేటుపరం చేశారా లేదా? ఈ ప్రయివేటైజేషన్ నుండి బయట పడాలని చెప్పి మొర పెట్టుకుంటే మా ప్రజాప్రతినిధి కాని , అలాగే చెరుకు రైతులు కాని, ముఖ్యమంత్రిగారు గట్టి నిర్ణయం తీసుకుని ఏడు షుగర్ ఫ్యాక్టరీలను రివైవ్ చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిగారికే దక్కింది. అంతేకాకుండా ఆ షుగర్ ఫ్యాక్టరీని మోడ్రనైజ్ చేయాలని, అలాగే కోజనరేషన్‌కు వెళ్లాలని, ఎక్స్‌ప్యాన్షన్‌కు వెళ్లాలని మంచి ఉన్నత ఆలోచనతో మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రూ. 266

కోట్ల అంచనాలతో లోన్స్‌కు పెట్టడం జరిగింది. ఆ లోన్స్ తొందరగా శాంక్షన్ అయితే, మీ అనకాపల్లి ఫ్యాక్టరీ పూర్తిగా కొత్త ఫ్యాక్టరీగా మారిపోతుందనే మంచి వార్త మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ డి. వీరభద్రరావు : మంత్రిగారు మాట్లాడుతూ అక్కడ అన్నీ సక్రమంగా జరిగాయని చెప్తున్నారు. అక్కడ సక్రమంగా జరగలేదని నేను చెప్తున్నాను. ఎందుకంటే, అక్కడ 1 లక్షా 35 వేల టన్నులు ఉందని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ కేన్ గవర్నమెంట్‌కు రిపోర్టు ఇచ్చారు. ఎం.డి. కూడా 1 లక్షా, 28 వేల టన్నులకు అగ్రిమెంట్ తీసుకున్నామని గవర్నమెంట్‌కు రిపోర్టు సబ్మిట్ చేశాడు. ఆ విధంగా చేసిన సందర్భంలో, కేన్ లేదని చెప్పడం కరెక్టు కాదు. దాన్ని ఎగ్జామిన్ చేయవలసిందిగా కోరుతున్నాను. గవర్నమెంట్ మిస్‌యూజ్ చేయడానికి వారు తీసుకున్న చర్య ఇది. ఈ ఫండ్స్‌ను మిస్‌యూజ్ చేయడానికి వాళ్లు నాన్ లోకల్స్ దగ్గర నుండి కేన్ తీసుకుంటున్నారు. అదొకటి. రెండవది, ఎక్స్‌ప్యాన్షన్‌కు మీరు వెళ్తున్నారు అని చెప్పారు. అలా వెళ్లేటప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చూసే క్రైటేరియా గురించి మీకు మేము చెప్పవలసిన అవసరం లేదు. అందులో ఉన్న క్రైటేరియా -- ఈ షుగర్ ఫ్యాక్టరీ తాలూకు జ్యూరిస్‌డిక్షన్‌లో తగినటువంటి షుగర్ కేన్ ఉంటుందా, అవేలబుల్‌గా ఉందా లేదా? రేపు దీన్ని 2500 టన్నుల కెపాసిటీకి మీరు ఎక్స్‌ప్యాన్షన్ చేసినట్లయితే, లోకల్‌గా అంత షుగర్‌కేన్ సప్లయ్ అవుతుందా లేదా అనే విషయాన్ని పరిశీలన చేస్తారు. చేసేటప్పుడు ఈవేళ మీరే నిర్ధారణ చేస్తున్నారు. ఇక్కడ లేదు, ఇతర ప్రాంతాల నుండి మేము తెప్పిస్తున్నాము అని మీరు అన్నట్లయితే, expansion will not be possible. దాన్ని కూడా మీరు ఆలోచన చేయాలి. ఎక్స్‌ప్యాన్షన్ ప్రపోజల్స్‌కు అది ఆటంకంగా తయారయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి నాన్ లోకల్స్ నుండి తీసుకునే విధానాన్ని మీరు కర్టేల్ చేయండి. జరిగిన దానికి లోకల్ పీపుల్ అందరికీ difference of amount పేమెంట్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా.జె. గీతారెడ్డి : అధ్యక్షా, ఒకవేళ ఎం.డి. నుండి గాని, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ కేన్ దగ్గర నుండి కాని అలాంటి లెటర్స్ ఏవైనా ఉంటే తప్పకుండా నేను పరిశీలిస్తాను. ఇందాక కూడ నేను చెప్పాను. మనందరికీ తెలిసిందే, 1000 టన్నుల చెరుకు ఇప్పుడు క్రష్ అవుతుంది. 2500 టన్నులకు వెళ్లితేనే మనకు ఎక్స్‌ప్యాన్షన్ వస్తుంది. అది మీకు తెలుసు, మాకు తెలిసిందే. షుగర్ కేన్ అవేలిబిలిటి లేదని నేను అనడం లేదు. వాస్తవానికి అనకాపల్లి is known for sugar wealth and Jaggery wealth. అనకాపల్లి జోన్ historically is known as Sugarcane area and Jaggery area. మ్యాగ్జిమమ్ అక్కడే పంటలు పండుతాయి. కాని ఏమవుతున్నది అంటే కొంత మంది రైతుల్లో ఆశలు పెరిగిపోయి, బెల్లం ధర బాగా వస్తోందని, కాబట్టి చాలా మంది ఆ ఆశతో ఇక్కడ సప్లయ్ చేయడం లేదు. మీరు అక్కడి ప్రతినిధిగా, వాళ్లను ప్రేరేపించి స్థానిక షుగర్ ఫ్యాక్టరీకే చెరుకును పంపించాలి, మీరు బెల్లం తయారీకి పెట్టుకోవద్దని, ఆ షుగర్ ఫ్యాక్టరీకి అన్యాయం చేయవద్దని మీరు చెప్తే నేను సంతోషిస్తాను. అక్కడ కేన్ లేదని ఎవరూ అనరు. Historically, it is known as Sugarcane area and Jaggery area. జాగరీ బెల్టు అని అనకాపల్లి జోన్‌ను అంటారు. అనకాపల్లి బెల్లం అంటే బాగా ప్రసిద్ధి చెందినది. కాబట్టి అక్కడి కేన్‌ను ఫ్యాక్టరీకి పంపించకుండా, ఇంకా ఎక్కడికైనా పంపించుకుంటారు. కాబట్టి మీరు కూడా దయచేసి తప్పకుండా ఎక్స్‌ప్యాన్షన్‌కు వెళ్లాలని మీరు కూడా ఆశించాలి. అప్పుడు జరగలేదు. ఇప్పుడు జరుగుతోంది. అప్పుడు మీరు ఎమ్.ఎల్.ఏ.గా ఉన్నారు. ఇప్పుడు ఎమ్.ఎల్.సి. గా, ఒక ప్రజాప్రతినిధిగా మీరు వాళ్లకు చెప్పండి. ఆ విధంగా మా ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యంలో మీరూ పాల్గొంటారని ఆశిస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణ : అధ్యక్షా, ఈ సంవత్సరం చెరుకు పండించిన రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇప్పుడు నేను చెప్పబోయేది--క్రషింగ్‌కు సంబంధించిన విషయం. ప్రధానంగా మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో క్రషింగ్ నిలిచిపోయింది.....

MR. CHAIRMAN : You put a separate question.

SMT. J.GEETA REDDY : He has already put the question. ఆ క్వశ్చన్ వచ్చినపుడు నేను చెపుతాను.

MR. CHAIRMAN : Question No. 3 is postponed at the request of the Member. Question No. 4 is withdrawn by the Member. Question No. 5 is postponed at the request of the Member. Question No. 6 is postponed at the request of the Member. Question No. 7, Sri Durgesh Prasad :

## తిరుమల తిరుపతి దేవస్థానములవారిచే సామూహిక వివాహాలు

ప్రశ్న నెం.7(24)

ప్రశ్న నంబరు 7 సర్వశ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాదు, గిడుగు రుద్రరాజు, ఎం.ఎల్.సి.లు

గౌ. దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) దంపతులకు తాళిబొట్టు, వస్త్రాలను సమకూర్చడం ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం సామూహిక వివాహాలను నిర్వహించాలని ఉద్దేశిస్తున్నదా?

(ఆ) అయితే, తిరుమల తిరుపతి దేవస్థానం ఆప్కో నుండి వస్త్రాలను సేకరించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ జి. రత్నాకరరావు ):

(అ) అవునండీ. " కళ్యాణమస్తు " అనే సామూహిక వివాహాల కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పటికే అమలుపరుస్తున్నది.

(ఆ) తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పటికే ఆప్కో నుండి వస్త్రాలను సేకరిస్తున్నది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, గతంలో టి.టి.డి. వారు నిర్వహించిన కళ్యాణమస్తు సందర్భంగా ఆల్‌రెడీ పెళ్లయిపోయిన వ్యక్తికి మరొక వివాహం చేయడం, ఒక అమ్మాయిని బలవంతంగా తనకు ఇష్టం లేకపోయినా మెడలు వంచి తన్ని వివాహం చేసిన ఘటనలు మనం చూశాం. కాబట్టి తిరిగి అటువంటి అపశ్రుతులు జరగకుండా ముందుగా వధూవరుల యొక్క యాంటిసెండ్స్, తల్లిదండ్రుల యొక్క యాంటిసెండ్స్ తెలుసుకునేటటువంటి ఒక ప్రక్రియ చేపట్టే ఆలోచన ఏమైనా ఉందా?

ఉ.10.50

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేని విధంగా మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి ఆద్వర్యంలో బడుగు, బలహీన వర్గాల వారికి, పేదలకు కళ్యాణాలు జరిపించాలని

తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకున్నది. అందులో భాగంగా కళ్యాణమస్తు కార్యక్రమంలో సుమారు 5000 మందికి పెళ్లిళ్లు జరిపించిన సంగతి అందరికీ తెలుసు.

అన్ని నియోజకవర్గాలలో కూడా టి.టి.డి. కళ్యాణ మండపాలు వున్నాయి కాబట్టి, వాటిలో ఇంకా రెట్టించిన ఉత్సాహంతో, ఇంకా ఎక్కువగా ఎంకరేజ్ చేసే విధంగా కళ్యాణమస్తు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని, అదే విధంగా దానికి సంబంధించిన తాళిబొట్లు కాని, అన్నవస్త్రాలు కాని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, వివిధ ఏజన్సీల ద్వారా వారికి అందజేయాలని, ఒక వివాహంలో సుమారు 20 మందికి భోజనం పెట్టే ఏర్పాటు చేయడం ద్వారా, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేస్తోంది.

కాబట్టి ఫ్యూచర్‌లో జరగబోయే ' కళ్యాణమస్తు ' కార్యక్రమానికి ఎటువంటి ఏర్పాట్లు జరుగుతున్నాయి, వాటికి ఎటువంటి చర్యలు చేపట్టబోతున్నారు అనే వాటికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, మంత్రిగారు ఆప్కో నుంచి వస్త్రాలను మొబిలైజ్ చేస్తామని చెప్పినందుకు వారికి ధన్యవాదాలు. ' కళ్యాణమస్తు ' కార్యక్రమంలో, ప్రధానంగా ఎవరికైతే డబ్బులు లేవో, ఎవరైతే వివాహం చేసుకోవడానికి కావలసిన వనరులు సమకూర్చుకోలేరో, తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన ఆలయాలలో కాని, కళ్యాణ మండపాలలో కాని వివాహాలు చేసుకోవాలనుకుని, అందుకు కావలసిన డబ్బులు చెల్లించలేని పరిస్థితులలో వున్నవారు ఎవరైతే వున్నారో, అటువంటి వారికోసం ఈ ' కళ్యాణమస్తు ' కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఒక విడత వివాహాల కార్యక్రమం ఆల్‌రెడీ జరిగింది, బాగా జరిగింది రెండో విడత కార్యక్రమం ఆగస్టులో జరగబోతోంది.

ఆప్కో నుంచి మీరు తీసుకోబోయే వస్త్రాల సంఖ్యను మరింత ఎక్కువగా పెంచినట్లయితే చేనేత కార్మికులకు పూర్తిగా సహాయం అందించినట్లవుతుంది. వారికి సహాయపడేలాగ, పేద ప్రజానీకానికి మరింత ఉపయోగపడేలాగ ఈ ' కళ్యాణమస్తు ' కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలనే ఒక మాటను తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ వి.బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం వారు చేస్తున్న కళ్యాణ ఉత్సవాలు దాదాపు దేవస్థానం యొక్క ఏకైక కార్యక్రమంగా మారిపోయి, మొత్తం ఉద్యోగులందరినీ ఊళ్ల వెంట పంపించి, పెళ్లిళ్లు చేసుకునే వారిని లిస్టవుట్ చేసే పనిలోకి దించినందువల్ల తిరుమల తిరుపతి దేవస్థానం ఆఫీసు నిర్మానుష్యంలో నెట్టబడింది. భక్తులకు వస్త్రాలు ఇవ్వడం కాని, తాళిబొట్లు ఇవ్వడం కాని తప్పని ఎవరూ అనరు, దానిని వ్యతిరేకించవలసిన అవసరం లేదు. దీనికి ఒక సిస్టమ్‌ను పెట్టి, పెళ్లి చేసుకునే వారు ఏ ఆర్థిక స్థాయిలో వున్నప్పటికీ, వారు స్థానికంగా వున్న తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ఆఫీసుకు అప్లయ్ చేసుకుంటే, అటువంటి వారికి సహాయం అందిస్తే బాగుంటుంది. కాని, ' కళ్యాణమస్తు ' కార్యక్రమం కోసం పెళ్లి కుమారులను, పెళ్లి కుమార్తెలను వెతికే పనిలోకి సిబ్బంది మొత్తాన్ని దించడం సరియైన పని కాదు. ఈ విధంగా చేస్తున్నందువల్ల టి.టి.డి. పరిపాలనా కార్యక్రమాలలోనూ, భక్తులకు అందించవలసిన సౌకర్యాల విషయంలోనూ, ఇతర సేవల విషయంలోనూ చాలా గ్యాప్ వస్తోంది.

శ్రీమతి పి.పద్మావతి : అధ్యక్షా, ఆడపిల్లలను కన్న తల్లితండ్రులు ఉరి వేసుకుని చనిపోవడం వంటి సంఘటనలను గతంలో మనం చాలా సార్లు పేపర్లలో చూసాము. ఇద్దరు ముగ్గురు సభ్యులు వున్న కుటుంబంలో అందరూ ఆత్మహత్య చేసుకుని చనిపోవడం వంటి సంఘటనలను మనం గతంలో చూసాము. అట్లా జరగకూడదనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ' కళ్యాణమస్తు ' అనే ఒక గొప్ప కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారి ద్వారా తీసుకురావడం జరిగింది.

అయితే జిల్లా కలెక్టర్లు తమ తమ రెవిన్యూ యంత్రాంగం ద్వారా బిలో పావర్టీ లైన్‌లో వున్న వారిని గుర్తించి, ఎవరైతే డబ్బులను వెచ్చించి పెళ్లిళ్లు చేసుకోలేరో, వారిని గుర్తించి, వారికి కూడా ఈ ' కళ్యాణమస్తు ' కార్యక్రమాన్ని అమలు చేస్తే ఇంకా బాగుంటుంది. నిరుపేద కుటుంబంలో వుండి, ఒక పెళ్లి జరిపించాలంటే లక్షల రూపాయలు ఖర్చయ్యే పరిస్థితులలో పెళ్లి జరిపించలేని వారికోసం ఈ రకంగా పెళ్లిళ్లు చేయడం చాలా గొప్ప విషయం. బిలో పావర్టీ లైన్‌లో వున్న వారిని కూడా పరిగణనలోకి తీసుకుని, ఇంకా పెద్ద సంఖ్యలో వివాహాలు జరిపించినట్లయితే ఇంకా బాగుంటుంది.

శ్రీ బి.చెంగలరాయుడు : అధ్యక్షా, ' కళ్యాణమస్తు ' కార్యక్రమం క్రింద ఇప్పటికే టి.టి.డి.వారు ఒక ఫేజ్‌లో 5000 మంది పేదలకు వివాహాలు జరిపించడం జరిగింది. రెండవ దశలో ఇంకా వేలాది మందికి వివాహాలు జరిపించాలనే ఆలోచనతో ముందుకు పోతున్నారు. అందులో భాగంగా, దేవస్థానంలో వున్న అధ్యక్షులు కాని, సభ్యులు కాని, జిల్లాలు తిరిగి, అధికారులతో మంతనాలు జరిపి ఈ సంఖ్యను పెంచే కార్యక్రమం చేస్తున్నారు. దీని ముఖ్యోద్దేశం, భారతీయ రైతు అప్పులలో పుట్టి, అప్పులలో పెరిగి, అప్పులలో గిడుతున్నాడు. పెళ్లిళ్లు జరిపించడం కూడా రైతు చేస్తున్న అప్పులకు ఒక కారణమని వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం గుర్తించి, దేవస్థానం ద్వారా కళ్యాణాలు జరిపించాలనే పెద్ద దృక్పథంతో ముందుకు వస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మంగళసూత్రాలతోపాటు బట్టలు ఇవ్వడం, వారికి భోజనాలు పెట్టడం, ఆ పెట్టే భోజనాలు కూడా దాతల ద్వారా విరాళాలు స్వీకరించి పెట్టడం జరుగుతోంది. 1, 2 సంఘటనలలో బలవంతపు పెళ్లిళ్లు జరిగాయని అంటున్నారు. అయితే ఉభయ పక్షాల వారూ వచ్చి, వారి అంగీకారం తెలుపుతూ సంతకాలు చేసిన తరువాతనే ఆ కార్యక్రమానికి పూనుకుంటోంది మన దేవస్థానం. ఎవరు ఏ దృక్పథంతో చూస్తే, వారికి ఆ విధంగానే కనపడుతుంది. ' కళ్యాణమస్తు ' అనే ఆలోచనను మంచిగా స్వీకరిస్తే మంచిగా కనపడుతుంది, చెడుగా చూస్తే చెడుగా కనపడుతుంది. దీనిని జనబాహుళ్యం అంతా మెచ్చుకుంటున్నారు కాబట్టి అధిక సంఖ్యాకులకు ఈ కార్యక్రమాన్ని అందించాలని కోరుతున్నాను.

శ్రీ బి.కమలాకర రావు : అధ్యక్షా, ఈ కార్యక్రమానికి సంబంధించినంత వరకూ విధి విధానాలు ఏమైనా నిర్ణయించారా ? ఒక వేళ ప్రభుత్వం కనుక ఆ విధంగా విధి విధానాలను కనుక నిర్ణయిస్తే, వాటిని ప్రభుత్వం మండలి సభ్యులకు ఇవ్వగలుగుతుందా ?

శ్రీమతి సిహెచ్. గంగాభవాని : అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు కొత్తగా ' కళ్యాణమస్తు ' అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. సాధారణంగా ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అని అంటారు. జీవితంలో ఆ రెండూ చాలా ప్రధానమైనవి, కష్టసాధ్యమైనవి. అటువంటి రెండు కార్యక్రమాలనూ మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు సుసాధ్యం చేసారు. రాజీవ్ గృహకల్ప,

రాజీవ్ స్వగృహకల్ప వంటి పథకాల ద్వారా ఇళ్లు కట్టి ఇచ్చేస్తున్నారు, ప్రజల చిరకాల స్వప్నాలను సుసాధ్యం చేస్తున్నారు.

ఇక పెళ్లి చేసి చూడు విషయానికొస్తే, ' కళ్యాణమస్తు ' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిరుపేదలైన వారికి చాలా సహాయం చేస్తునారు. ఒక కుటుంబంలో ఇద్దరు ముగ్గురు ఆడపిల్లలు వుంటే, వారికి పెళ్లిళ్లు చేయలేక ఆ కుటుంబం మొత్తం సామూహికంగా ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితికి విముక్తి కల్పించడానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ' కళ్యాణమస్తు ' కార్యక్రమాన్ని పెట్టారు. ఇటీవల ఏలూరులో మేము సామూహిక కళ్యాణాల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా నాది ఒకటే కోరిక. ఈ సమాజంలో ఒక మహిళగా, చదువుకున్న దానిగా, నేను కోరేదేమంటే, ' కళ్యాణమస్తు ' కార్యక్రమం క్రింద జరిపే వివాహాలను రిజిస్టర్ చేస్తే బాగుంటుంది. ఆ విధంగా రిజిస్టర్ చేసి చట్టబద్ధత కల్పించినట్లయితే బాగుంటుందని, ఆ విధంగా చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.సుబ్బారాయుడు ః అధ్యక్షా, ' కళ్యాణమస్తు ' కార్యక్రమం ఒక శుభ కార్యం, చాలా మంచిదని భావిస్తున్నాను.
ఉ. 11.00

కాంగ్రేస్ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని సపోర్టు చేస్తున్నాను. ఈ పథకంలో ఉన్న విధి విధానాలను తెలియజేయాలని కోరుతున్నాను. వీటికి గాను ప్రత్యేక సిబ్బందిని పెట్టుకోవాలి. అక్కడ ఉన్న సిబ్బందిని డైవర్ట్ చేయడం వల్ల పరిపాలనలో స్థబ్దత ఏర్పడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా గొప్పది. పేదవారి కోసం చేస్తున్న కార్యక్రమం కాబట్టి అభినందిస్తున్నాను. ఎంతో పవిత్రమైన కార్యక్రమాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం ఎంత వరకు సబబు అని అడుగుతున్నాను. అది పవిత్రమైన దేవాలయము. ఆధ్యాత్మికమైన విషయము. దయచేసి ఈ కార్యక్రమాన్ని ప్రచారానికి వాడుకోవద్దని తమరి ద్వారా కాంగ్రేస్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.వి.శేషు :-అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్కడ దేవస్థానంలో ఉన్న ఉద్యోగులను, పూజారులను గ్రామాలకు తీసుకు వస్తున్నారని చెపుతున్నారు. ప్రభుత్వానికి సంబంధించినంత వరకు, 'దళిత గోవిందం' అనే కార్యక్రమాన్ని దళిత వాడల్లోకి తీసుకు రావాలి. గతంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారు నాసిక్ పోరాటం చేశారు. ఎందుకంటే, ఆనాడు ఉన్న అగ్ర వర్ణాలకు చెందిన వారు దళితులను దేవాలయాల్లోకి ప్రవేశించనీయ లేదని ఆయన ఆ పోరాటం చేశారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం దళిత వాడలకు దళిత గోవిందం పేరుతో, అక్కడ ఉన్న పుజారులను తీసుకు వచ్చి, దళితవాడల్లో నివసించే వారిచే సంతృప్తికరంగా పూజలు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమం చక్కగా జరుగుతోంది. అవసరమైతే ఆ పూజరులు అక్కడే ఉండాలి, ఇక్కడ ఉండక్కరలేదన్న నిబంధన ఏమీ లేదు. మంత్రి గార్ని కోరేదేమంటే, అవసరమైతే అక్కడ వేరే పూజారులను ఉంచి భక్తులకు ఇబ్బంది కరం కాకుండా చూసే కార్యక్రమం చేసుకోవచ్చు. దళిత వాడలకు తిరుపతిలో ఉండే పూజారులు దిగి

వచ్చి పనులు చేయడం వల్ల ఇక్కడ దళితులంతా సంతోషపడుతున్నారు. ఇది మంచి కార్యక్రమంగా భావించి, అవసరమైతే తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులు ఇబ్బంది పడకుండా వేరే సిబ్బందిని నియమించాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు :-అధ్యక్షా, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ గారు, రుద్ర రాజు, టీచర్స్ అసోసియేషన్స్ వారు, పద్మగారు,చెంగళరాయుడు గారు, గంగాభవాని గారు, రఘునాథరెడ్డి గారు, శేషు గారు ఇతర గౌరవ సభ్యులు మాట్లాడారు.

శ్రీ పి. సుధాకరరెడ్డి :- మాకు కూడా పేర్లు ఉన్నాయి. మేము ఎమ్.ఎల్.సి.లమే. టీచర్స్ అసోసియేషన్స్ వారం అంటున్నారు.

శ్రీ జె. రత్నాకరరావు :- I Know. I am sorry. గౌరవ సభ్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం గత సంవత్సరం 4658 సామూహిక వివాహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు మొట్ట మొదటిసారిగా ప్రవేశపెట్టారు. ఆర్థికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల వారు పెళ్లిళ్లు ఖర్చు పెట్టి చేసుకోడానికి ఇబ్బంది పడుతున్నారు. దీనికి కారణమేమంటే, ప్రక్కన ఉన్న వారు ఆర్థికంగా ఇబ్బంది లేని వారి ఇళ్లల్లో పెళ్లిళ్లు ఘనంగా జరుగుతుంటాయి. వారిని చూసి వీరు కూడ పెళ్లిళ్లు కొద్దో గొప్పో మంచిగా చేయాలని ఆశిస్తుంటారు. కానీ చేయలేని సందర్భాలు ఉంటాయి. ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్నా ఘనంగా పెళ్లిళ్లు చేయలేని సందర్భాలు ఉంటాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని తిరుమల తిరుపతి దేవస్థానం వారు 'కళ్యాణమస్తు' కార్యక్రమం చేసి వారికి కొత్త బట్టలు ఇచ్చే కార్యక్రమం చేసింది. అలాగే రెండు జతల మెట్టెలు, పుస్తెలు ఇచ్చి చేస్తున్నారు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 20 మందికే భోజనాలు పెడుతున్నారని అన్నారు. అటువంటిదేమీ లేదు. ఎంత మంది వస్తే అంత మందికి భోజనాలు పెట్టే కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు చేస్తున్నారు. పెళ్లిని రిజిస్టర్ చేయాలని కొంత మంది సభ్యులు కోరారు. తప్పకుండా దానిని ఆలోచిస్తాము. రిజిస్ట్రార్ గార్ని పిలిపించి అక్కడే రిజిస్టర్ చేసే ప్రయత్నం చేద్దాము. పెళ్లి జరిగిన తరువాత, ఇష్టం లేని పెళ్లిళ్లు చేస్తున్నారన్న విషయాన్ని చెప్పారు. తప్పకుండా అటువంటి కార్యక్రమాలు జరుగకుండా చూస్తాము. కొన్ని కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు అక్కడో, ఇక్కడో ఒక కార్యక్రమం జరిగినప్పుడు, ఒక సామెతగా కాకుండా చేస్తే బాగుంటుందన్నది మా ఉద్ధేశ్యము. అప్పుడప్పుడు ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా చర్యలు తీసుకొంటాము. ఈ సంవత్సరం టి.టి.డి. వారు 50వేల పెళ్లిళ్లు చేయాలని అనుకొంటున్నారు. మా దేవాదాయ శాఖ పక్షాన, అన్ని జిల్లాల డి.సి.లకుగానీ, అసిస్టెంట్ కమీషనర్స్‌కే కాకుండా, ఎమ్. ఆర్.ఓ. ఎమ్.డి.ఓ.లకు ఇంటిమేషన్ ఇస్తున్నాము. ప్రజా ప్రతినిధులైన వారు ఎవరైనా అక్కడ కేంద్రానికి పేరు పంపిస్తే కళ్యాణానికి ఎంత మంది వచ్చినా పెళ్లి చేస్తాము. ఎవరిని ఇబ్బంది పెట్టే కార్యక్రమం లేదు. పూజారులను తిరుమల తిరుపతి దేవస్థానం నుండే తీసుకురావాల్సిన అవసరం లేదు. మా దగ్గర, అక్కడ లోకల్‌గా ఉన్న పెళ్లిళ్లు చేసే పూజారులతో పెళ్లిళ్లు చేయించే కార్యక్రమం చేస్తాము.

రఘునాథరెడ్డి గారు పార్టీ ప్రచారం కోసం వాడుకొంటున్నామనే మాట అన్నారు. అది వాస్తవం కాదు. పార్టీలకు అతీతంగా పెళ్లిళ్లు చేస్తున్నాము. దీంట్లో ప్రచారమనేది ఏమీ లేదు. ఇది ఒక కొత్త కార్యక్రమం. కాబట్టి, ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. ఎవరైతే పెళ్లిళ్లు చేసుకొంటున్నారో వారే ప్రచారం చేస్తున్నారు. మీ మీ

నియోజక వర్గాల్లో అటువంటి వారు ఉంటే, అక్కడ ఉండే వారికి ఇంటిమేట్ చేస్తే కళ్యాణం చేయడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామని చెపుతున్నాము. దూర ప్రాంతాలకు తీసుకువెళ్లే ఆలోచన లేదు. మండల హెడ్ క్వార్టర్‌లో ఏ దేవాలయం ఉంటుందో అక్కడే పెళ్లి చేసే కార్యక్రమాన్ని చేస్తాము. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ సారి 20వేల పెళ్లిళ్లు చేయాలని మేము సంకల్పించాము. సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను. పెళ్లికాని దంపతులు ఉంటారో వారితో మీరు మాట్లాడి వారి బ్రెయిన్‌వాష్‌చేసి భవిష్యత్తులో ఎటువంటి పొరపాటు కాకుండా....

( ' పెళ్లి కాకుండా దంపతులు కాలేరు అని అని కొంత మంది సభ్యులు అన్నారు)
(అంతరాయం)

ఈ పుస్తెలు ఏవైతే ఉన్నాయో, వాటిని వెంకటేశ్వరస్వామి వారి ముందు పెట్టి, అక్కడ నుండి తీసుకు వచ్చి ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఇది దైవ కార్యక్రమం. దీనికి చాలా మంది ఉత్సాహంగా వస్తున్నారు. ఈసారి కూడా ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వీలైనంతవరకు ఇటువంటి పెళ్లిళ్లు చేసేందుకు సభ్యులందరూ సహకారం అందించాలని కోరుతన్నాను.

## మెదక్ జిల్లాలో బిలదాఖల ధర్మసాగర్ భూముల దురాక్రమణ

ప్రశ్న నెం.8(38)

శ్రీ ఆర్. సత్యనారాయణ – గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఐఐటి కోసం ప్రతిపాదించిన మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం, కంది గ్రామ శివారులో గల బెలదాఖల ధర్మసాగర్ భూములలోని కుంట ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు ):**

అ) లేదండి. మెదక్ జిల్లా సంగారెడ్డి మండలం, కంది గ్రామంలోని బెలదాఖల ధర్మసాగర్‌లో నెలకొని ఉన్న కుంట భూమి, ఐఐటి కోసం ప్రతిపాదించింది కాదు. ఐఐటి కోసం సర్వే నెంబర్లు, సరిహద్దులను ఇంకా ఖరారు చేయలేదు.

ఆ) ఈప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ. 11.10

శ్రీ ఆర్. సత్యనారాయణ : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. నేను ఐఐటికి ప్రతిపాదించిన స్థలం అని చెప్పలేదు. మినిష్టరు గారు ఐఐటి కి ప్రతిపాదిత స్థలమని కాదు. దానికి ప్రక్కన ఉన్నటువంటి చెరువును కబ్జాచేసిన విషయం వాస్తవమా కాదాని అడుగుతున్నాను. అయితే, గౌరవ మంత్రి గారు లేదని చెప్పారు. అధ్యక్షా, ఇది చాలా ఇంట్రస్టింగ్ సబ్జెక్ట్. ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వం స్పష్టంగా ముందుకు పోయినట్లయితే ఇక్కడ ఉన్నటువంటి చార్మినార్, మక్కా మసీదు, సెక్రటేరియట్ వం టి

వాటినన్నింటిని కూడా  ఇక ముందు రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రమాదం ఉంది.  ఎందుకంటే ఇది ఒక ముఖ్యమైన విషయం .  రూ  60 కోట్ల విలువైనటువంటి భూములకు, చెరువులకు సంబంధించినటువంటి విషయం . హైమ చెరువు ప్రతిపాదిత ఐఐటి ప్రక్కనే ఉంది.  దాని కింద 100 ఎకరాల ఆయకట్టు ఉంది.  తరతరాల నుంచి రైతులు దాని కింద వ్యవసాయం చేసుకుంటున్నారు.  ఈ చెరువు 350 ఎకరాల బినా దాఖలా భూములలో భాగంగా ఉందని మీకూ తెలుసు.  ఈ 350 ఎకరాల భూమికి ల్యాండు సర్వే నెంబర్ లేదు. ఈ భూముల మూలంగా లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది.  ప్రభుత్వం 1978 వ సంవత్సరం ఈ సమస్య మూలంగా స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు , బడుగు బలహీన వర్గాల వారికి అసైన్డ్ చేయడం జరిగింది. అందులోని భాగంగా 350 ఎకరాల విస్తీర్ణంలో ఈ చెరువు ఉంది. దీని వస్తీర్ణం విలువ రూ. 63 కోట్లు.

MR. CHAIRMAN :  What is your question?

శ్రీ ఆర్. సత్యనారాయణ : అధ్యక్షా,  ఈ భూమిలో బోగస్ డాక్యుమెంట్సును సృష్టించి, 2 లేక 3 నెలలలో మొత్తం దానిని అమ్ముకోవడం జరిగింది.  చెరువును కూడా పూర్తిగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అంటే గతంలో ఎవరైతే ల్యాండ్ కు సంబంధించిన లార్డ్స్ ఉన్నారో వారి కుటుంబాల పేరు మీద దీనిని రిజిష్టర్ చేసుకున్నారు.  బోగస్ డాక్యుమెంట్సు
సృష్టించి అమ్ముకోవడం జరిగింది.

MR. CHAIRMAN ;It is already 11.15 am.  I have allowed 15 m inutes excess.

శ్రీ ఆర్. సత్యనారాయణ :  అధ్యక్షా, ప్రభుత్వానికి సంబంధించిన చెరువులు పోతున్నాయి.  మొత్తం భూమిని రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.  ఆ రిజిస్ట్రేషన్సును రద్దు చేయాలని నేను అభ్యర్థిస్తున్నాను. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలి.  దీని రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి.  వాటిని పేద వారికి ఇవ్వాలి. ఆ విధంగా పేద ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు :  అధ్యక్షా, ఇది ఆక్రమణకు గురి కావడం జరగలేదన్న సమాచారం నా వద్ద ఉంది.  ఆక్రమణకు గురి అవుతున్నదని సభ్యులు అంటున్నారు.  నేను సీనియర్ అధికారులతో ఈ విషయాన్ని దర్యాప్తు చేయిస్తాను.  ప్రభుత్వ భూమి రిజిష్టర్ అయితే, దాని రిజిస్ట్రేషన్ ట్రాన్స్ఫర్ కాదు. హక్కులు ట్రాన్స్ఫర్ కావు.  కాబట్టి భయపడ వలసిన అవసరం లేదు.  చెరువుల భూములు ముఖ్యంగా ప్రభుత్వం ఎవరికీ ఇచ్చే అవకాశం లేదు.  ఈ విషయమ్మై సుప్రీం కోర్టు ఆర్డరు కూడా ఉంది.  అందులో డైరెక్షన్ క్లియర్గా ఉంది.  వారు చెప్పిన సమాచారం పై దర్యాప్తు చేయిస్తాము.  భూములను ప్రొటెక్టు చేసే ప్రయత్నం చేస్తాము.  ప్రభుత్వం ఏ విధంగానూ కూడా  ఇది ఇతరుల చేతికి వేళ్లే అవకాశం ఇవ్వదు. అటువంటి పనులకు ఈ ప్రభుత్వం పూనుకోదని మనవి చేస్తున్నాను.  వారు చెప్పిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని జిల్లా సీనియర్ అధికారులతో  దర్యాప్తు జరిపిస్తాను.  ఏదైనా ఉందని తెలిస్తే తగిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఆర్. సత్యనారాయణ :  అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం .  బౌండరీలు ఫిక్స్ చేయాలి. ప్రతి గ్రామంలో రికార్డులు లేవు.  భూస్వాములు దీని మీద ఆశలు పెట్టుకున్నారు.  ప్రభుత్వం దీని మీద

చర్యలు తీసుకుంటున్నదా? బౌండరీలను ఫిక్స్ చేశారా? మంత్రి గారు రికార్డులు లేవు అంటున్నారు. సభ్యులు కళ్లాలపై చూసి కబ్జాలు చేస్తున్నారని చెప్పారు. ఇది ఒక్కటే కాదు ఏ గ్రామంలో, ఏ జిల్లాలో చూసినా కూడా కుంటలు, చెరువులు ఇతరుల పెద్ద వారి స్వాధీనంలో ఉన్నాయి. ఆ విధంగా అనేక మంది దరఖాస్తులు చేసినా, ఎమ్ఆర్ఓ లకు ఇచ్చినా, కలెక్టరుకు ఇచ్చినా వారు దానిని చూడటం లేదు. ఎవరూ సర్వే చేయడం లేదు. ఉన్న దానిని మాత్రం పెద్ద వారు అనుభవిస్తున్నారు. మరి ఈ విషయమ్పై మీరు ఏమి చర్య తీసుకుంటున్నారు?

MR. CHAIRMAN ;. MR. CHAIRMAN ;. You have spoken already. Plelasel resume your seat. Question No.9(29) is postponed at the request of the Member.

SRI RUDRA RAJU PADMARAJU: I request you to kindly see that the question which is postponed now may kindly be posted in the same session only.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఛైర్మన్ గారూ దీని ప్రాక్టీస్ ఏమిటంటే ఓల్డ్ ఓటర్ బాడీస్ ఏవైతే ఉన్నాయో అవి పర్టిక్యులర్ డిపార్టుంమెంట్ రెవ్యూ చేయాలని గానీ, హద్దులు చేయాలని గానీ చెప్పి ఉంటే ఇప్పుడు అవి సర్వే చేసి హద్దుల చేయమని చెప్పడం జరుగుతుంది. ఇవి ప్రభుత్వం భూములు వాటి మీద వేరు వేరు యాజమాన్యాలు ఉంటాయి. బ్యాంకింగ్‌కు సంబంధించి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సబంధించి, పంచాయత్ రాజ్‌కు సంబంధించి డిపార్టుమెంట్స్ వేరు వేరుగా ఉంటాయి. రెవిన్యూకు డిపార్టుమెంటు నుంచి రెవ్యూ చేయమని చెప్పి వుంటే ఆ డిపార్టమెంటు దానిని చూడటం జరుగుతుంది. అన్నిటినీ యూనిఫాజుటఆటీగా చేసే కార్యక్రమం రెవిన్యూ డిపార్టుమెంట్ చేయదు.

ఎక్కడైతే ఫిర్యాదులు వస్తాయో అక్కడ ఆ ఫిర్యాదులను రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు అప్పజెప్పడం జరుగుతుంది. బేసికలీ వాటర్ ప్రాజెక్టులను ప్రభుత్వం ఎవరికీ ఇచ్చే అవకాశమే లేదు. సుప్రీం కోర్టు కూడా కేవలం కేటగారికల్‌గా ఇలాంటివన్నీ ప్రజలు చేసుకోవలసిన అవసరం ఉందని చెప్పింది. అందుచేత అలాంటి సమస్య ఏదీ లేదు. ప్రభుత్వం తప్పకుండా ప్రభుత్వ భూములను ప్రొటెక్టు చేస్తుంది.

శ్రీ ఆర్. సత్య నారాయణ : దీనికి మంత్రి గారు రిప్లై ఇస్తూ ఇంకా ఏమీ కాలేదు అన్నారు. రిజిస్ట్రేషన్ అయిపోయింది. మూడు సార్లు రిజిస్ట్రేషన్సు జరిగాయి. ఈ రిజిస్ట్రేషన్ చేస్తున్న వ్యక్తులు ఏవరైతే ఉన్నారో వారు ఈ విధంగా భూ సంస్కరణలు పుట్టినప్పుడు కొంత మంది వయసు 9 సంవత్సరాలు, 10 సంవత్సరాలు. మైనర్సుగా ఉన్నారు. సాధారణంగా రిజిస్ట్రేషన్ చేసిన ఈఅధికారులు దర్యాప్తు చేయకుండా చేయరు. దానిలో నార్త్, సౌత్, ఈస్టు, వెస్ట్ నైబర్స్ అని మెన్షన్ చేశారు. నైబర్ అంటే ఏ నైబర్? ఎలాంటి నైబర్ అన్నది స్పష్టత లేకుండా ఉంది. ఇది ఎవరి ల్యాండు? ఏమిటి అన్నది ఏదీ లేకుండా చాలా దారుణమైన స్థితిలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఈ రోజు ఈ విషయంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం వచ్చింది. అన్ని పార్టీలూ కూడా అక్కడ ప్రొటెస్టు చేయడం జరిగింది. అక్కడ ఘర్షణ జరిగే పరిస్థితులు ఉన్నాయి. తక్షణం మంత్రి గారు దీని మీద చర్యలు తీసుకుని విచారణ జరిపించాల్సిన అవసరం ఉంది. రిజిస్ట్రేషన్సును రద్దు చేయవలసిన అవసరం ఉంది. లేకపోతే ల్యాండ్ మాఫియా ఎంటరై, ఘర్షణ జరిగే పరిస్థితులు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఈ ప్రభుత్వం ఈ విషయంలో స్పందించాలని మనవి చేస్తున్నాను.

ఎందుకంటే ఈ విషయం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తుంది. కాబట్టి, ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN ; No.No. Please resume lyour lseat.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : సార్, నేను వారు మొదట చెప్పినప్పుడే చెప్పాను. అధికారులతో దర్యాప్తు జరిపిస్తానని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా చేయడం ద్వారా విషయాలు వెల్లడవుతాయి. ఏ రిజిస్ట్రేషన్స్ పైనా కూడా టైటిల్ ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశం లేదు. చట్టంలో అలాంటి ప్రొవిజన్ లేదు. కాబట్టి బయపడవలసిన అవసరం లేదు. ప్రభుత్వం తప్పకుండా ప్రొటెక్టు చేస్తుంది.

MR. CHAIRMAN ; Question No. 9 is postponed at the lrequest of the Member..

## ఖాళీ ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ

ప్రశ్న నెం.10(6)

sri Palle Raghunath Reddy, Sri Dadi Veerabhada Rao – Will the Minister for School Education be pleased to state:

a) The number of vacant teachers posts in the State and
b) The action taken to fill lup the fvacancies

**MINISTER FOR SCHOOL EDUCATION (SRI DAMODAR RAJA NARSIMHA):**

a) 20,193 upto 31-8-2007
b) DSC 2006 was held iun the month of September, 2006. Results have been declared on 30-10-2006. Appointm ents are held lup due to

1) B.Ed/D.Ed case pending in Hon'ble Hikgh Court in respect of appointments of SGT posts in primary schools.

2) Pendency of appeal on the High Court orders in Supreme Court in the matter of unification of lservice rules for .P>anchayat Raj & Government Teachers.

శ్రీ పి. రఘు నాధ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతయా, 20 వేల 193 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని చెప్పారు. వాస్తవం ఏమిటంటే కాగ్ నివేదిక ఏమి చెప్పిందంటే ప్రాథమిక పాఠశాలలో 54 వేల మంది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని . దాదాపు 3 సంవత్సరాల నుంచి రిక్రూట్‌మెంట్ లేదు. ఇంత వరకూ 20 వేల మంది రిటైర్ అయ్యారు. విద్యా వాలంటీర్స్ 40 వేల మంది ఉన్నారు. అన్నీ కలిపి లక్షా 20 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2006 సంవత్సరం సెప్టెంబర్‌లో డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రకారం ఆ రోజు 20,193 పోస్టులు చూపారు. సంవత్సరం గడచింది. ఇంతవరకూ ఇంక ఎవరూ రిటైర్ అయిన వారు లేరా? రిటైర్ కాలేదా? 20,193 పోస్టులూ అలాగే ఉన్నాయా? మంత్రి గారు ఎందుకు తగ్గించి చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. నేను సూటిగా అడుగుతున్నాను. మునిసిపల్ స్కూల్స్‌లో ఎన్ని, ఎయిడెడ్ స్కూల్స్‌లో ఎన్ని, పంచాయత్ రాజ్ స్కూల్స్‌లో ఎన్ని , ప్రభుత్వ స్కూల్స్‌లో ఎన్ని, ట్రైబల్ స్కూల్స్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయో చెప్పాల్సి ఉంది. డ్రాయింగ్ టీచర్సును, క్రాఫ్ట్ టీచర్సు పోస్టులు ఎన్ని

ఖాళీలు ఉన్నాయి? మొత్తం ఎన్ని టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఎన్నిటిని అబాలిష్ చేశారు? ఏ ఏ పరిధిలో ఎన్ని ఉన్నాయో సమాధానం చెప్పాలి అధ్యక్షా.

రెండు ఎన్నికల ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో రాష్ట్ర ఆర్థిక సమస్యలకు సంబంధించి 60 వేల టీచర్సు పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. ప్రతి సంవత్సరం డిఎస్‌సి ని నిర్వహిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 1994-95, 1995-96, 1996-97, 1997-98, 2000-01, 2001-02, 2002-03, 2003-04 సంవత్సరాలలో ఈ విధంగా 7 సార్లు వారు డిఎస్‌సి పరీక్షలను నిర్వహించారు. ఈ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే డిఎస్‌సి పరీక్ష ను నిర్వహించింది.

ఉ.11.20

అది కూడా ఆదరాబాదరాగా నిర్వహించారు. గతంలో 1.75 లక్షల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే మీరు ఇంతవరకు ఎన్ని టీచర్ పోస్టులను భర్తీ చేయలేదు, ఎన్ని భర్తీ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. 2006-07 సంవత్సరంలో పది మంది కంటె తక్కువ విద్యార్థులున్నారనే మిషతో, టీచర్ల కొరతతో 1022 పాఠశాలలను మూసేశారు. 2007-08 సంవత్సరంలో ఇరవై కన్నా తక్కువ మంది విద్యార్థులున్నారని, టీచర్ల కొరత వుందనే ఉద్దేశ్యంతో 6600 స్కూల్సను మూసేయడానికి రంగం సిద్ధం చేశారు. దీని వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 1.32 లక్షల విద్యార్థులు ఇంటి బాట పట్టిన మాట వాస్తవమా? దీని వల్ల 33వేల మంది ఉద్యోగాలు రద్దయిపోతున్న మాట వాస్తవమా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. మండల ప్రజాపరిషత్ పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా 48165 వున్నాయి. ఉపాధ్యాయుల సంఖ్య చూస్తే 1,72,151 మాత్రమే వుంది. అంటే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే వున్నారు. కాని ప్రైవేటు పాఠశాలల్లో చూస్తే మాత్రం ఎనిమిది మంది వున్నారు. కావున ఆ విధంగా 8 మందిని ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? లేక ఇద్దరితోటే పాఠశాలలు నడిపే ఆలోచన వుందా? టీచర్-స్టూడెంట్ రేషియో 1: 40 చేయాలని, రేషనలైజ్ చేయాలని మిగిలిన పోస్టులను రద్దు చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిసింది. దీని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలి. టీచర్ల కొరత వల్ల, కౌన్సిలింగ్ అవకతవకల వల్ల ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు తగ్గిన మాట వాస్తవమా కాదా? డియస్‌సి కోసం బిఇడి, డిఇడి, పండిట్ ట్రెయినింగ్ కోర్సు చేసిన వాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల మంది వున్నారు. వీరంతా ముఖ్యమంత్రిగారి వైపు చూస్తున్నారు, మాకు ఎప్పుడెప్పుడు ఉద్యోగాలు వస్తాయా అని చూస్తున్నారు. నెక్స్ట్ డియస్‌సి ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? కోర్టులో కేసున్నా డియస్‌సి పూర్తి చేయవచ్చు . కనీసం దాని వల్ల కొంత ఉపశమనమైనా ఉంటుంది. దాని మీద ప్రభుత్వ స్పందన ఏమిటి? చేస్తాం, చూస్తాం అని అకుండా ప్రభుత్వం సూటిగా, స్పష్టంగా, చక్కగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహా : Sir, with regard to closure of schools, ప్రభుత్వానికి అలాంటి యోచన, ఆలోచన లేదు. రెండవది – డియస్‌సి కి సంబంధించి మాకు నిబద్ధత వుంది. We are committed and we have conducted DSC-2006 but for unforeseen reasons వల్ల, బిఇడి, డిఇడి తగాదాల వల్ల విషయం హైకోర్టుకు పోయింది. ఈరోజు ట్రిబ్యునల్‌లో డిఇడికి అనుకూలంగా ఒక తీర్పు కూడా వచ్చింది. దాని మీద హైకోర్టుకు అప్పీల్ చేస్తున్నాం, ఒకసారి హైకోర్టులో ఆర్డర్ వచ్చిన తర్వాత ఖచ్చితంగా అతి త్వరలో డియస్‌సి-2006 లో 21093 పోస్టులు భర్తీ చేస్తాం . మున్సిపల్ స్కూల్స్, ట్రైబల్ స్కూల్స్ మా పరిధిలోకి రావు, respective departments పరిధిలోకి వస్తాయి. 1.20 లక్షల

ఉద్యోగాలున్నాయని చెబుతున్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 12వేల మంది స్పెషల్ విద్యా వాలంటీర్లను పెట్టాం, ఈరోజు వారికి ట్రెయినింగ్ ఇచ్చి, వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేసి పర్మనెంట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. కోర్టుల వ్యవహారాలు తేలిన తర్వాత డియస్‌సి-2006, ఆ తర్వాత మరొక డియస్‌సి 2007 లో గాని, 2008 లో గాని తీసుకోవడమన్నది కోర్టు తీర్పు మీద ఆధారపడి వుంటుంది. ఖచ్చితంగా మరొక డియస్‌సి అతి త్వరలో కండక్ట్ చేస్తామని విన్నవిస్తున్నాను.

డాక్టర్ కె. నాగేశ్వర్ : అధ్యక్షా, డియస్‌సి-2006 నియామకాలకు కోర్టు అడ్డంకులున్నాయని మాకూ తెలుసు . మేము అడుగుతున్నదేమంటే - ఈ కేసు హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు పోతే , అక్కడి నుంచి తీర్పు వచ్చే వరకు నిరుద్యోగులు వేచి చూడవలసిందేనా? టీచర్లు లేక పిల్లలు బాధపడవలసిందేనా? దీనికి విద్యా వాలంటరీర్ల నియామకం పరిష్కారమా? ఇది పరిష్కారం కాదని ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయి. ప్యారా టీచర్ల నియామకం శాశ్వత ప్రాతిపదికను చేపట్టే టీచర్ల నియామకానికి ప్రత్యామ్నాయం కానే కాదు. అందువల్ల ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే, సబార్డినేట్ రూల్స్ ప్రకారం తాత్కాలిక నియామకాలు చేసే అవకాశం వుంది. పెండింగ్ కోర్టు జడ్జిమెంటు అని చెబుతూ నియామకాలు చేపట్టడానికి అభ్యంతరం ఏమిటి? టీచర్స్ ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్ అన్నీ కూడా కొత్తగా నియామకాలు అయ్యే వరకు "pending the court judgment and subject to the promotions and transfers there accordingly" అని నిబంధనలు పెట్టి వారికి ఎపాయింట్‌మెంటు ఆర్డర్స్ ఇవ్వవచ్చు. ఇప్పటికే ఎనిమిది నెలలు అయిపోయింది. డియస్‌సి-2006 రాకపోతే ఇక డియస్‌సి-2007 ఎప్పు డు వస్తుంది? డియస్‌సి-2008 ఎప్పుడు వస్తుంది? డియస్‌సి-2009 ఉండడానికి వీలు లేదు అప్పుడు ఎన్నికలు వస్తాయి గనుక . 2010 లో ఏమవుతుందో దేవుడికే తెలుసు .

SRI C. DAMODHAR RAJA NARASIMHA: There is Supreme Court interim judgement, which says that " It is open to the Petitioner to appoint Teachers under Old Rules pursuant to the selection held by the Government subject to the outcome of further orders of this court."

We have requested the Supreme Court to give us order to appoint Teachers under 10(A). We are awaiting the orders of the Supreme Court. We hope to receive the same within 10-20 days from the Supreme Court.

శ్రీ విటాపు బాలసుబ్రమణ్యం : చాలా సంతోషం సార్, మంత్రిగారు బాధ్యత తీసుకున్నప్పటి నుంచి టీచర్స్‌కు సంబంధించిన ఉమ్మడి సర్వీసు రూల్స్ విషయంలో చొరవ ప్రదర్శించారు. మేమందరమూ కూడా చాలా ఆశాభావంతో వున్నాం తొందరలోనే ఉమ్మడి సర్వీసు రూల్స్ వస్తాయని. దీనికి అడ్డంకి తొలగిపోతుందని ఆశిస్తూ, దానికి వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. కాని అదే సందర్భంలో టీచర్స్ వ్యవహారం వచ్చినపుడెల్లా ఇదేదో టీచర్స్ సమస్య కిందే పోతోందే తప్ప మొత్తం పిల్లలకు సంబంధించి, అభివృద్ధిలో కీలక రంగమైన విద్యారంగానికి సంబంధించిన అంశంగా చర్చకు రావడం లేదు. ఇది 2006 లో జరిగిన డియస్‌సి కి సంబంధించిన వ్యవహారమే కాదు. ఆంధ్ర రాష్ట్రంలో బహుశా ఎప్పుడు లేనంత తీవ్రమైన సంక్షోభంలో విద్యారంగం వుంది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడుతూ 6600 చిల్లర స్కూల్స్ మూతపడ్డాయన్నారు. అసలు ఈ స్కూల్స్ ఆ రకంగా రావడానికి ఎప్పుడు అవసరం ఏర్పడింది? పదిహేను, ఇరవై మంది పిల్లలున్న వేలాది స్కూల్స్ బహుశా భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గతంలో పెట్టి

ఇప్పుడు అవన్నీ మూతపడుతున్నాయని బాధ పడడంలో ఏమైనా అర్థం వుందా? ఈ మధ్యన కేంద్ర ప్రభుత్వం ఒక నివేదికను బయట పెట్టింది. భారతదేశంలో విద్యా రంగంలో మొదటి స్థానంలో కేరళ, రెండో స్థానంలో ఢిల్లీ మూడవ స్థానంలో తమిళనాడు, నాలుగో స్థానంలో కర్ణాటక మరియు ఐదో స్థానంలో హిమాచల్ ప్రదేశ్ వున్నట్లుగా ఆ నివేదిక తెలియజేయడం జరిగింది. ఈ ఐదు రాష్ట్రాలలో మనకంటే ఏమి భిన్నంగా వుందనే దిశలో నా వరకు పరిశీలన చేయడానికి ప్రయత్నం చేశాను. తమిళనాడు రాష్ట్రం వరకు పూర్తి చేశాను. భారత దేశంలో విద్యారంగం బాగుపడినట్లుగా, అభివృద్ధి దిశలో వుందనుకున్న చోట పెద్దపెద్ద స్కూల్స్ పెట్టి వాటికి అన్ని హంగులు ఏర్పాటు చేసి ఐదు లేదా ఏడు మంది టీచర్స్‌ను పెట్టి నిర్వహిస్తున్నారే తప్ప ఈ రకంగా చిన్నచిన్న గా నాన్ ఫార్మల్ సెంటర్స్‌గా పెట్టడం ఎక్కడా లేదు. దయవుంచి ఈ హౌస్ విద్యారంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ చేపట్టి ఈ సెషన్‌లో ఏవైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సర్వశిక్షా అభియాన్‌కు, విద్యారంగానికి వచ్చిన ఘర్షణ, రాష్ట్ర ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్‌కు ఇవ్వవలసిన యాభై శాతం నిధుల్లో కేవలం రూ. 50 కోట్లే ఇవ్వడం, ఏప్రిల్ నుంచి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేయకపోవడం తదితర అంశాలు, విద్యారంగంలో గతంలో మనం చేసినటువంటి ప్రణాళికా దృక్పథంలో, ఆలోచనలో ఏమైనా తీవ్రమైన పొరపాటు వుందా? ఇతర రాష్ట్రాల కంటె ఆంధ్రప్రదేశ్ ఒక ఎక్సెప్షన్‌గా మారిందా? అనే దాని మీద ఒక ప్రత్యేకమైన చర్చ ఈ హౌస్‌లో జరపడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. కేవలం ఉమ్మడి సర్వీసు రూల్సే గాకుండా, ఏదో కొద్ది మందికే పరిమితమైన పాయింట్‌గా గాకుండా, ఇతర రాష్ట్రాల అనుభవాలను కూడా తీసుకుని, ఈ సమస్యను పరిష్కరించేలా చర్చించవలసిన అవసరం వుంది.

(ఈ దశలో శ్రీ బి. మోహన్‌రెడ్డి ఏదో మాట్లాడడానికి ప్రయత్నం చేశారు. )

CHAIRMAN: I am not allowing it. Please sit down.

SRI C. DAMODHAR RAJA NARASIMHA: The Hon'ble Members have requested for a debate. I welcome it because education is the face of region / state / country. Let us not bring in politics into education. Here there are lots of intricacies in School Education. There are nearly eight thousand cases pending in various courts. It is the responsibility of every individual, educated and responsible person in the state to solve these problems. Let us have a lengthy debate about what to do and what not to do and how to overcome these intricacies viz., (1) unification of Teacher Services (2) appointment of Teachers (3) providing of infrastructure, quality and quantitative education in our State. I welcome the debate. Whenever you call for a lengthy debate, I will answer to it. Thank you Sir.

ఉ.11.30

MR. CHAIRMAN: Now, I am taking up the condolence motions.

బి. మోహన్ రెడ్డిః నాలుగు లక్షల మంది విద్యార్థుల యొక్క భవిష్యత్తు గురించి చర్చించకపోతే దేని గురించి చర్చిస్తాము?

MR. CHAIRMAN: If you are serious about the issue, why you have not given notice for discussion? I have given twenty minutes for discussing this question alone.

(అంతరాయం )

I am not allowing you. That is my decision.

(INTERRUPTIONS)

I have called you also. The Hon'ble Minister has taken pains and explained to you at length, including the judgement of the Supreme Court.

(INTERRUPTIONS)

## సంతాప ప్రతిపాదన

### 1. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ సుంకర సత్యనారాయణ గారి మృతి పట్ల

మిస్టర్ ఛైర్మన్: "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ సుంకర సత్యనారాయణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

స్వాతంత్ర్య సమర యోధులైన శ్రీ సుంకర సత్యనారాయణగారు 1982లో కృష్ణా జిల్లా స్థానిక సంస్థల నుండి రాష్ట్ర శాసన పరిషత్తు సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరు రైతుల సంక్షేమాన్ని కాంక్షించే రైతు పక్షపాతిగా అనేక రైతాంగ ఉద్యమాలలో పాల్గొన్నారు. వ్యవసాయ, సహకార ఉద్యమాలలో విశేషంగా పని చేశారు. వీరు పొనుకుమారు సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా మరియు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా పని చేశారు. జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2007 సంవత్సరం జూన్ 5 వ తేదిన మరణించారు. వీరి వయస్సు 81 సంవత్సరములు.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీమతి సి.హెచ్. సంతోషమ్మగారి మృతి పట్ల

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీమతి సి.హెచ్. సంతోషమ్మగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

శ్రీమతి సి. హెచ్. సంతోషమ్మగారు 1979-85 మధ్య కాలంలో శాసన పరిషత్తు సభ్యురాలిగా పని చేశారు. ముఖ్యమంత్రులు శ్రీ చెన్నారెడ్డి, శ్రీ విజయ భాస్కర్ రెడ్డి, శ్రీ భవనం వెంకట్రామ్ గార్ల హయాంలో వివిధ పదవుల్లో సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ గార్మెంట్స్ ఛైర్‌పర్సన్‌గా, ట్రైబల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్‌గా సంతోషమ్మ బాధ్యతలు నిర్వహించారు. ప్రమాదావనం మ్యాగజైన్‌కు ఎడిటర్‌గా వ్యవహరించారు. మహిళలకు సంబంధించిన పలు అంశాల్లో ప్రముఖ పాత్ర పోషించారు.

శ్రీమతి సంతోషమ్మగారు 2007 సంవత్సరం జూలై 16వ తేదిన మరణించారు. వీరి వయస్సు 72 సంవత్సరములు .

" This House places on record its deep sense of sorrow for the persons killed in the Mecca Masjid Bomb blast and conveys its deep sense of sympathy to the members of the bereaved families ".

" This House places on record its deep sense of sorrow for the persons killed in the recent Floods occurred in June, 2007 and conveys its deep sense of sympathy to the members of the bereaved families ".

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములపాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల పాటు మౌనం  పాటించింది.)

CHAIRMAN: The Papers to be laid on the Table of the House are deemed to Ahave been  laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచబడిన పత్రములు

### Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 2007

1. A copy of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 2007 (A.P. Ordinance No.1 of 2007), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

CHAIRMAN: The House is adjourned for ten minutes tea break.

(Then the House adjourned at 11.35 a.m., for ten minutes tea break)

(టీ విరామనంతరం సభ తిరిగి ఉదయం 11గం.48 ని.లకు ప్రారంభమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, సచార్ కమిటీకి సంబంధించి మాకు అనుమతి ఇస్తామన్నారు.

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు సచార్ కమిటీ విషయమై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు)

MR. CHAIRMAN: In the morning itself, I have told you that I would not allow.

శ్రీ కె. దిలీప్ కుమార్ : దీని మీద డిస్కషన్‌కు అలా చేయండి.

MR. CHAIRMAN: I have already made it clear in the morning. I am once again repeating. No Adjournment Motion will be allowed. As the subject seems to be significant, you come in a different form. I will certainly consider it.
మ.12.00

جناب ایچ اے رحمان۔ Hon'ble Chairman! سچر کمیٹی رپورٹ پر عمل آوری کے لئے جلد سے جلد assurance ہونا چاہئے۔

چیرمین صاحب۔ میں نے صبح ہی میں کہہ دیا تھا۔ I have already issued directions.

جناب ایچ اے رحمان۔ صرف وہی issue نہیں ہے۔ وقف بورڈ کے lands کے بارے میں بھی ہے۔ آپ جانتے ہیں کہ آج وقف بورڈ کے زمینات کی کدھر کدھر کیسی کیسی بربادی ہو رہی ہے۔

No, no. One thing I told in the morning. I am repeating again. چیرمین صاحب۔ کیا مستقطی صاحب؟
No adjournment motion. Definitely the subject seems to be significant. Come in a
Right now, I have got ٹھیک ہے۔ I will consider. کیا مستقطی صاحب؟ different forum. I will consider.
your point. Come in a different forum. Give a notice.

## ప్రకటనలు

### 1. వైస్ ఛైర్మన్ ప్యానల్ గురించి

MR. CHAIRMAN : I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Vice Chairmen for the First Session :

1. Sri Paladugu Venkata Rao
2. Sri Mohammad Jani
3. Smt. Pulla Padmavathi
4. Sri P.Yadagiri."

### 2. ఇండిపెండెంట్ సభ్యులు ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌గా ఏర్పడుట గురించి

I am to announce to the House that I have received a communication from the following seven Independent Members informing that they have formed into a group called Progressive Democratic Front to function in the House :

1. Sri Chukka Ramaiah - Chairman
2. Sri Dachuri Rami Reddy - Leader
3. Sri M.V.S. Sarma - Deputy Leader
4. Sri Katcha George Victor - Secretary / Whip
5. Sri K.S. Lakshmana Rao -
6. Dr K.Nageshwar
7. Sri Vitapu Balasubrahmanyam

I treat them as a group for the limited purpose of functioning of the House keeping in view the precedents and they will be allotted contiguous seats in the House as far as possible.

### 3. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తులో టి.డి.ఎల్.పి. నాయకుడు, ఉపనాయకుల పేర్ల గురించి

I am to announce to the House that I have received a communication from the leader, Telugu Desam Legislature Party that Sri Dadi Veerabhadra Rao, M.L.C., has been chosen as Leader and Sri Ibrahim Bin Abdullah Masquati, Sri M. Venkata Siva Reddy, Sri Y.V. Babu Rajendra Prasad, M.L.Cs as Deputy Leaders in the Andhra Pradesh Legislative Council. I recognize Telugu Desam party as the main Opposition Party in the Legislative Council and its leader Sri Dadi Veerabhadra Rao is recognized as the Leader of Opposition in the House.

### 4. కొందరు సభ్యులు కలిసి డెమోక్రాటిక్ పీపుల్స్ ఫ్రంట్‌గా ఏర్పడుట గురించి

I am also to announce to the House that I have received a communication from Sri B. Mohan Reddy, Sri P. Sudhakar Reddy, Sri G. Srinivasulu Naidu and Sri N.Sesha Reddy, Members informing that they have formed themselves into a group called Democratic Peoples Front to function as a separate group in the House with Sri B. Mohan Reddy, Leader and Sri P. Sudhakar Reddy, Deputy Leader.

I treat them as a Group for the limited purpose of functioning of the House, keeping in view the precedents and they will be allotted contiguous seats in the House as far as possible.

## 5. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరరావు గారి అరెస్టు గురించి

I am to announce to the House that Sri Jupudi Prabhakara Rao, M.L.C., along with others was arrested at 17.30 Hours on 14-7-2007 in Crime No. 463/2007 under Section 151 Cr.P.C. of Saifabad P.S., Hyderabad at Room No. 47, New MLA Quarters, Adarshnagar, Hyderabad as a preventive measure as he was trying to take out a procession to Airport in connection with visit of Smt. Usha Mehra, Chairperson, SC/ST Commission to Hyderabad without any valid permission.

## 6. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు సభ్యులు శ్రీ జల్లి విల్సన్‌ని పోలీస్ కస్టడీలోనికి తీసుకొనుట గురించి

I am also to announce to the House that Sri Jalli Wilson, M.L.C., along with others was taken into custody on 16-7-2007 for violating prohibitory orders of Commissioner of Police, Hyderabad as a preventive measure and shifted to Goshamahal Stadium, while they were organizing a Chalo Raj Bhavan programme on 16-07-2007 at V.V. Stature, Khairatabad, Hyderabad and tried to proceed towards Raj Bhavan forcibly. Later, the Hon'ble Member was released on personal bond.

## స్పెషల్ మెన్షన్

శ్రీ దాడి వీరభద్రరావు : స్పెషల్ మెన్షన్

MR. CHAIRMAN : Time is very limited. Most of the Members have yet to take opportunity. Considering the time factor I have to announce this.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎం.ఎల్.సి.లుగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ప్రోటోకాల్‌కు సంబంధించినంత వరకూ గవర్నమెంట్ ఆర్డర్ ఇస్యూ చేసారు. అయితే విధుల నిర్వహణకు స్టాట్యుటరీ కమిటీలలో సభ్యత్వం కూడా కావలసి వుంటుంది. రాజ్యసభ సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు, శాసన సభ్యులకు ఏ విధంగా అయితే ఎంట్రన్స్ వుందో, అటువంటి ఎంట్రన్స్ ఎం.ఎల్.సి.లకు కూడా ఇవ్వాల్సి వుంది. ప్రోటోకాల్‌కు సంబంధించినంత వరకూ ఇచ్చారు కాని, జి.ఎ.డి. నుంచి సంబంధిత డిపార్ట్‌మెంట్స్‌కు కమ్యూనికేషన్స్ వెళ్లకపోవడంవల్లనో లేక మరే కారణం చేతనో అమలుపరచడం లేదు.

డి.ఆర్.డి.సి.లోను, డి.ఆర్.డి.ఎ. మీటింగ్‌లోను, డిస్ట్రిక్ట్ డవలప్‌మెంట్ కమిటీలలోను, ఐ.టి.డి.ఎ. మీటింగ్స్‌లోను, జిల్లాపరిషత్తు మీటింగులలోను, మునిసిపాలిటీలలోను, కార్పొరేషన్లలోను, కాన్‌స్టిట్యువెన్సీ అసైన్‌మెంట్ కమిటీలలోనూ ఎం.ఎల్.ఎ.లతోపాటుగా ఎం.ఎల్.సి. లను యాడ్ చేయవలసిన అవసరం వుంది. వాటికి చట్టంలో అమెండ్‌మెంట్స్ అవసరమని సెక్రటరీలు తెలియపరుస్తున్నారు. ఆ అమెండ్‌మెంట్స్ ఇస్తేనే తప్ప, అధికారులు, జిల్లాలలో అధికార కార్యక్రమాలకు పిలిచే పరిస్థితి కనిపించడం లేదు. కాబట్టి వాటికి సంబంధించి, తగిన అమెండ్‌మెంట్స్ ఇవ్వడానికి పంపించాలి.

కొన్ని జిల్లాలలో కొంత మందిని అనధికారంగా అలౌ చేస్తున్నారు. కొన్ని జిల్లాలలో అలౌ చేయడం లేదు. అనధికారికంగా వెళ్లడం సరియైన విధానం కాదు కాబట్టి సరియైన ఇన్‌స్ట్రక్షన్స్‌ను గవర్నమెంట్‌కు ఇప్పించి, గవర్నమెంటు చేత అన్ని డిపార్ట్‌మెంట్స్‌కూ తగిన విధంగా గైడ్‌లైన్స్ పంపించినట్లయితే బాగుంటుంది.

MR. CHAIRMAN : I have taken up discussion on short notices. No, no special mention is over. Kindly initiate short discussion. Please proceed on.

SRI PUVVADA NAGESHWARA RAO : Since it has been brought to your notice, kindly communicate to the concerned GAD.

MR. CHAIRMAN : I will communicate.

## లఘుచర్చ

## నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టుటకు తీసుకోవలసిన చర్యల గురించి

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ధరల విషయంలో ఈ రోజు రాష్ట్ర ప్రజలంతా గగ్గోలు పెడుతున్నారు. ఎక్కడ చూసినా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిత్యావసరాల ధరలు, ప్రజలు కొనుగోలు చేయలేనంత స్థాయిలో పెరిగిపోయాయి. నిజ జీవితంలో పేద కుటుంబాల తాలూకు రాబడి పెరగలేదు. వారికి వచ్చే రాబడి పెరగకపోయినా, వారి ఆర్థిక స్థితగతులు పెరగకపోయినా, బజార్లలో ధరల పెరుగుదల వల్ల వారు బ్రతకడమే కష్టమైన పరిస్థితి వచ్చింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ప్రతి రోజూ భోజనం చేయడానికే ఇబ్బందికరమైన పరిస్థితులు రావడం జరిగింది.

అదే విధంగా హాస్టల్స్‌లో పిల్లలకు పెట్టే ఐటమ్స్‌లో కొన్నిటిని కట్ చేసే పరిస్థితికి రావడం జరిగింది. ఏమయ్యా అంటే, ధరలు పెరిగిపోవడం వల్ల, రాబడి పెరగకపోవడం వల్ల సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌కు బడ్జెట్ పెంచకపోవడం వల్ల పిల్లలకు భోజనం పెట్టలేకపోతున్నామనే వాదన వినిపిస్తోంది. ఏ రకంగా చూసినా పెరిగిన ధరలు భరించలేని పరిస్థితులలో వున్నాయి. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు చాలా హామీలను ఇచ్చారు. మేము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ధరలను తగ్గిస్తామని చెప్పారు. పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేసి, అన్ని రకాలుగా ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరకులను అందించడం జరుగుతుంది, పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచము, గ్యాస్ సిలిండర్‌పై రు.100 సబ్సిడీ ఇస్తామని చెప్పడం జరిగింది.

అదే విధంగా ధరలను నియంత్రించడానికి మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌ను చేస్తామని కూడా ఆనాడు చెప్పడం జరిగింది. ఆ తరువాత ముఖ్యమంత్రి గారు చాలా సార్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌ను అమలు పరుస్తామని చెప్పడం జరిగింది. కాని గెలిచిన తరువాత మాత్రం ఏ రకంగా కూడా వారు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తగిన శ్రద్ధ చూపించలేదని తెలియజేస్తున్నాను. అనేకసార్లు ఇక్కడ డీజిల్ ధర పెరిగింది, పెట్రోల్ ధర పెరిగింది. దాని వల్ల అనేక ధరలు పెరిగాయి. ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ విపరీతంగా పెరిగాయి. అందువల్ల నిత్యావసర వస్తువులతోపాటు ధరలు పెంచిన అనేక రకాల వస్తువులను చూసాము. పోనీ రాష్ట్రానికి రాబడి ఎక్కడైనా తగ్గిందా అంటే టాక్స్‌ల ద్వారా ప్రజల మీద బర్డెన్ చాలా విపరీతంగా పెరిగిపోయింది. ప్రజలు ఒక ప్రక్క పెరిగే ధరలతో బాధ పడుతూ వుంటే, ఇంకొక ప్రక్క టాక్సేషన్ వల్ల వారిపై మరింత భారం వేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్ర రాబడి ఎప్పుడైతే విపరీతంగా పెరిగిందో, దాని తాలూకు బర్డెన్ రాష్ట్ర ప్రజల మీద పడుతుంది.

అటువంటప్పుడు క్రాస్ సబ్సిడీ విధానాన్ని పెట్టి, కొంత అమౌంట్‌తో పెరిగిన ధరలను కంట్రోల్ చేయడానికి ఉపయోగించినట్లయితే ధరలు కొంత అదుపులోకి వచ్చి వుండేవి.
మ.12.10

ధరలను నియంత్రించడానికి కావలసిన చర్యల నిమిత్తం దానిని కేటాయించినట్లయితే ధరలు కొంత అయినా అదుపులోకి వచ్చి ఉండేవి కానీ అలా చేయడంలేదు. దానికి, దీనికి ఏవిధమైన అవినాభావ సంబంధం లేనటువంటి పరిస్థితులు కొనసాగుతున్నాయి. రేట్లు విపరీతంగా పెరగడం, ట్యాక్సేషన్‌లు పెరగడంవలన రేట్లు పెరిగిపోతున్నా వాటికి సబ్సిడీ ఇచ్చే పరిస్థితి కూడా ఎక్కడా కనపడడంలేదు. ఉదాహరణకు మన రాష్ట్ర రాబడి ఎంత విపరీతంగా పెరిగిందంటే 2005-06 సంవత్సరంలో 34,851 కోట్ల రూపాయల ఆదాయం రావడం జరిగింది. దాని మీద ట్యాక్స్ రూపంలో ప్రజలనుంచి 19,611 కోట్ల రూపాయలు రావడం జరిగింది. అంటే రమారమి 56.27 శాతం రావడం జరిగింది. తరువాత 2006-07లో 45,145 కోట్ల రూపాయలు రాగా అందులో ట్యాక్స్ ద్వారా వసూలుచేసిన మొత్తం 25,256 కోట్లు రావడం జరిగింది. 2007-08లో 54,949 కోట్ల రూపాయలు వస్తుందని ఇప్పుడు ప్రొజెక్షన్ చూపించడం జరిగింది. ఇందులో ప్రభుత్వం ఉద్దేశించిన ప్రకారం 31,399 కోట్ల రూపాయలు పన్నుల ద్వారా వసూలు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విధంగా ట్యాక్స్‌లు కాకుండా, కేంద్ర ప్రభుత్వం తాలూకు ట్యాక్సులు , సర్వీస్ ట్యాక్స్‌లు విపరీతంగా పెరిగి, ప్రతి దానికి సర్వీసు రూపంలో ఏదో ఒక పేమెంటు చేసే పరిస్థితులు రావడం జరిగింది. కాబట్టి ఈ ట్యాక్స్‌లు ప్రజలకు విపరీతంగా భారమయ్యాయి.

దీనిలో నుంచి కొంత మొత్తాన్ని తీసి ధరల స్థిరీకరణకోసం ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు. సబ్సిడీ రూపంలో దీనిని ఇచ్చినట్లయితే ప్రజల మీద భారం తగ్గి ఉండేది. కేవలం ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకొని వాటికి మాత్రమే నిధులిచ్చే పరిస్థితుల్లో, కాంట్రాక్టర్లు బాగుపడే పరిస్థితుల్లో ఈ డబ్బును వినియోగిస్తున్నారు తప్ప సాధారణ ప్రజలు బాగుపడడంకోసం, నిత్యావసర వస్తువుల ధరలను ఫేస్ చేసే విధంగా ఈ మొత్తంలోనుంచి కొంత భాగాన్ని వినియోగిస్తే బాగుండేది కానీ అది కూడా చేయలేదు. 500 కోట్ల రూపాయల నిధులతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేస్తామని గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎప్పుడైనా సరే అనుకోకుండా సమస్యలు వస్తే, ఇతరత్రా ఏమైనా సమస్యలు వస్తే, కరవుకాటకాలు వచ్చి ధరలు పెరిగినట్లయితే ఈ మొత్తంలోనుంచి నిధులను ఉపయోగించి ధరలను నియంత్రిస్తామని అనేకసార్లు చెప్పడం జరిగింది. అది కూడా అమలుజరగలేదు. ధరల స్థిరీకరణ నిధిని ఈనాటివరకు ఏర్పాటుచేయలేదు.

ధరల పెరుగుదలపై యుద్ధ భేరిని ప్రకటిస్తామని చెప్పారు, కానీ యుద్ధ భేరీ ప్రకటించారేమో గాని దాని సౌండ్ మాత్రం ఎక్కడా వినపడలేదు. ధరలు దారుణంగా ఉన్నాయి తప్ప దాని తాలూకు ఫలితాలు మాత్రం ఎక్కడా కనపడడంలేదు.

విజిలెన్స్ డిపార్టుమెంటువారు 250 కోట్ల రూపాయలు విలువచేసే నిత్యావసర వస్తువులను వెలుగులోకి తీసుకరావడం జరిగింది. అలాగే మార్క్‌ఫెడ్ వారు పది వేల టన్నుల కందులు కొనాలని, వెయ్యి టన్నుల మినుములు కొనాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. ముఖ్యమంత్రిగారి ఆదేశాలను పేపర్లలో చూస్తున్నాము గానీ వారి ఆదేశాలు అమలుచేస్తున్నామని గానీ, అమలుజరుగుతున్న పరిస్థితులు కానీ ఎక్కడా కనిపించడంలేదు. ఉత్పత్తి పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. ఉత్పత్తి పెరిగినపుడు రైతుల పరిస్థితిని

కూడా చూడాలి. ఉత్పత్తి పెరిగినపుడు ధరలు నియంత్రణలోకి రావాలి. కానీ ధరలు అదుపులోకి వచ్చే పరిస్థితి లేదు. రైతుకు న్యాయం జరగడంలేదు. అలాగే వినియోగదారులకు గిట్టుబాటు ధర రావడంలేదని రైతులు అల్లరి చేస్తున్నారు.

గతంలో కొంత మంది రైతులు తాము పండించిన పంటను గిట్టుబాటు ధర రానందువల్ల రోడ్డు మీద పోసే పరిస్థితి వచ్చింది. ఇందాక మంత్రిగారు బెల్లాన్ని గురించి చెప్పారు. ఈ సీజన్ ప్రారంభంలో పది కేజీల బెల్లం ధర 150 రూపాయలు ఉండే ఈవేళ డెబ్బై రూపాయలకు పడిపోయింది. చెరకును పండించిన రైతులు గిట్టుబాటు ధర రాక చెరకు పంటను కాల్చివేసిన సంఘటనలు కూడా జరిగాయి. అటువంటప్పుడు రైతుకు గిట్టుబాటు ధర రాక, రైతులు ఇబ్బందులు పడుతుంటే మార్కెట్‌లో వస్తూత్పత్తుల రేట్లు పెరిగిన పరిస్థితులు ఉండడం, వినియోగదారులు ఎక్కువ ధరలను చెల్లించాల్సిన పరిస్థితులు ఉన్నప్పుడు ఆ difference of amount ఎక్కడికి వెళుతుంది? ఇలా ఎందుకు జరుగుతుందని ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో అనేక పట్టణాల్లో, నగరాల్లో రైతు బజార్లను నెలకొల్పడం జరిగింది. ఆ ప్రభుత్వం రైతు బజార్లను నెలకొల్పితే, ప్రస్తుత ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసింది. రైతు తాను పండించిన పంటను తాను స్వయంగా రైతు బజార్లకు తీసుకెళ్ళి అమ్ముకోవడానికి ఆర్టీసీ బస్సులను కూడా ఏర్పాటుచేయడం జరిగింది. కానీ ఈవేళ రైతు బజార్లను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. అందులో దళారులు ప్రవేశించిన పరిస్థితులున్నాయి. రైతు నేరుగా తన ఉత్పత్తిని మార్కెట్‌కు తీసుకెళ్ళే పరిస్థితి లేకుండా ఆర్టీసీ 50 శాతం బస్సులను రద్దు చేయడం జరిగింది. కావున ఆ బస్సులను పునరుద్ధరించవలసిన అవసరముంది. పట్టణాలు, నగరాలలోని ముఖ్యమైన ప్రాంతాలలో ఉన్న రైతు బజార్లున్న స్థలాలను అమ్మివేసే చర్యలను ఈ ప్రభుత్వం తీసుకొంటున్నది. బూట్ విధానం కింద అటువంటి స్థలాలను ప్రైవేటీకరణ చేసి రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండే రైతు బజార్లను ప్రైవేట్ వ్యక్తులకు, క్యాపిటలిస్టులకు అమ్మివేసే విధానం వల్ల రైతులు చాలా తీవ్రంగా నష్టపోయ్యే పరిస్థితి మనకు కనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ కూడా నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయకపోతే ప్రజలకు ఎంతో అన్యాయం జరుగుతుంది.

గతంలో కేంద్ర మంత్రి శ్రీ చిదంబరంగారు చెప్పారు. ధరలను నియంత్రించడానికి మా దగ్గర మంత్రదండంలేదని చెప్పారు. అలాంటి మంత్రదండం ఉండే తగ్గించేవాడినని చెప్పారు. కేంద్ర మంత్రిగా ఉండి ఈ విధంగా చెప్పడం సరైన విధానం కాదు. ధరలు పెరుగుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం తాలూకు స్టాట్యూటరీ డ్యూటీ కూడా ఉంది. ఈ విధంగా, పెరుగుతున్న ధరలను నియంత్రించడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? పెరుగుతున్న ధరలను నియంత్రించడానికి చర్యలు ఎంతవరకు అమలుజరుగుతున్నాయి? పేపర్ ప్రకటనలకే పరిమితమవుతున్న మీ ప్రకటనలవల్ల ప్రజలకు ఏవిధంగా ఉపయోగం అవుతున్నాయి అని ఆలోచన చేయాలి. కనీసం రెవ్యూలు కూడా చేయడంలేదు. అన్ని రకాల రెవ్యూలు చేస్తున్నామని చెప్పారు. వంద కేంద్రాలను రెవ్యూ చేయడానికి పెట్టాం, జిల్లాలవారీగా రెవ్యూ చేస్తున్నామని చెప్పారు. కానీ ఎక్కడా రెవ్యూలు జరగడంలేదు. రెవ్యూ చేసిన రిపోర్టులేమైనా ఉంటే ఈ సభ ముందు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? ఎక్కడా రెవ్యూలు జరగడంలేదు. పేపర్లలో ఏ ఏ వస్తువుల రేట్లు ఎలా పెరుగుతున్నాయో రోజూ కనిపిస్తున్నాయి.

ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. మంత్రులను, అధికారులను ఫీల్డ్‌లోకి వెళ్లండి, చూడండి. పేపర్లలోనే చూస్తారా? ఫీల్డ్‌లోకి వెళ్లి చూడరా అని ప్రశ్నించి మంత్రుల మీద కేకలు వేసిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని ముందు ఫీల్డ్‌లోకి పంపండి. అధికారులు కూడా ఏ విధంగా డిఫంక్ట్ అయ్యారంటే మాకు మంత్రిగారు చెప్పాలి, లేదా స్థానికి ఎమ్మెల్యే చెప్పాలి, వారు చెబితేనే పని చేస్తాం, నడుస్తామని, ఉద్యోగం చేస్తామని చెబుతున్నారు. జీతాలు మాత్రం తీసుకుంటామని చెబుతున్నారు. ఆ విధంగా అధికారులున్నారు. అటువంటి డిఫంక్ట్ ప్రభుత్వాన్ని వారు నడుపుతున్నారు. దీనికంతటికీ బాధ్యత మంత్రులే వహించాలి. ఇది మంత్రివర్గం జాయింట్ రెస్పాన్సిబులిటీ. ఏ ఒక్క మంత్రి కూడా ఈ పరిస్థితిని పట్టించుకున్నట్లు కనపడడంలేదు. సక్రమంగా పనిచేయడంలేదు కాబట్టి ఈ వ్యవస్థ కుప్పకూలిందని ఎవరి మీదో తోసెయ్యడం కూడా సరైన విధానం కాదు. క్యాబినెట్ అంతా కూడా జాయింట్ రెస్పాన్సిబులిటీ ఉంటుంది. మంత్రివర్గంలో ప్రతి మంత్రి తను విధులను సక్రమంగా నిర్వర్తించకపోయినా క్యాబినెట్ అంతా బాధ్యత వహించవలసి ఉంటుంది. మంత్రివర్గ నాయకునిగా ముఖ్యమంత్రి బాధ్యత వహించవలసిన అవసరముంది. దీనివలన ప్రమాదమేమీ లేదనుకుంటే మనం తీవ్రంగా నష్టపోతాం.

గతంలో ఢిల్లీ శాసనసభ ఎన్నికల సమయంలో ఉల్లిపాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బీజేపీ నాయకులు ప్రధాన మంత్రి వద్దకెళ్లి ఉల్లి ధరలు పెరిగినందువలన మనకు నష్టం కలుగుతుందంటే అప్పటి భారత ప్రధాని ఉల్లిపాయలు ప్రభుత్వాన్నే మార్చివేస్తాయా అని కామెంట్ చేశారు. తరువాత జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు అప్పటి ప్రభుత్వాన్ని అధికారంనుంచి దించివేయడం జరిగింది. ఉల్లిపాయలు ప్రభుత్వాన్ని మారుస్తాయని నేను అనుకోలేదు కానీ ఉల్లిపాయలు ఢిల్లీ ప్రభుత్వాన్ని మార్చివేశాయని చెప్పడం జరిగింది. అలాగే మధ్యప్రదేశ్‌లో కూడా ఇటువంటి సంఘటనలు జరిగాయి. ఆ పరిస్థితులు మీకు కూడా తప్పవు. ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అటువంటి పరిస్థితిని ఎదుర్కొనే పరిస్థితి ఉంది. కేవలం నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించలేకపోయిన కారణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా ఫలితం అనుభవిస్తుందనడంలో ఏమాత్రం సందేహంలేదు. ప్రభుత్వం పేదప్రజల గురించి కనీసం ఆలోచించకుండా వారు బతుకు వారు బతుకుతారు, మన బతుకు మనం బతుకుతాం, దీపం ఉండగానే ఇలు చక్కబెట్టుకుంటాం, మన పని మనం చేసుకుందాం అనే పద్ధతిలో ఉంటే మాత్రం ప్రజలకు అన్యాయం చేసిన వారవుతారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చవలసిన అవసరముంది, కాపాడాల్సిన అవసరముంది.

రైతు బజార్లను మీరు ఇంకా అభివృద్ధి చేయండి, ఏ విధంగా అభివృద్ధి చేయడానికి వీలుంటుందో ఆ విధంగా చేయండి. తెలుగుదేశం ప్రభుత్వం అలా చేసింది, మేం అంతకన్నా బెటర్‌గా చేస్తామని చేయండి. మార్కెటింగ్ ఇంటర్వెన్షన్ అన్నారు. కానీ ఇంటర్వెన్షన్ ఎక్కడా జరగడంలేదు. ఈ ప్రభుత్వానికి ఎవరిమీద కంట్రోల్ లేదు. ధరల పెరుగుదలకు దళారులే కారణం కావున ధరల పెరుగుదలకు కారణమేమిటని పరిశీలన చేయాల్సిన, ఇంకా లోతుగా వెళ్లి అధ్యయనం చేయాల్సిన అవసరముంది. దానిని నియంత్రించవలసిన అవసరముంది. కొన్ని రాష్ట్రాలు డీజిల్, పెట్రోలు మీద విధించే పన్నును కొంత శాతంమేరకు తగ్గించాయి.
మ. 12.20

మన రాష్ట్రంలో కూడా చాలా స్వల్పంగా తగ్గింది. మేము తగ్గించాము అని అనిపించుకున్నారు గానీ, వాటి మీద మరి కొంచెం తగ్గించే ఆలోచన చేసి , టాక్స్ తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తే కొంత బాగుండేది. అదే విధంగా పక్కా గృహాల నిర్మాణానికి సంబంధించి స్కీం పెట్టారు. కాని ఈ రోజు వారు ఇళ్లు

కట్టుకునే పరిస్థితులు లేవు . కారణం ఏమిటంటే ఈ రోజు స్టీల్ ,, సిమెంటు, ఇసుకల యొక్క ధరలు పెరిగాయి. ఆ విధంగా ధరలు పెరగడం మూలంగా పేద ప్రజలు ఎక్కడా కూడా ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు. వారు భరించలేరు. కాబట్టి ధరలను కంట్రోలు చేయాలి. సిమెంటు ఫ్యాక్టరీలతో ముఖ్యమంత్రి గారు చర్చలు జరిపారు. కానీ ఆ చర్చల తాలూకు సారాంశం కూడా విఫలమైనట్లుగా కనిపిస్తున్నది తప్ప సక్రమంగా ఏ రకంగా జరిగింది అన్నది తెలియడం లేదు. కాబట్టి ప్రభుత్వాన్ని ఈ విషయమై తగు విధమైన చర్యలు తీసుకోవలసిందిగా మేము కోరుతున్నాము.

ఎక్సైజ్ విషయంలో చూడండి. అందులో గతంలో మాకు 2003-04 సంవత్సరంలో రాబడి రూ. 1914 కోట్లు వచ్చింది. 2004-05 సంవత్సరంలో రూ. 2,092 కోట్లు మీరు చేర్చారు. కానీ ఈ రోజు 2007-08 సంవత్సరానికి మీరు పెట్టిన టార్గెట్ రూ. 4,125 కోట్లు. అంటే మోర్‌దెన్ 100 పర్సెంట్. మీరు ఈ ఎక్సైజ్ ద్వారా సంపాదించాలని ప్రయత్నం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఎక్సైజ్ మినిష్టరు గారు విజయవాడ రెవ్యూకు వెళితే అక్కడి అధికారులు చెబుతున్నారు. '' అయ్యా, మీరు బలవంతంగా త్రాగించమని అంటున్నారు. మేము త్రాగించలేక నానా బాధలు పడే పరిస్థితి ఇక్కడ ఉంది '' అని. ఆ పరిస్థితిని మేము భరించలేక పోతున్నాము అనే పరిస్థితి అక్కడ ఉంది. ఎమ్ఆర్‌పి రేటు కంట్రోలు చేయాలని అంటున్నారు. మేము కంట్రోలు చేసే పరిస్థితులలో లేము. ఎక్కువ త్రాగండని మేము చెప్పే పరిస్థితులోకి వస్తున్నాము. అందుచేత మీరు ఒక విధానం తీసుకోవాలి అని ప్రభుత్వానికి చెప్పే పరిస్థితిలో ఈ నాడు అధికారులు ఉన్నారు. మరి మీరు ఈ విషయమై ఎందుకు ఆలోచన చేయడం లేదు? ఆ రోజు రాజశేఖర రెడ్డి గారు చెప్పారు, రూ. 1914 కోట్లు మాత్రమే మా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో ఎక్సైజ్ ద్వారా రెవిన్యూ వసూలు చేసినపుడు , పైపులు నోటిలో పెట్టించి మీరు త్రాగిస్తున్నారా అని అడిగిన పరిస్థితులు ఉన్నాయి. మరి ఇప్పుడు మీరు ఏమి పెట్టించి త్రాగిస్తున్నారు? ఈ రోజు ఏ విధంగా చేస్తున్నారు? ప్రతి ఒక్కడూ మందు తాగాలన్నట్లుగాను, మందు త్రాగని వారికి రాజ ద్రోహం నేరం కింద పనిష్మెంట్ ఇచ్చే పరిస్థితులు ఈ నాడు మీరు చేస్తున్నారు. అందుచేత మందు త్రాగండి, త్రాగండి, త్రాగండని , మందు త్రాగి మాకు రాబడి పెంచాలన్న పరిస్థితులు ఈ రోజు రాష్ట్రంలో కనపడుతున్నాయి. కాబట్టి ఈ విషయమై ఆలోచన చేయవలసిన అవసరం మీకు ఉంది. ఈ విధానం వల్ల, అన్ని రకాలుగాను పేద ప్రజలందరి ఆర్థిక స్థితిగతులు తరిగి పోయాయి. ఒక కుటుంబానికి వచ్చే ఆదాయంలో సగం ఆదాయం ఈ త్రాగుడికి ఖర్చు చేయడం అనే పరిస్థితులు ఉండటంతో ఆ కుటుంబంలోని భార్య, పిల్లలు ఏ విధంగా జీవితం సాగిస్తారు? ఏ విధంగా బ్రతుకుతారో మీరు ఆలోచించండి. దాని మీద కూడా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి. ఏరకంగా అయినా మీకు దీని మీద ఆదాయం వస్తుంది. కానీ నేను చెబుతున్నది మీకు రాబడి వస్తున్నది కాబట్టి రాబడిని పెంచుకునేందుకు ప్రయత్నించారు. రాబడిని పెంచుకున్నారు. ఆ వచ్చిన రాబడిని సబ్సిడీల రూపంలో మీరు రాష్ట్రంలోని ప్రజలకు అందించాలని నేను కోరుతున్నాను. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించండని, దానిని కంట్రోలు చేయమని మేము కోరడం జరిగింది.

( అధికార పక్షం నుంచి అంతరాయం )

వారికి అవకాశం వస్తుంది. దయచేసి వారిని అప్పుడు మాట్లాడమనండి.

శ్రీ డి. శ్రీనివాస్ : సార్, ఇది ప్రధానంగా నిత్యావసర వస్తువులకు సంబంధించిన విషయం . ఆయన దాని నుంచి డైవర్ట్ అవుతున్నారు. ఎక్సైజ్ ఇష్యూ లోకి వెడుతున్నారు. మేము కూడా విన్నాము. వారు త్రాగుడు కూడా నిత్యావసర వస్తువని చెబుతున్నారు.

(ఇంటరప్షన్)

సార్, ఒక విషయం చెబుతున్నాను. రామారావు గారు ప్రొహిబిషన్ పెట్టిన దానిని ఏ విధంగా, ఎత్తి వేసింది , లిబరల్‌గా చేసింది , మరచిపోయిన దానిని జ్ఞాపకానికి తెచ్చింది ఎవరు ఇవన్నీ ఒకసారి గుర్తించాలి. ఈ పరిస్థితులలో మేము పెడుతున్న , మా ప్రొహిబిషన్ విధానం వేరు. మా అవగాహన వేరు మీ మాదిరి ఓవర్ నైట్ క్లోజ్ చేయడం, ఓవర్ నైట్ తేవడం అన్న విధానం కాదు మాది. wE HAVE A POLICY మీరు మాట్లాడే దానిలో మీరు మాట్లాడ దలచు కున్నది మాట్లాడండి ప్రభుత్వానికి సూచనలు ఇవ్వండి. మేము నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోలు చేయడంలో మా పాలసీలో లోపాలు ఉంటే దయచేసి చెప్పండి. పాజిటివ్ విధానాలు చెప్పండి. మీరు పాజిటివ్‌గా చెబితే ఖచ్చితంగా మేము వాటిని పాటించడానికి సిద్ధంగా ఉన్నాము. ఎటుకూడినా అవకాశం దొరికిందని, దుమ్మెత్తి పోయడం మంచిది కాదు. మీరు ఎటంటే అటు డైవర్ట్ అయి ఈ విధంగా చేయడం మంచిది కాదు. వీరభద్రం గారూ I have got great respect to you.... మీరంటే నాకు చాలా గౌరవం ఉంది. మీరు మాట్లాడుతూ మంచి సూచనలు ఇస్తున్నారు. రైట్. Kindly confine to the subject. .... ఈ ప్రభుత్వం మటుకు ఖచ్చితంగా చిత్తశుద్ధితో ఉంది. కొన్ని సార్లు ప్రభుత్వ విధానాలు ఫెయిల్ కావచ్చు. ఏమైనా జరగవచ్చు. దానిని మేము ఓవర్‌కం కావడానికి ప్రయత్నం చేస్తాము. అందులో మీరు సహకరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Atleast you avail this opportunity. ... మాకు అవకాశం లేదు. మీకు అప్పర్ హౌస్‌లో ఉండేందుకు అవకాశం వచ్చింది. మాకు అవకాశం లేకుండా ఎఫడవిట్‌లో ఉండేది. మీకు అవకాశం వచ్చింది. మీరు హౌస్‌లోకి రావడానికి రామకృష్ణుడు గారు మీకు అవకాశం కల్పించారు. నాకు చాలా సంతోషంగా ఉంది. కనీసం అప్పర్ హౌస్ అయినా సంప్రదాయబద్ధంగా నడవాలి. ఇందులో యంగ్‌స్టర్స్ చాలా మంది ఉన్నారు. నాకు చాలా గర్వంగా ఉంది. అప్పర్ హౌస్ సంప్రదాయబద్ధంగా జరుగుతోందా లేదాన్నది మనం చూడాలి. ఆ విధంగా చేయవలసిన బాధ్యత మన మీద ఉంది. కాబట్టి దాని నుంచి మనం డీవియేట్ కాకూడదు. You cannot speak every thing as you like.. మీరు డీవియేట్ కాకుండా, దీనికి బద్ధులై మాట్లాడండి . మీ సూచనలను మేము స్వీకరిస్తాము.

MR.CHAIRMAN ; There is a long list Please conclude.

శ్రీ డి. వీరభద్ర రావు : సార్, రాబడి పెరుగు తున్నదని డిఫరెంట్ యాస్పెక్ట్‌లో చెప్పాను తప్ప నేను డైవర్ట్ అవడం అన్నది జరగదు. ఇంత రాబడి పెరుగుతున్నప్పుడు అందులో నుంచి కొంత మొత్తాన్ని , అది ఎక్సైజ్ గానీ ఇంకోటి గానీ, ఇంకోటిగానీ అవనీయండి....

శ్రీ డి. శ్రీనివాస్ : సార్, మీరు ఒక మాటన్నారు. రైతులకు లాభం కలగడం లేదు అన్నారు. గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. సైమల్‌టెన్యుస్‌గా పంటల ధరలు పెరుగుతున్నాయి, బెనిఫిషర్‌కు, కన్స్యూమర్‌కు తక్కువ ధరకు దొరకడం లేదు. మధ్యలో ఈ డబ్బు ఎక్కడికి పోతున్నది అన్నారు. ఈ విషయాన్ని గురించి అందరం కూడా ఇన్వెస్టిగేట్ చేయవలసిన అవసరం ఉంది. దానిని ఏ విధంగా అదుపు

చేయాలి అన్న దానికి అందరం కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నడిపించడంలో లక్షా 90 అంశాలు ఉంటాయి. WE WILL REESTABLISH IT IN DUE COURSE. .. పాజిటివ్‌గా నడుస్తున్న ప్రభుత్వం ఇది మీరు ఇచ్చే పాజిటివ్ సలహాలను మేము ఖచ్చితంగా స్వీకరిస్తాము. దానిని ఏ విధంగా రెక్టిఫై చేసుకోవాలో దానికి సిద్ధంగా ఉన్నాము. కాబట్టి మీరు WE WILL CONSIDER IT. ... మళ్లీ మీరు ఈ రోజు మేము చేపట్టిన అంశాలలో ఏ విధంగా కార్యక్రమాలు చేస్తున్నది, అభివృద్ధి నిమిత్తం ఏ విధంగా డబ్బులు ఖర్చు పెడుతున్నదీ మీరు ఒకసారి మీ ప్రభుత్వంలో జరిగిన వాటితో పోల్చి చూసుకోండి.

ఈ రోజు జల యజ్ఞం నిమిత్తం లక్ష వేల కోట్లు, ఇందిరా క్రాంతి కార్యక్రమం, పావలా వడ్డీ, పెన్షన్స్ చూడండి. మీరు పెన్షన్స రూ. 75 ఇచ్చారు. మేము రూ. 200 ఇస్తున్నాము. అవి 29 లక్షల జనాలకు ఇస్తున్నాము. దయచేసి .... kindly confined to the subject

శ్రీ డి. వీరభద్ర రావు : అధ్యక్షా, మంత్రి గారు మేము డీవియేట్ అయ్యానని చెబుతున్నారు. మేము ఏమాత్రం వారికి ఇబ్బంది కలిగించే అంశాల జోలికి పోకూడదని, ఇబ్బంది కలిగించే వాటిని మాట్లాడ కూడదని అంటున్నారు. దయచేసి మా వాయిస్ వినిపించనీయండి. మేము మాట్లాడింది వినడంలో కొంచెం ఈ ప్రభుత్వానికి సహనం కావాలి. మంత్రులు సహనం కోల్పోతే ఎలాగండీ? మేము వామ పక్షంలో ఉన్నాము. సమస్యలను తమ దృష్టికి తీసుకు రావడం జరుగుతుంది. ఓకె వారు మేము ఇచ్చిన సలహాలను చక్కగా చెప్పామని , వాటిని అర్థం చేసుకున్నందుకు చాలా సంతోషం . శ్రీనివాస్ గారు సీనియర్ లెజిస్లేటర్. వారు చక్కగా ప్రజా సమస్యలను అర్థం చేసుకుంటారు. మేము పొరపాటు చేసి ఉంటే వారు సక్రమంగా అర్థం చేసుకుని తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

ఇందులో ప్రజా పంపిణీ వ్యవస్థను గురించి , లాభాల గురించి మాట్లాడాలి, దానిని మీరు బలోపేతం చేయాలి. ఈ వ్యవస్థలో భాగంగా రేషన్ కార్డులు , కొత్త కార్డులు ఇచ్చారు. కానీ దీని గురించి పేపర్లో చాలా వార్తలు వస్తున్నాయి. బోగస్ కార్డులు చాలా ఉన్నాయని అంటున్నారు. చర్యలు తీసుకుంటాం అంటున్నారు. చర్యలు తీసుకుంటున్నారా?

మ.12.30

అర్హులైన వారికి తగినటువంటి బియ్యం, తగినటువంటి గోధుమలు, పంచదార, కిరోసిన్ తదితర వాటిని ఇవ్వడానికి మీరు సిద్ధపడతారా? గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన వస్తువులు ఏవైతే ఉన్నాయో వాటిని చాలా వరకు మీరు తగ్గించడం జరిగింది. పంచదార, కిరోసిన్ లను తగ్గించడం జరిగింది. వీటన్నింటినీ కూడా పునరుద్ధరించి, అవసరాన్ని బట్టి మీరు సప్లై చేయవలసిన అవసరం వుంది. ఆ రకంగా వీటన్నింటినీ తక్కువ ధరలకు ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సరఫరా చేయగలిగితే వారి మీద అధిక ధరల ప్రభావం తగ్గుతుంది. అందుకు కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. కూరగాయల ధరల దగ్గర నుంచీ అనేక రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన విషయాన్ని మీరు ఒకసారి పరిశీలన చేయండి. సబ్సిడీ రూపంలో మీరు దేనికి ఇవ్వగలుగుతున్నారు, రైతులకు కూడా దేనికి ఇవ్వగలరో చెప్పండి. దళారీ వ్యవస్థ ఏవిధంగా వచ్చిందో కూడా చూడాలి. మార్క్‌ఫెడ్ ఎఫెక్టివ్‌గా పని చేసేలా చూడాలి. ఈ సంవత్సరం ఉత్పత్తి ఎంత వస్తుంది, ఒక వేళ కరువుకాటకాల వల్ల, వరదల వల్ల షార్టేజ్ ఏర్పడితే ఏ రాష్ట్రం నుంచి ఆ కమోడిటీ తెచ్చుకోవాలో ఆలోచన, ప్రణాళిక మీరు ముందే తయారు చేసుకోవాలి. ఇటువంటి కలామిటీ

వచ్చినపుడు ముందుగా మీరు ఒక ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఆవిధంగా ఫండ్ వుంటే బడ్జెటు నుంచి నిధులు రాకుంటే ఇబ్బంది లేకుండా చేసుకునే అవకాశం ఉంటుంది. మీరు నాసిక్ నుంచో ఎక్కడి నుంచో తీసుకవస్తున్నారు కదా, అది మీరు ఎందుకు సంవత్సరం నుంచీ ముందు చేయలేదు? అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి, దాన్ని తగిన విధంగా సరఫరా చేయవలసిన అవసరం వుంది. పేద ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇక్కడ మా నోళ్లు మూయించినప్పటికీ కూడా రాష్ట్ర ప్రజలు మాత్రం మిమ్ములను క్షమించరు. రాష్ట్ర ప్రభుత్వాన్ని క్షమించరు. మీ ముఖ్యమంత్రిగారే మంత్రులను క్షమించలేదు. ధరలు విపరీతంగా పెరుగుతుంటే మీ తలకాయ ఎక్కడ పెట్టుకున్నారని మంత్రులను మీ ముఖ్యమంత్రిగారే అడిగితే ఇకనైనా సిగ్గుపడకపోతే ఎలా? మా నోళ్లు మూయించడానికి ప్రయత్నం చేస్తే ఎలా? ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. మీరు ప్రజలకు సమాధానం చెప్పవలసిన పరిస్థితి వచ్చింది. ప్రజలకు మీరు బాధ్యులు కాబట్టి వారికి సమాధానం చెప్పవలసిన బాధ్యత మీకుంది కాబట్టి, ధరలను తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాలడగు వెంకట్రావు : అధ్యక్షా, ఈరోజు నిత్యావసర వస్తువుల సబ్జెక్ట్ చర్చకు వచ్చింది. ముఖ్యంగా దీన్ని రెండు విభాగాలుగా విభజించవలసిన అవసరం వుంటుంది. రైతుల దగ్గర నుంచి వచ్చేవన్నీ కూడా నిత్యావసరవస్తువులే. పారిశ్రామికవేత్తల నుంచి వచ్చేది ఏదైనా దాన్ని నిత్యావసర వస్తువుగా తీసుకోవడం లేదు. నిత్యావసర వస్తువుల్లో ఎక్కువగా ఉల్లిపాయలు, టమోటా గురించే మాట్లాడడం జరిగింది. ఇవన్నీ సీజనల్. అసలు టమోటా మార్కెటుకు వస్తే ట్రాక్టర్ ధర కూడా ఎక్కువే, భరించలేని పరిస్థితుల్లో వాటిని అక్కడే పారబోసిన రోజులు కూడా వున్నాయి. హైదరాబాదులో కిలో టమోట రూ. 20, రూ. 30 లుంటే అక్కడ పండించిన రైతుకు వచ్చేది మాత్రం రూపాయి, రూపాయిన్నర మాత్రమే. ఎందుకంటే టమోట perishable commodity కాబట్టి అది ఇక్కడికి వచ్చేసరికి ధర ఎక్కువగా కనబడుతోంది. ప్రత్యేకంగా కూరగాయల గురించి ఎక్కువగా మాట్లాడారు. వీటి స్టోరేజీ కెపాసిటీ పెంచుకుని అవసరమైన చోట మార్కెటులోకి తీసుకరావడానికి ప్రయత్నం చేయాలి. అయితే ఒక ప్రమాదం వుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించకుండా హైదరాబాదులో, ఢిల్లీలో కూర్చుని మాట్లాడుతున్నాం . రైతుల్లో చిన్న రైతు వుంటాడు, పెద్ద రైతు వుంటాడు, 50 సెంట్ల రైతుంటాడు, పది, వంద ఎకరాలు వున్న రైతులు కూడా వున్నారు. వీరికి ఖచ్చితమైన ధరలు లభించేటట్లు చేయకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇటీవల ప్రధానమంత్రిగారు ఒక మీటింగులో మాట్లాడుతూ – వ్యవసాయోత్పత్తులకు సరైన ధరలను మనం నిర్ణయించకపోవడం వల్ల ఈ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే పరిస్థితి వుందని చెప్పారు. ఒక ప్రక్క చిదంబరం గారు కూడా చెప్పారు. పది లక్షల టన్నుల కాయధాన్యాలు – కందులు, మినుముల వంటి వాటిని దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ పరిస్థితి రావడానికి అసలు కారణమెవరు? రైతు కారణమా, ప్రభుత్వాలు కారణమా, లేకపోతే ఈ దేశంలో పేద వర్గాల నుంచి దోచుకునే వారు కారణమా? సెన్సెక్స్ మనం రోజూ చూస్తున్నాం . బొంబాయిలో దీనికి సంబంధించి ఒక పెద్ద బిల్డింగు ఉంటుంది. అది కూలనంత కాలం దేశం పరిస్థితి బాగున్నట్లే . ఈ సెన్సెక్స్ ఏమిటో మనకు అర్థం కానప్పటికీ – ఇటీవల దీని మూలంగా రిలయన్స్ కంపెనీకి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు లక్షల కోట్ల రూపాయలు వచ్చాయి, ధనవంతులు అయ్యారని మనం పత్రికల ద్వారా తెలుసుకున్నాం . అంటే అక్కడ అర్థరాత్రి ఒక్క రెండు గంటల్లో కోటీశ్వర్లు అయిపోయారు కానీ ఇక్కడ 50 సంవత్సరాలు, వంద సంవత్సరాలు అయినప్పటికీ పిల్లవాడికి సరైన చదువు చెప్పించుకునే ఆస్కారం లేదు. ఈ పరిస్థితిని బ్యాలెన్స్ చేయడానికి పొలిటికల్ పార్టీలుగా మనం సిద్ధంగా ఉన్నామా? నా మనసును నమ్మి చెబుతున్నాను, కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా చెప్పడం లేదు. ఈ భారతదేశంలో ఈ రాజకీయ

వ్యవస్థ ఇలాగే వుంటే, దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఇలాగే వుంటే ఖచ్చితంగా న్యాయం జరగడానికి ఆస్కారం లేదని నమ్ముతున్నాను. దీనికి ఒక ఉదాహరణ చెబుతున్నాను. గేదె పాల ధర గ్రామాలలో ఇప్పుడు 7.5శాతం వెన్నతో రూ. 12, 13, 14 లు ఉంటుంది. అదే ఆవు పాలకైతే 6 శాతం కూడా రాదు. వాడికి వచ్చేది రూ. 10 లేదా రూ. 11 లు . ఇక్కడికి వచ్చేసరికి విజయ్ డైరీ గానీ మరొకటి గానీ లీటరు రూ. 19లు అమ్ముతున్నారు. కెన్లీ మంచి నీళ్ల బాటిల్ ఖరీదు రూ. 12 లు ఉంది. ఒక గ్రామం నుంచి వచ్చే గేదె పాలకు లీటరుకు రూ. 12 లైతే, ఇక్కడ ఫ్యాక్టరీ పెట్టుకుని ఒక లీటరు మంచినీళ్లను శుభ్రంగా రూ. 12 లకు అమ్ముతున్నారు.

ఒక మందు ఎస్సెన్షియల్ కమోడిటీ అంటాను నేను, మందులను ఎస్సెన్షియల్ కమోడిటీస్‌గా డిఫైన్ చేయకపోవచ్చు . చిన్నచిన్న మందులు అంటే జ్వరం, తల నొప్పికి వాడేవి, ఏవైనా సరే వారి ఇష్ట ప్రకారం ధరలను నిర్ణయించుకుంటున్నారు. గవర్నమెంటు ఆమోదించినట్లుగా ఎంఆర్‌పి దానిమీద గుద్దుకుంటున్నారు. కాని బియ్యం దగ్గరకు వచ్చేసరికి దానికి ఎవ్వరూ ధరలు నిర్ణయించడానికి ఆస్కారం లేదు. ప్రైస్ ఇండెక్స్ పెరిగితే, అధికారులందరూ మాకు జీతాలు పెరగాలని అడుగుతారు కాబట్టి ప్రభుత్వం ఆలోచించి నిర్ణయిస్తుంది. ఎస్సెన్షియల్ కమోడిటీస్‌గా మనం మందులను తీసుకోవడం లేదు. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ సభ్యులు, మిత్రులు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెట్టారు. మాకు అభ్యంతరం లేదు ఎల్లవేళలా పెట్టమనండి, అభ్యంతరం లేదు. అయితే ఈ విషయంపై వారి స్టాండ్ అడుగుతున్నాను, ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నాను. గ్యాసు గురించి మాట్లాడుతున్నారు. ఒక వంట గ్యాస్(డొమెస్టిక్) సిలిండర్ ధర రూ. 350 లు అనుకుంటా . ఇక్కడ కూర్చున్న యల్‌డిసి కి రూ. 350 లకే ఇస్తున్నారు, అదే రిలయన్స్‌లో లక్షల రూపాయలు సంపాదించే వాడికి కూడా అదే రూ. 350 లకు ఇస్తున్నాం . లేదూ, డీజిల్ కొట్టించుకునే ఒక ఆటో వాడికి లీటర్ డీజిలును రూ. 30 లకు ఇస్తున్నాం, బెంజ్ కారు నడిపే వాడికి కూడా అదే రేటుకు ఇస్తున్నాం . ఇదెక్కడి న్యాయం ? ఎవరు ఎవరిని దోచుకుంటున్నారు, ఎవరి వల్ల ఎవరు నష్టపోతున్నారో ఆలోచించాలని కోరుతున్నాను. ఈ దేశంలో నెలకు రూ. 4 లక్షల నుంచి రూ. 4 కోట్ల వరకు సంపాదించే వారు తక్కువగానే వుంటారు, ఆరకంగా తీసుకుంటే లక్షల రూపాయలకు పైగా వచ్చే వారు రెండు, మూడు వేలుంటారు. వీరందరికీ కూడా గ్యాస్ ధర ఏవిధంగా నిర్ణయించాలి? కాబట్టి దాన్ని రేషనలైజ్ చేయవలసిన అవసరం వుంది. గ్రామాలలోని పేదలు, రైతాంగం గురించి, వారి అవసరాలు, వారి నిత్యావసర వస్తువుల గురించి ఆలోచించాలి. సివిల్ సప్లైస్ మినిస్టర్‌గారు ఎంతసేపూ టమోటా, కందులు, బియ్యం గురించి ఆలోచిస్తున్నారు. అదే విధంగా రైతులు ఉపయోగించే పెస్టిసైడ్స్ ఎందుకు ఎస్సెన్షియల్ కమోడిటీస్ క్రిందకు రావడం లేదని అడుగుతున్నాను. ఎస్సెన్షియల్ కమోడిటీస్ క్రిందకు ఎరువులు ఎందుకు రావడం లేదని అడుగుతున్నాను. రైతు పంటలు పండించడానికి ఉపయోగిస్తున్న ఇన్‌పుట్స్ ఎందుకు ఎస్సెన్షియల్ కమోడిటీస్ క్రిందకు రావు? వారు పండించిన తర్వాతే ఎస్సెన్షియల్ కమోడిటీస్ క్రిందకు వస్తున్నాయి. ఎవరైతే ఆ గ్రామాలలో పండించిన రైతాంగం వుందో వారు ఏదో ధరలు పెంచేస్తున్నారని అనుకోనక్కర్లేదు.
మ.12.40

ఇక్కడ పెంచుతున్న వర్గాల వారు వేరు. మధ్యదళారులున్నారు, వారి మూలంగా ధరలు పెరుగుతున్నాయి. ఎకానమీని మనం చూడాలి. నల్లధనాన్ని తెల్ల ధనం చేసుకోవచ్చు. ఇష్టం వచ్చినట్లు వాడుకోవచ్చు. దీని వల్ల ఎవరు నష్టపోతున్నారు. ఎకానమీ రేషనలైజేషన్ కావలసిన అవసరం ఉంది. ఇది మొత్తం వదిలేసి, ఏదో ఒక సెంటు భూమి ఉన్న మనిషి, అతను పండించుకుంటున్న కూరగాయల మీద,

బియ్యం మీద మాట్లాడుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఇప్పుడు రిలయెన్స్ వాళ్లు రిలయెన్స్ ఫ్రెష్ అని షాప్ పెట్టి కూరగాయలు, కాకరకాయలు, మొక్కజొన్నలు అమ్ముతున్నారు. పెద్ద పెద్ద వాళ్లు మార్కెట్ కు రావలసిన అవసరం వస్తుంది. కొంత మందిని కొట్టడం కూడా జరిగింది. నేను కొట్టాలని అనడం లేదు. సివిల్ సప్లైస్ మినిస్టర్ గారు, డి.శ్రీనివాస్ గారు, రోశయ్య గారు ఉన్నారు. ధరలు పెరిగాయని కంగారు పడవలసిన అవసరం లేదు. పెద్దలకు పెరిగాయి. వారికి కూరగాయలు ఎక్కడ నుండి తెచ్చి ఇవ్వాలని అడుగుతున్నారు. Is it my duty? When you are not giving me medicines at low prices - ఎవరిని ఇబ్బంది పెడతారని అడుగుతున్నాను. గ్రామాలలో పండే కూరగాయలకు రేషనలైజేషన్ ప్రైసెస్ ఫిక్స్ చేసిన నాడు, మందులు మున్నగు వాటికి ప్రైస్ రైస్ తయారు చెయ్యగలిగితే బాగుంటుంది.

CHAIRMAN: Venktarao garu, please try to complete.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, ఇచ్చేటువంటి డబ్బు తక్కువ కాబట్టి పేదవాడు ఇబ్బంది పడుతున్నాడు. వీటన్నింటికీ ఎక్కడ నుండి డబ్బు రావాలి. డబ్బు కలెక్ట్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఎవరిస్తున్నారు మన రాష్ట్రానికి డబ్బు? పేద వర్గాల నుండి ట్రాప్ చేస్తున్నాము. కమర్షియల్ ట్యాక్స్‌లో వచ్చిందని, ఇంకొక ట్యాక్స్‌లో వచ్చిందని మనం చూపించవచ్చు. హైదరాబాద్‌ను థర్డ్ పర్సన్‌గా చూసినట్లయితే ఏ ఆదాయమైతే ప్రభుత్వానికి రావాలో వారు మాత్రం నిత్యం ఎవేడ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం రాకుండా తప్పించుకొంటున్నారు. పేద వర్గాలకు మనం చెయ్యవలసిన మేలును దూరంగా పెట్టి, వెల్ఫేర్ స్టేట్ ఏదైతే ఉందో, ఈ సంక్షేమ రాజ్యంలో ఒక్క నిమిషం కూడా వాళ్లు భాగాన్ని పంచుకోవడం లేదు. ప్రభుత్వం కూరగాయలు, బియ్యం, నూనెల గురించి మాట్లాడడం కాదు. ఎస్సెన్షియల్ కమోడిటీస్‌లోకి వీటన్నిటినీ తీసుకురావలసిన అవసరం ఉన్నప్పుడు గ్రామాల నుండి వచ్చేటువంటి వస్తువుల పై చిన్న చిన్న రైతులను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉండకూడదని, మామూలుగా పోవలసిన ధరలను మెయింటెయిన్ చేస్తూ దాని వల్ల ఇబ్బంది లేదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా, వెంకట్రావు గారు సెబ్జెక్ట్‌ను లోతుగా స్టడీ చెయ్యడానికి ప్రయత్నం చేసారు. కొంత మా వైపు నుండి మరికొంత ఇంకొక వైపు నుండి చూసారు. ఏదైనా సరే, మన హౌస్‌లో ప్రవేశపెట్టిన సబ్జెక్ట్. ఇండస్ట్రియల్ గూడ్స్ అన లేదు. ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్‌లో ఏ ఏ భాగాలు వస్తున్నాయో వాటికి సంబంధించి ఆందోళన చెంది పెట్టాము. సిమెంట్, ఫెర్టిలైజర్స్, మందుల గురించి అలోచించవలసిన తరుణం వస్తుంది. ఇవి ఇట్లాగే పెరుగుతుంటే ఒక వర్గానికి కూడా అందుబాటులో ఉండవు. హౌస్ కన్స్ట్రక్షన్ కూడా అందుబాటులో ఉండదు. ఇవన్నీ పెద్దల వ్యవహారం. అంత దూరం పోయి ఆలోచించవలసిన సమయం లేదు. ఈ సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రధానంగా వెంకట్రావు గారు చెప్పినట్లు ఇవన్నీ అగ్రికల్చర్ మీద ఆధారపడినటువంటివే. మధ్య దళారులని చెప్పారు. పండించే రైతుకి గిట్టుబాటు ధర అన్నారు.

సార్, మీరు కర్నూలు జిల్లా నుండి వచ్చారు. మీ దగ్గర ఉల్లిపాయలు పండుతాయి. వాటిని కారు చౌకగా మార్కెట్‌లోకి తీసుకొచ్చిన పరిస్థితులున్నాయి. Whereas హైదరాబాదులో ఉల్లిపాయల ధర నలభై రూపాయలు అమ్మిన పరిస్థితులు కూడా ఉన్నాయి. చిత్తూరు జిల్లా తిరుపతిలో టమోటాలు బాగా పండుతాయి. మార్కెట్‌కి తీసుకొస్తే కొనే దిక్కు లేదు. కొన్ని చోట్ల ఈ విధంగా జరుగుతున్నాయి. I do admit - కాస్త సీజన్‌లో షార్ట్ పీరియడ్‌లో వచ్చేవి. దీనిని లోతుగా స్టడీ చేసి కొన్ని సొల్యూషన్స్ పెట్టాలి.

ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ ఒకటి ఉంది. దానికి కొన్ని ఆంక్షలు పెట్టారు. ఎన్.డి.ఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత దీనికి కొన్ని సవరణలు చేసారు. ఏదైనా biting teeth ఉంటే, అందులో మెయిన్ పాయింట్స్ తీసి వేసి ఎక్కడైనా ఎక్కువ రేటుకు అమ్ముతున్నారనుకోండి, more than needed stocks (hoarding) పెట్టుకున్నారనుకోండి వాటిని దాడి చేసి పట్టుకుంటారు. పట్టుకొని ఏమి చేస్తున్నారు? ఆక్షన్ పెడుతున్నారా? ఆక్షన్ పెట్టారనుకోండి మామూలు వాళ్లు పాడే స్థితి ఉండదు. పి.డి.ఎస్ సిస్టమ్ వీకెన్ చేసాము, దానిని స్ట్రెంగ్తెన్ చేయ్యాలి. ఎవరు పట్టుకున్నవైనా సరే. అప్పుడప్పుడూ మేము కూడా పట్టుకున్నాము. మా నారాయణ గారు వైజాగ్‌లో అరెస్ట్ అయ్యారు. విజిలెన్స్ వాళ్లు కొన్ని క్వింటాళ్ల కందులు పట్టుకున్నారు. You are acting, which we are not denying. 90 కోట్ల రూపాయల ఎసెన్షియల్ కమాడిటీస్‌ని పట్టుకున్నారు. But where is it? వాటిని అమ్మారా? అందుకని యాక్ట్‌ని మార్చాలి. లేదనుకోండి, ఇటువంటి కూరగాయాలు, ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. Sometimes people are thinking that టమోటాలు, చికెన్ రేటు ఈక్వల్ ధరకు వచ్చాయి.

రోశయ్య గారు మా వైపు చూస్తున్నారు. వారు చికెన్ కొనరు కాబట్టి ఇబ్బంది లేదు. కందిపప్పు, మినపపప్పు, నూనె, ఉల్లిపాయలు ఇవన్నీ సబ్జెక్ట్ మ్యాటర్ అవుతుంది. వీరభద్రరావు గారు చెప్పినట్లు ఎన్.డి.ఎ ప్రభుత్వం ఛేంజ్ అవడానికి, అంతకు ముందు మూడు గవర్నమెంట్స్‌లో ఎన్నికలు జరిగాయి. మూడు చోట్ల ప్రజలు ఓడించారు. ఆ తరువాత కాంగ్రెస్ వచ్చింది. People are acting and people are giving their judgement. మేము కూడా ఇస్తాము. అదృష్టవశాత్తు, ఇది నాల్గవ అగ్రికల్చర్ మాన్‌సూన్ సీజన్. Dr. Y.S. Rajasekhara Reddy is a fortunate leader. దీంట్లో మనం బాధ పడవలసిన అవసరం లేదు. Even after that why prices have not been controlled? నేను పదే పదే సమీక్షలు చేస్తున్నాము. పత్రికలలో కూడా వస్తున్నాయి. కొన్ని వందల క్వింటాళ్ల కందులు కొని బఫర్ స్టాక్ పెట్టండి. అయిదు వందల కోట్ల రూపాయల ఒడిదుడుకులను మార్కెట్ తట్టుకోడనికి ఫండ్ పెడదామని చెప్పాను. ఎన్ని వందల కోట్ల రూపాయలు రిలీజ్ చేసారు. ఎప్పుడెప్పుడు రిలీజ్ చేసారు? We are at it. పెరుగుల ధరలను కంట్రోల్ చెయ్యడానికి ఈ ప్రభుత్వం యాక్ట్‌ను చేస్తుంది. మంచి పరిపాలన ఇవ్వాలి. మంచి సలహాలు ఇవ్వాలి అంటున్నారు.

మ.12-50

కోల్డ్ స్టోరేజ్‌లలో టమాటలు, ఉల్లి, కూరగాయలు పెట్టండి. కూరగాయలు పండించే ప్రాంతాలలో క్రాస్ సబ్సిడీ ఇచ్చి అయినా సరే కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్‌లు పెట్టి ఇతర ప్రాంతాలకు పంపించవచ్చు. రైతుకు ఈ విధంగా గిట్టుబాటు ధర ఇవ్వవచ్చు.

అదే విధంగా వినియోగదారులకు తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు అందించవచ్చు. ఇప్పుడు మంచి వ్యవసాయ సంవత్సరం ఉంది కావున ధరలు ఎందుకు పెరగాలి? వర్షాకాలం వచ్చినందున పల్లెటూర్లలో కూరగాయల పాదులు పెట్టుకుంటారు. అయినా సరే ఇక్కడ కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి కావున వాటిని నియంత్రించవలసిన అవసరముంది. వర్షాలు బాగా కురవడంతో ప్రాజెక్టులలో నీరు కూడా పుష్కలంగా ఉంది. కరెంటు వినియోగం కూడా బాగా తగ్గిపోయింది. ప్రభుత్వానికి కూడా కరెంటు వినియోగం తగ్గడంతో కొంత ఊరట కలిగింది. కానీ దానితోబాటు ఈ ఊరట ప్రజలకు కూడా కలగాలి.

మంచి వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది కాబట్టి ఆందోళనలకు ప్రజలు రారు. They are at their work. కానీ ధరలు విపరీతంగా పెరిగాయి. ఎప్పుడైతే కొంచెం సందు దొరుకుతుందే అప్పుడే కరవు కాలం వచ్చిపోతుంది. కానీ కరవు లేకున్నా కూడా మంచి కాలంలో కూడా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి కావున ధరలను అదుపులో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

అనివార్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిందే. గ్రామీణ ప్రాంతాల నుంచి పైవరకు విజిలెన్స్ కమిటీలు పెట్టాలి. జిల్లాల్లో ఆహార సలహా కమిటీలు ఉంటాయి. They are not functioning. ప్రాపర్‌గా పిలిచే దశ కూడా ఉందని నేను అనుకోవడంలేదు. ఆ కమిటీలను ఇన్‌వాల్వ్ చేసి, విజిలెన్స్ అధికారులు పట్టుకున్న సరకును ఆక్షన్‌లో పెట్టకుండా సవరణ తీసుకొచ్చి మనం దానిని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌కు అప్పచెప్పే పరిస్థితి ఉంటే బాగుంటుంది. ఆ విధంగా ప్రజలలో అవేర్‌నెస్ పెరగాలి. విపరీతమైన ధరలకు, అవసరానికి మించిన ధరలకు అమ్ముతున్నారు. దానికి కావలసిన ఆలోచనలు చేయడానికి అవకాశముంటుంది.

ఈ సిస్టంలో వచ్చిన సిద్ధాంతాల లోకి మా మిత్రుడు పాలడుగు వెంకటరావుగారు చెప్పారు. ఇప్పుడు తేలేది కాదు. ఇదంతా ఒక మార్గంలోనే వెళ్లే పద్ధతి కాదు. we will definitely have to study the matter. నా సజెషన్ ఏమంటే వ్యవసాయ ఉత్పత్తిలో కష్టనష్టాలకోర్చి తక్కువ కాలంలో పంట వచ్చేవి ఉంటాయి. వాటికి మాత్రం కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్లు పెట్టి వాటిని కొని నిల్వ చేసి కొరత ఉన్న ప్రాంతాలలో వాటిని అమ్మాలి. ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ రాకుండా ఎందుకు అమ్మాలి? ఇక్కడేమో ఇంత ధరకు ఎందుకు కొనాలి? రెండు వైపులా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

ఇటువంటి వాటి గురించి వరల్డ్ బ్యాంక్ రిలీవ్ అవమని చెబుతుంది. I know it. ఇటువంటి వాటి విషయంలో మీరు వేలు పెట్టవద్దని వరల్డ్ బ్యాంక్ చెబుతుంది. ప్రభుత్వం అంటే పరిపాలించేది తప్ప, ఉత్పత్తి, పంపిణీ, అమ్మకాలు ప్రభుత్వానికెందుకని చేతులు కడుక్కోమని చెబుతుంది. కానీ వారి పద్ధతిలో వారు రైతులకు క్రాస్ సబ్సిడీ ఇస్తున్నారు. మన దగ్గరకు వచ్చేసరికి don't involve in production, distribution and sales matters etc., అని సిద్ధాంతాలు చెబుతున్నారు. Let us not be guided by the western type of culture. At the same time, వారు చెప్పిన దానిలో అవసరమున్నంతమేరకు మంచినే తీసుకొందాం. కానీ చెడుగా ఉన్నటువంటి ధరలు పెరగడం తీసుకోవద్దు.

ఇప్పుడు సంపద, సెన్సెక్స్ పెరిగింది కానీ మనకు ఏమి లాభం? మా చిన్నతనంలో మేం, రోశయ్యగారు ఉపన్యాసాలు ఇచ్చేటప్పుడు టాటా, బిర్లాల గురించి చెప్పేవారం. ఇప్పుడు ధీరూభాయ్, అనిల్ అంబానీలు వచ్చారు. బట్టలు అమ్ముకొనేవారు ఇప్పుడు దేశంలోనే పెద్ద కోటీశ్వరులు. ఒక్క రాత్రిలోనే కోటీశ్వరులైనవారు హైదరాబాదులో కూడా ఉన్నారు.

అందుకని నా పాయింటేమంటే రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి. టెక్నాలజీని ఎంత వీలైతే అంత గ్రామీణ ప్రాంతాలలో, డివిజన్ కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో కూరగాయలు నిల్వ చేసుకోడానికి కోల్డ్ స్టోరేజ్ పెట్టడానికి క్రాస్ సబ్సిడీ ఇవ్వండి. తక్కువ ధరలకు ఇవ్వడానికి అవకాశముంటుంది. తృణ ధాన్యాలు పండించుకోవడానికి ఇందాక వెంకట్రావుగారు చెప్పినట్లుగా ఇప్పుడు కందులు దిగుమతి చేసుకుంటున్నాం. ఒక్కో దశలో ఒక్కో యాంగిల్‌లో పోతున్నారు. అల్టిమేట్‌గా చాలా గట్టిగా పండించే పంటలు అంటే కందులు,

మినుములు, పెసలు వెనక్కు పోతున్నాయి. వాటిని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు మంచి వ్యవసాయ సీజన్ ఉంది కాబట్టి మంచి పంటలు వచ్చి ధరలు తగ్గాల్సిన పరిస్థితుల్లో బియ్యం, వేరుశనగ నూనె వంటి వాటి రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. మార్కెట్‌లో ధరలను అదుపులో పెట్టడానికి time to time ఒక్క విజిలెన్స్ డిపార్టుమెంట్ మాత్రమే కాకుండా మిగతా అన్ని శాఖలు శ్రద్ధ చూపాలి. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లుగా వద్దు. ముందు నుంచి ఒక ప్రణాళిక ప్రకారం ఉంటే సద్వినియోగం చేసుకోవడానికి అవకాశముంటుంది.

సాధారణ ప్రజలకు ధరలు అందుబాటులో లేవు. మీరు అనుకొన్నవి కాగితాల మీద ఉంటుంది. అది అమలుపరచడానికి ప్రయత్నం చేయండి. మంచిని సంపాదించమని కోరుతున్నాం . పోగాలం దాపురించిన వారు చెప్పిన మాట వినరని చిన్నయసూరి చెప్పగా విన్నాం. వినకపోతే it is left to you. అయిదేళ్లు మంచి పరిపాలన అందిస్తే you can go and again ask the people. అయిదేళ్లు మంచి రుతుపవనాలు వచ్చి, వర్షాలు కురిసిన తర్వాత కూడా ధరలు ఎందుకు పెరుగుతున్నాయని మీరు శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేయకపోతే ప్రజలు, మేం అపార్థం చేసుకోవడానికి అవకాశాలుంటాయి.

నిత్యావసర వస్తువుల చట్టాన్ని తప్పకుండా సవరించి, అధికారులు పట్టుకున్న నిత్యావసర వస్తువులను పీడీఎస్ సిస్టం ద్వారా కాకుండా, ఆక్షన్‌కు వెళ్లే దానికైతే ఇంత కష్టపడి పట్టుకోనవసరం లేదు. It must go to the public distribution system. ప్రజలకు అందుబాటులో ఉండాలి. దానికి అవసరమైన సవరణ తీసుకరండి. మేం కూడా తప్పకుండా విలువైన సూచనలిస్తాం. In my opinion, the Government is not properly acting. It should act properly. ఆ స్థాయిలో డిస్కషన్ ఉంచుదాం. అన్నింటికి విస్తరించకుండా ఉందామని ఆందోళన చెందుతూనే at the same time విజ్ఞత కలిగిన మంత్రివర్గ సభ్యులున్నారు కావున ఆలోచించుకొని - everybody is thinking about 2009. దానిలో ఏమి జరుగుతుంది Let them think over, every political party think over it. But at the same time ప్లస్, మైనస్ కూడా రావాలంటే జమాఖర్చులు వస్తుంటాయి. ప్రజలు కొన్ని నిర్ణయాలకు వస్తారు. ఈ ధరల నియంత్రణకు ఈ చర్చ ఉపయోగపడాలి.

మేం ప్రొసెషన్ చేసిన తరువాత కొద్దిగా ధరలు పెరిగాయని మా వారు కూడా చెబుతున్నారు. మేం ప్రొసెషన్ చేసింది ధరలు తగ్గించడానికి కానీ ధరలు పెంచడానికి కాదు. మేం అల్లర్లు చేసినా ధరలు పెరుగుతుంటాయి. ధరల పెరుగుదల వలన మధ్య దళారీలే ఎందుకు బాగుపడాలి? తతిమా వర్గాలవారు ఎందుకు బాగుపడడంలేదు? ఇంతమంది మధ్య దళారులు అవసరమా? రైతులకు, వినియోగదారులకు కూడా అవసరమే. అసలు వ్యవస్థలోనే కొంత మార్పు తీసుకొచ్చి with the involvement of people representatives మీకు ఆమోద యోగ్యమైతే బాగుంటుంది. మీరు పరిపాలనలో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారు? ఏ పార్టీ వారమైనా ధరలు తగ్గించడానికి ప్రయత్నిస్తే we will be very happy. మీరు తగ్గించినా, ఇంకొకరు తగ్గించినా మాకు సంతోషమే. ట్యాక్స్‌లు ఎక్కువ వేస్తే అందరూ అసంతృప్తిగా ఉంటారు.

ఇటువంటి సాంకేతిక యుగంలో పచ్చి కూరగాయలను దాచుకొనే అవకాశం లేని పరిస్థితుల్లో ఉండాల్సిన అవసరం లేదు. క్రాస్ సబ్సిడీ కాస్త ఎక్కువ ఇచ్చి పెట్టమనండి. వ్యవసాయ మంత్రి మిత్రులు రఘువీరారెడ్డిగారు ఈ విషయం చెప్పాలి. నిత్యావసర వస్తువుల చట్టం సవరించి మార్పు చేయడానికి

ప్రయత్నం చేయండి. ధరలు మాత్రం తగ్గాలి. ప్రజలు ధరల పెరుగుదల మీద ఆందోళన చేస్తున్నారు కావున వారి ఆందోళన ప్రభుత్వానికి మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ చెరుపల్లి సీతారాములుః అధ్యక్షా, నిత్యావసర వస్తువుల పెరుగుదల గురించి చాలా మంది మిత్రులు చాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా గత ఆరు మాసాల నుంచి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఉదాహరణకు కందిపప్పు కిలో 38 రూపాయాలు, పెసరపప్పు ముప్పై ఎనిమిది రూపాయలు, పల్లీ నూనె కిలో డెబ్బై ఒక్క రూపాయలకు పెరిగింది.

మ.1.00

అంటే మార్చిలో నూనె ధర 60 రూ.లు ఉంటే, ఇప్పుడు రూ.71/-అయింది. అదే సన్ ఫ్లవర్ అయితే రూ.68 లు అయింది. కిలో బియ్యం రూ. 1475, 1500 అమ్మడం అనేది జరుగుతోంది. ఈ విధంగా ఆరు మాసాల్లో 20 నుండి 30 శాతం దాకా ధరలు పెరిగి, ప్రజల మీద భారం పడుతోంది. ఆ విధంగా భారం పెరుగుతున్నప్పుడు రైతులకు సంబంధించి పండించిన ధాన్యాలకు ధరలు ఏ మాత్రం అయినా పెంచారా అంటే అది కూడా లేదు. కందులు క్వింటాలుకు రూ. 1550, పెసలు రూ. 1300, పల్లీ రూ. 1350 లు చొప్పున రైతుల నుండి ఖరీదు చేస్తున్నారు. అంటే రైతుల నుండి ఖరీదు చేసే దానికి, ప్రజలకు అమ్మే దానికి మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంది. దాని వల్ల రైతులు దివాళా తీస్తున్నారు. ఇటు ఖరీదు చేసే పేదలు దివాళా తీసే పరిస్థితులు అగుపడుతున్నాయి. దీన్ని సరిచేస్తేనే న్యాయం జరుగుతుంది. లేకపోతే ప్రజలు మాత్రం తీవ్రమైన ఆందోళనలో పడిపోతారు. అదే విధంగా కూరగాయలకు సంబంధించిన విషయానికి వస్తే, పచ్చి మిర్చిని రిటైల్ షాపులో కిలో రూ. 20 లకు అమ్ముతున్నారు. రైతుల నుండి మాత్రం కిలో 8 రూ.లకు కొంటున్నారు. ఈ విధంగా ఏ లెక్క తీసినా, కూరగాయలు కిలో 20, 24, 25 రూ.లు కంటే తక్కువకు ఏదీ లభించడం లేదు. విపరీతంగా ధరలు పెరిగిపోయాయి. దీనితోపాటు, వ్యవసాయానికి సంబంధించిన మందుల ధరలు పెరిగాయి. దానితోపాటు, సిమెంట్, స్టీలు ధరలు పెరిగిపోయాయి. వ్యవసాయానికి సంబంధించిన ఎరువుల ధరలు, విత్తనాలు ధరలు ఈ విధంగా అనేక రకాలుగా ధరలు పెరుగుతున్న పరిస్థితి కొనసాగుతున్నది. దాంతో ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. వీటన్నింటికి కారణాలేమిటి, ఎందుకు పెరుగుతున్నది అంటే ఈ ప్రభుత్వం యొక్క విధానాల వల్లనే ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయి. గతంలో ఎన్‌డిఏ ప్రభుత్వ హయాంలో ఫ్యూచర్ ట్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అంటే మన దేశంలో మన ప్రాంతంలో మన ప్రజల అవసరాలు చూడకుండా కేవలం లాభాల కోసం వాళ్ల అవసరాల కోసం అక్కడ ఎగుమతి చేయడం, ఇక్కడ దిగుమతి చేయడం, ఈ విధంగా ఎగుమతి, దిగుమతుల విధానం వల్ల చాలా తీవ్రమైనటువంటి నష్టం మన ప్రజల మీద పడుతున్న పరిస్థితి ఉంది. అందుకనే ఈ యు.పి.ఏ. ప్రభుత్వం కూడా అటువంటి ఫ్యూచర్ ట్రేడింగ్ విధానాన్ని యథాతథంగా కొనసాగిస్తోంది. ఆ విధానాన్ని రద్దు చేయవలసిన అవసరం ఉంది. దాన్ని రద్దుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని వస్తే తప్ప న్యాయం జరగదు అనేది నాకున్న అభిప్రాయం. అదే విధంగా, అధ్యక్షా, ఇంకొక విషయం ఏమిటంటే, మధ్యదళారీ వ్యవస్థతోపాటు, ఇంకా కొన్ని రకాలైన మోసాలు కూడా జరుగుతున్నాయి. ఉదాహరణకు కల్తీ చేయడం. ఇది చాలా దారుణమైన విషయం. కల్తీ లేని వస్తువే లేదు. చాలా దుర్మార్గంగా ఉంది. ఈ కల్తీ వల్ల అనారోగ్యానికి కూడా గురవుతున్న పరిస్థితి అగుపడుతోంది. తూకం కూడా అంతే. కిలో జోకితే ముప్పావు కిలో, అయిదు కిలోలు జోకితే నాలుగు కిలోలు వచ్చే పరిస్థితి అగుపడుతోంది. కల్తీ నిరోధక శాఖ, తూనికలు, కొలతల శాఖ, అవినీతి నిరోధక శాఖలు ఏమి చేస్తున్నట్లు? అసలు వారికి పని ఏమైనా ఉందా? అసలు వీటి ఆఫీసులు ఎక్కడ

ఉన్నాయి? ఈ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారా, లేరా? వీరి చర్యలేమిటి? ఈ సంస్థలు తమ విధి నిర్వహణలో చాలా దారుణంగా ఉన్నాయి. అందుకని ప్రభుత్వం తక్షణమే ఈ సంస్థలన్నింటిని కదిలించాలి. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకుని వస్తున్నాను. అదే విధంగా రేషన్ కార్డుల ద్వారా ఇస్తున్నది ఏమిటి? బియ్యం, చక్కెర, గ్యాస్ నూనె. అయితే ఇప్పుడు బజారులో అమ్ముతున్న ధరకు, రేషన్ షాపులో అమ్ముతున్న చక్కెర ధరకు తేడా అంతగా లేదు. ఇక రేషన్ షాపుల నుండి తీసుకుని వెళ్లుతున్నది కిరోసిన్, బియ్యం మాత్రమే. నిత్యజీవితావసర వస్తువులు అంటే పంచదార, బియ్యమే కాదు, వాటితోపాటు, పప్పులు, చింతపండు వంటి ముఖ్యమైన వస్తువులు చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా ధరల్ని రెండు నెలలకు ఒకసారి రెవ్యూ చేసి గ్రామాల్లో, పట్టణాల్లో మద్ధతు ధర ప్రకటించడంతోపాటు, రిటైల్ ధరల్ని కూడా మనం ప్రకటిస్తే బాగుటుంది. ఇప్పుడు ఎట్లా అయితే కోడిగుడ్ల ధర, మాంసం ధర, బంగారం ధరలు రోజూ పేపర్లో ప్రకటిస్తున్నామో అలాగే కూరగాయల ధరలు కూడా ప్రకటించాలి. అలాగే పప్పులు, బియ్యం ధరలు ప్రకటించాలి. ఈ విషయాన్ని కూడా పరిశీలించవలసి ఉంది. ఈ పద్ధతిలో పెట్టకపోతే, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు అమ్ముకుంటున్నారు. ధరలకు ఒక నియంత్రణ లేకపోతే వినియోగదార్లకు చాలా నష్టం జరుగుతుంది. అదే విధంగా ఫుడ్ కమిటీలున్నాయి. వాటిని వేసిన పద్ధతి బాగానే ఉంది. జిల్లా నుండి గ్రామం దాకా ఫుడ్ కమిటీలు వేశారు. కాని ఆచరణ ఏది? అజమాయిషీ ఏది? ఎవరు సమీక్ష చేస్తున్నారు? అందుకే అధికారులు సక్రమంగా సమీక్ష చేసి, తగిన విధమైన చర్యలు తీసుకునే దగ్గర నష్టం జరుగుతోంది. కాబట్టి ఈ సమస్యను అధిగమించే విధంగా చర్యలు తీసుకోవాలని నేను ఈ సందర్భంగా సూచిస్తున్నాను.

అధ్యక్షా, పెరుగుతున్న ధరలు హాస్టళ్లో ఉండే విద్యార్థుల మీద కూడా భారం పడుతున్నది. కాబట్టి పెరిగిన ధరల మేరకు ఉపకార వేతనాలను పెంచవలసిన అవసరం ఉంది. అదే విధంగా గులాబీ రంగు కార్డులు ఉన్న వారికి ఏమీ అందించడం లేదు. పేదలకు కావలసిన ముఖ్యమైన వస్తువులను అందించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఫ్యూచర్ ట్రేడింగ్ విధానం నుండి ఆహారధాన్యాలను తొలగించాలి. మార్కెఫెడ్ ద్వారా ప్రభుత్వం తగిన జోక్యం చేసుకోవాలని కూడా ఈ సందర్భంగా కోరుతున్నాను. ప్రభుత్వ విధానాల్లో మార్పు వస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. అదే విధంగా యంత్రాంగం తగు విధంగా కదలాలి. దళారీలకు అనుకూలంగా కాకుండా, అటు రైతాంగానికి, ఇటు ఖరీదు చేస్తున్నటువంటి పేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. కఠినంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకుని వస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, సాక్ష్యాత్తూ ఈ దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఎన్నికైన తర్వాత, వారి భార్యను విలేఖరులు మీ భర్త నుండి ముఖ్యంగా ఏమి ఆశిస్తున్నారు అని అడిగితే, గ్యాస్ సిలిండర్ ధర పెరగకుండా ఉంటే చాలు అన్నారు. కాబట్టి ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితి ఎలా ఉందంటే, మనం ఇక్కడ ఎంత మాట్లాడుకున్నా, జలయజ్ఞం గురించి మాట్లాడుకున్నా, ఇంటికి వెళ్లిన తర్వాత ఉల్లిపాయ ధరలు, కందిపప్పు ధరలు వినవలసి వస్తోంది. ఆ విధంగా ఈనాడు మార్కెట్లో ప్రతి వస్తువు యొక్క ధరలు గుబ గుబ పుట్టిస్తున్నాయి. నిన్న, మొన్న పేపర్లో చూసి tempt అయ్యాను. నాగేశ్వర్‌గారు స్కూటర్ మీద వెళ్లి రైతుల నుండి కూరగాయలు కొని, సగం ధరలకే విక్రయించారు. నేను కూడా వెళ్లి లైన్‌లో నిలబడి కూరగాయలు కొందామనుకున్నాను. ఎం.ఎల్.ఏ.లు, ఎమ్.ఎల్.సి.లు మార్కెట్‌కు పోయి ఏమి జరుగుతున్నదో చూడవలసిన పరిస్థితి ఎందుకు వస్తున్నది? మంత్రులు కూడా పోయి స్వయంగా హాస్పిటల్స్ శుభ్రం చేసిన

పరిస్థితి కూడా చూశాం. నిజమే అవి అవసరమే. ఇన్‌స్పెక్షన్స్ అవసరమే. మార్కెటింగ్ శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రులు స్వయంగా యార్డులకు పోయి ఎంతకు అమ్ముతున్నారో తెలుసుకోవడానికి పాపం శ్రమపడుతున్నారు. What is happening to the distribution system? What is happening to the administrative system? అసలు అధికారులు ఏమి చేస్తున్నారు? వ్యవస్థ ఎక్కడకు పోతున్నది? ఈ పనులు ఎవరుచేయాలి? ఎవరు చేస్తున్నారు?

(నువ్వు కూడా అధికారే కదా అని ఒక గౌ.సభ్యులు అన్నారు)
(సభలో నవ్వులు )

I am questioning the very system. ఆ సిస్టమ్‌ను మనం కంట్రోలు చేసే పరిస్థితిలో ఉంటే ఇటువంటి పరిణామాలు జరగవు. నిన్న గాక మొన్న నల్గొండ జెడ్‌పి సమావేశంలో పాపం రైతులు బత్తాయిలు తీసుకుని వచ్చి చూపించారు. అమ్మపోతే అడవిలాగా ఉంది, కొనబోతే కొరవిలాగా ఉంది పరిస్థితి. ఏమి జరుగుతున్నది? మధ్యలో తేడా ఎక్కడ వస్తున్నది? మార్కెట్‌లో అత్యధిక ధరలకు వినియోగదారుడు కొంటుంటే, మరో పక్క రైతు తన పంటను పారబోసుకోవలసి వస్తోంది. మనం కొనబోతే విపరీతమైన ధర పలుకుతోంది. ఆ రేటును కనుక ప్రపోర్షనేటుగా తీసుకుంటే, ఈనాడు బత్తాయి రైతుకు పది వేల రూ.ల వరకు గిట్టుబాటు ధర లారీలోడ్‌కి చెల్లించవలసి ఉంటుంది. మరి మధ్యలో ఏమి జరుగుతోంది? ఈ సిస్టమ్‌లో ఉన్న లోపం ఏమిటి? దళారీలు దోచుకునే విధంగా మనం ఎందుకు అవకాశం ఇస్తున్నాము? ఎందుకు మనం ఆ బ్లేమ్ భరించాలి? ప్రొడ్యూస్ చేసేవాడు సంతోషంగా లేడు, ఇటు వినియోగదారుడు సంతోషంగా లేడు. మనం సంతోషంగా లేము. ఊరికే మీరు, మనం ఇక్కడ కూర్చొని ఉపన్యాసాలు ఇచ్చుకున్నంత మాత్రాన ప్రయోజనం ఉండదు. ఇందాకే పువ్వాడ నాగేశ్వరరావుగారు అన్నట్లుగా, నాలుగు సంవత్సరాల నుండి వర్షాలు కంటిన్యూగా పడుతున్నాయి. కరవు లేదు. జలాశయాలన్నీ నిండుగా ఉన్నాయి. అయినా కూడా కరవు పరిస్థితులు ఉన్నట్లుగా రేట్లు చూస్తే భయంకరంగా కనపిస్తున్నాయి.

( అంతరాయం)

పెరిగిన ధరలు సంపన్న వర్గాల్ని ఎఫెక్ట్ చేయవు. ధరల పెరుగుదల వల్ల వారిలో మార్పు ఉండదు. అయితే సామాన్యుల జీవితాలు మాత్రం తీవ్రంగా దెబ్బతింటాయి. పేయింగ్ కెపాసిటీ పెరిగిన వారి శాతం ఒక శాతం కూడా ఉండదు. మీరన్నట్లుగా సంపన్న వర్గాలకు దాని ఎఫెక్ట్ ఉండదండీ ! ధరలు పెరుగుదల వల్ల క్రింది స్థాయిలోని వారు ఎఫెక్ట్ అవుతారు. ఇందాక వెంకట్రావుగారు చెప్పినట్లు, దాడి వీరభద్రరావుగారు చెప్పినట్లు ధరలు నియంత్రించకపోతే చిన్న చిన్న సమస్యలే పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉంటుంది. చిన్న చిన్న సమస్యల్ని ప్రభుత్వం సక్రమంగా tackle చేయగల్గితే సీరియస్ ఇష్యూస్ కావు. గతంలో ఉల్లి ధరలే కేంద్రంలోని ప్రభుత్వాన్ని కూల్చేసిన సంఘటనలు ఉన్నాయి. అటువంటి పరిస్థితి మీకు కూడా రాబోతున్నది. కాబట్టి చిన్న చిన్న సమస్యలే ముఖ్యం. కాబట్టి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈనాడు మార్కెటింగ్ మరియు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పూర్తిగా కొలాప్స్ అయిపోయింది. మీరు నెలకొల్పిన రైతుబజార్లు నిర్వీర్యం అయిపోయాయి. ఇంతకు ముందు వారు చెప్పినట్లుగా, రిలయన్స్ ఫ్రెష్ వంటి బహుళ జాతి సంస్థలు కూడా ఈనాడు చిన్న చిన్న షాపులు పెట్టుకుని కూరగాయలు అమ్ముతుంటే, మరి రైతులు ఏం కావాలి?

వారిని ఏ రకంగా రక్షిస్తారనేది ప్రధానమైన ప్రశ్న. చింతపండును సేకరించడంలో జి.సి.సి. ఫెయిల్ అయింది. కందులు, మినుములు, పెసలు, ఇటువంటి వాటిని సేకరించడంలో మార్క్‌ఫెడ్ చేతులెత్తేసింది. సిమెంట్ రేట్లు పెరుగుతున్నాయి. ఇట్లాప్రతీదీ పెరుగుతూనే పోతున్నాయి. ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏమి చేసారు ? దాని గురించి ఆలోచించాలి.

ఎందుకంటే ఈ విధానాల వల్ల, నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా ఎక్కువగా ఇబ్బందులు పడేది సామాన్య మానవుడే. మీ పెర్ఫార్మెన్స్‌ను మా పెర్మార్మెన్స్‌ను అల్టిమేట్‌గా జడ్జ్ చేసేది ఒక కామన్ మ్యాన్. ఆ కామన్ మ్యాన్‌కు ఏ విధమైన ఫెసిలిటీస్‌ను ఇవ్వబోతున్నాము? ఉన్న ఫెసిలిటీస్ నుంచి ఏ రకమైన ప్రొడక్షన్ ఇవ్వబోతున్నాము ? ఇంతకు ముందు అన్నారు, 102 కేంద్రాలలోనూ ధరల స్థితిగతులను తెలుసుకుంటామని. 10000 టన్నుల కందులు కొని ప్రజలకు విక్రయించమని ముఖ్యమంత్రి గారే అధికారులకు చెప్పారు. అటువంటి పరిస్థితి ఎందుకు వచ్చింది ? ముందుగానే అటువంటి ప్రమాదాలు రాకుండా చర్యలు తీసుకోలేరా ?

రు.500 కోట్లతో ధరల స్థిరీకరణకు ఒక నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఏమైంది అది ? ఆ విధంగా ఏర్పాటు చేసారా లేదా ? స్థిరీకరణ నిధి వాగ్దానం అనేది మీరు అమలు చేస్తారా లేదా ? దానిని ఇప్పటికైనా పూర్తి చేస్తారా లేదా ? నేను అనేది నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం ఈ సిస్టమ్‌లోనే లోపం వుంది. మార్కెట్‌లో ధరల నియంత్రణకు సరియైన వ్యవస్థ లేదు, ఒక సిస్టమ్ లేదు. ఉన్న కొద్దిపాటి వ్యవస్థ కూడా ఫెయిల్ అయింది. దానికి గాను ఒక శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయండి. తాత్కాలిక చర్యలను మానుకోండి. ఫైర్ ఫైటింగ్ చర్యలను మానుకోండి. ఎప్పుడు ధరలు పెరిగితే అప్పుడే ఫైర్ ఫైటింగ్ చేస్తామనే పద్ధతిని మానుకోకపోతే ప్రజలు హర్షించరు. అటువంటి విధానాలకు స్వస్తి చెప్పి, శాశ్వతంగా ధరల నియంత్రణకు ఒక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించండి. దాని అమలుకు అధికారులు కృషి చేసేలా చూడండి. దయచేసి సామాన్యుడిని ఈ పరిస్థితి నుంచి రక్షించాలని కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, పెరుగుతున్న నిత్యావసరాలతో సామాన్యుడికి నిజంగా జీవించడం కష్టమైపోతోంది. ముఖ్యంగా టొమాటో, ఉల్లిగడ్డ, మంచి నూనె వంటి వస్తుల రేట్లు పెరిగినపుడు వాటి ప్రభావం సామాన్య మానవులపై ఖచ్చితంగా వుంటుంది. వారు తల్లడిల్లిపోతున్నారు. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు పెరిగిన నిత్యావసరాల ధరలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రులకు సూచనలు ఇచ్చిన విషయం పేపర్లలో చూసాము.

ఏది ఏమైనా కోట్లాది మంది ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ధరల పెరుగుదల వల్ల వారు చాలా ఎఫెక్ట్ అవుతున్నారు. ఒక కూలీ కూలికి వెళితే వచ్చిన డబ్బులతో వంట చేసుకోడానికి కావలసిన వస్తువులు రావడం లేదు. ఆ రకంగా రైతు బాధ పడుతున్నాడు. రైతు తాను ఎరువులు తీసుకొచ్చి, కూలీలను తీసుకొచ్చి, పెట్టుబడి పెట్టి పండించిన పంటకు సరియైన ధర రాక చాలా బాధ పడుతున్నాడు. వినియోగదారుడు బాధ

పడుతున్నాడు, రైతు బాధ పడుతున్నాడు, కూలీ బాధ పడుతున్నాడు. మధ్యలో దళారీ ఎంత లాభం కొట్టేస్తున్నాడనేది మంత్రులకూ తెలుసు, అధికారులకూ తెలుసు. ఇది నగ్న సత్యం.

అయినప్పటికీ ఈ వ్యవస్థ కొనసాగుతూనే వుంది, కొత్త కొత్త దళారులు వస్తూనే వున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల మనం పెరుగుతున్న ధరలను అరికట్టలేము. ధరలు ఎప్పుడూ పెరుగుతూనే వుంటాయి. ఇది కంటిన్యువస్ ప్రాసెస్. ధరల పెరుగుదలను ఆపడం ఎవరి వల్లా కాదు. ధరలు మరీ ఎక్కువగా పెరగకుండా నియంత్రణ చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తే బాగుంటుంది. ఒక ప్రభుత్వ ఉద్యోగి డి.ఎ. రాకపోతే గిలగిలలాడుతాడు. అటువంటిది కూలీలకు డి.ఎ.లు రావు. రెక్కల కష్టం మీద ఆధారపడతారు. ఆ కష్టంతో మార్కెట్‌లో సామాన్లు కొనుక్కోవాలంటే ధరలు పెరిగిపోతున్నాయి.

కనీసం బ్రతకడానికి అవసరమైన టొమాటో, ఉల్లిగడ్డ కూడా కొనుక్కోలేని పరిస్థితులలో వున్నాడు. పెరిగిన ధరల ఎఫెక్ట్ ప్రభుత్వం మీద పడుతుంది. ఎ.బి. వాజ్‌పాయ్ గారు ఏ విధంగా చమత్కరించారో తెలియదు కాని నిజంగానే ఆయన ప్రభుత్వం పడిపోయింది. రాజశేఖర రెడ్డి గారు బాగా కష్టపడుతున్నారు, చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అటువంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు వచ్చే అవకాశం వుంది. నేను రాజకీయం మాట్లాడడం లేదు, నాకు రాజకీయం మాట్లాడడం రాదు.

ఇక్కడ తెలుగుదేశం, కాంగ్రెస్ అనే పరిస్థితి కాదు. ఇక్కడ సామాన్య ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో తెలుసుకోవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రి గారు, అగ్రికల్చర్ మినిస్టర్ గారూ ఇక్కడ వున్నారు. పండించిన కూరగాయలను నేరుగా పొలం నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి, దానిని ప్రజలకు అందించే అవకాశం వుంటుందా అనేది ఆలోచించాలి. ఇందుకు టోటల్‌గా మనకున్న యంత్రాంగాన్ని ఉపయోగించుకుని, దళారీ వ్యవస్థను నిర్మూలించుకో గలిగితే ధరలను తగ్గించుకోడానికి అవకాశం వుంటుంది.

ఆ పద్ధతిలో ప్రభుత్వం కనుక ప్రయత్నం చేస్తే సామాన్య ప్రజలు సంతోషంగా జీవించడానికి అవకాశం వుంటుంది. ఎక్కడైతే సామాన్య ప్రజలు సంతోషంగా జీవిస్తారో, ఆ ప్రభుత్వం నాలుగు కాలాలపాటు మనడానికి అవకాశం వుంటుంది. అగ్రికల్చర్ మినిస్టర్ గారి దృష్టికి, సివిల్ సప్లయ్స్ మినిస్టర్ గారి దృష్టికీ నేను తీసుకువచ్చేది ఏమిటంటే, ధరలను తగ్గించడానికి ప్రయత్నించాలి. ప్రజలు ఎంతో నమ్మకంతో ఈ ప్రభుత్వానికి పట్టం కట్టారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతో నమ్మకంతో ఈ ప్రభుత్వానికి పట్టం కట్టారు. కాబట్టి ప్రభుత్వం సరియైన పద్ధతులలో ధరల పెరుగుదలను నియంత్రించి ప్రజల సుఖజీవనానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. కె.నాగేశ్వర్ : అధ్యక్షా, ధరల పెరుగుదల పైన చాలా మందికి కొన్ని అపోహలు వుంటాయి. ఒకటి, అది సీజనల్ వేరియేషన్ అని. అది కొంత వరకూ నిజమే కాని, పూర్తిగా కాదు. రెండోది, ఇన్‌కమ్ కెపాసిటీ పెరిగిందని ఇంతకు ముందు సభ్యులు కూడా చెప్పారు. అది కూడా పాక్షిక సత్యమే. 61వ శాంపుల్ సర్వే ఇచ్చిన తాజా అంచనాల ప్రకారం, భారత దేశంలో వేతన ఉపాధి తగ్గింది, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ పెరిగింది.

అందువల్ల ధరల పెరుగుదల ప్రజల పైన విపరీతమైన భారం వుంటుంది అనడంలో ఎటువంటి డిస్‌ప్యూట్ లేదు. దీనిని తగ్గించడానికి 5 స్థాయిలలో నిర్దుష్టమైన చర్యలను ప్రభుత్వం చేపట్టాలి. ఇంతకు ముందు మిత్రులు దిలీప్ గారు చెప్పారు, ఫైర్ ఫైటింగ్ ఎక్సర్‌సైజెస్ వలన ఉపయోగం లేదని. అందువల్ల ఈ

శాసన మండలి సభ్యులతో ఎటువంటి సభా సంఘమూ లేదు. కాబట్టి శాసన మండలి సభ్యులతో ధరల పెరుగుదలపైన ఒక సంఘాన్ని నియమించి పబ్లిక్ హియరింగ్ చేపడితే ధరలను ఎట్లా తగ్గించాలని అడిగితే ప్రజలే చెబుతారు. ఇదేమీ బ్రహ్మ విద్య కాదు.

ప్రొడక్షన్, ప్రొక్యూర్‌మెంట్, స్టోరేజ్, ట్రాన్స్‌పోర్ట్, డిస్ట్రిబ్యూషన్ – ఈ 5 స్థాయిలలో విధానాలు సమగ్రంగా మారితే తప్ప, ధరలను తగ్గించడం చాలా అసాధ్యమైన విషయం. ఇందాక పాలడుగు వెంకట్రావు గారు ఒక ఆందోళనను వ్యక్తం చేసారు. రైతులకు ధరలు రావడం లేదని. ఇంకా చాలా మంది సభ్యులు చెప్పారు. మధ్య దళారీలు ఏ విధంగా వున్నారో అందరికీ తెలుసు. ఇబ్రహీంపట్నం సమీపంలో గుణగల్, ఇతర చుట్టుప్రక్కల గ్రామాల నుంచి స్వయంగా నేను ఉదయం 6 గంటలకు కూరగాయలు కొనుగోలు చేసి ఇందిరా పార్కు దగ్గర అమ్మాను. మేము ఏమీ నష్టానికి అమ్మలేదు. కూరగాయలను కొని, దానిపైన రవాణా ఛార్జీలను వేసుకుని, 20 శాతం లాభం వేసుకుని, మార్కెట్ ధరల కంటే సగం ధరలకు అమ్మాను.

నేను ఒక్కడినే ఆ విధంగా చేయగలిగినపుడు, ఇంత విస్తృతమైన యంత్రాంగాన్ని కలిగిన ప్రభుత్వం ఎందుకు చేయలేదు? అందువల్ల అందరూ చెప్పి మధ్య దళారీల వ్యవస్థను తక్షణమే నిర్మూలించడానికి ఏమి చేయాలి ? చింతపండు సేకరించిన గిరిజనుడికి కిలోకు రు.2.50 ఇస్తారు. కొంచం లెక్కలు అటూ ఇటూ వుండవచ్చు. 3 కె.జి.ల చింత పండు సేకరిస్తే, మనం వాడుకునేది ఒక కిలో అవుతంది. ఇంకా ప్రాసెసింగ్ ఛార్జీలు అవీ వేసుకుంటే మొత్తం రు.12 కంటే ఒక కిలోకు రాదు. అటువంటిది ఈనాడు మార్కెట్‌లో కిలో చింతపండు రు.60, రు.70 వుంది.

చాలా గ్లేరింగ్‌గా కనపడుతున్న మధ్య దళారీల వ్యవస్థను నాశనం చేస్తే తప్ప ఇది సాధ్యం కాదు. ఇందుకు రైతు బజార్లను పునరుజ్జీవింప చేయాలి. వాటిని నిజమైన రైతు బజార్లుగా పని చేయించాలి, మొబైల్ రైతు బజార్లుగా పని చేయించడం, ప్రతి శాసన సభా నియోజకవర్గంలో రైతు బజార్లను ఏర్పాటు చేసి, ఆ రైతు బజార్ల పైన పర్యవేక్షణ ఏర్పాటు చేసి, ఆ రైతు బజార్ల పైన అఖిల పక్షం పర్యవేక్షణ సంఘాన్ని పెట్టి ఆ సంఘానికి శాసన సభ్యులను బాధ్యులుగా చేస్తే, ఆ శాసన సభ్యుడు భయపడైనా రోజూ పర్యవేక్షిస్తాడు. ఆ విధమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లానే హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం లాంటి మహా నగరాలు వున్నాయి. ఇక్కడ కూరగాయలకు విస్తృతమైన కన్‌జంప్షన్ వుంది. కాని చుట్టుప్రక్కల ప్రొడక్షన్ లేదు. హైదరాబాదులో రియల్ ఎస్టేట్ పెరిగి, రంగారెడ్డి జిల్లాలో కూరగాయల పెంపకం పూర్తిగా తగ్గిపోయింది.

అందువల్ల ప్రభుత్వం స్పెషల్ ఎకనామిక్ జోన్స్‌లాగ, స్పెషల్ హార్టీకల్చర్ జోన్స్‌ను ఏర్పాటు చేసి, హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం వంటి మహా నగరాలలో స్పెషల్ హార్టీకల్చర్ జోన్స్‌ను ఐడెంటిఫై చేసి, ఒక ప్రత్యేకమైన ఇన్‌సెంటివ్ ప్యాకేజ్‌ను ఇచ్చి, కూరగాయల వంటి కమొడిటీస్‌ను పెంచడానికి ఒక వ్యూహాన్ని రచించాలి. ఇంతకు ముందు ప్రణాళికా సంఘం చెప్పింది, అర్బన్ అగ్రికల్చర్ అనే కాన్‌సెప్ట్‌ను తీసుకొచ్చింది.

మ. 1.20

పట్టణ ప్రాంతాల్లో ఉన్న పబ్లిక్ ప్లేసెస్‌లో, ప్రభుత్వ స్థలాలను వేలం వేయకుండా ప్రత్యేకంగా కూరగాయలు పండించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయవచ్చు. ఇటువంటి వినూత్నమైనటువంటి అయిడియాలను ఆలోచించకుండా, సప్లై పెంచకుండా డిమాండ్ పెరుగుతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ ధరలను తగ్గించడం సాధ్యం కాదు. మధ్యదళారి వ్యవస్థతోబాటు, డిమాండ్‌ని కరెక్ట్‌గా అంచనా వేస్తే, దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా, సప్లై మెరుగుపరిచే వ్యవస్థను ఈరోజు ఏర్పాటు చేయాలి. మూడవది, ఈ రోజు దళారీలు ఈస్థాయిలోనే లేరు. ఇంతకు ముందు సీతారాములుగారు కూడా ప్రస్తావించారు. ఫ్యూచర్ ట్రేడింగ్, ఫార్వర్డ్ ట్రేడింగ్ ద్వారా బహుళజాతి సంస్థలు ఈ స్పెక్యులేషన్ వ్యాపారంలోకి ప్రవేశించాయి. బంగాళా దుంపలు, ఉల్లిగడ్డలను కూడా ఈ ఫూచర్ ట్రేడింగ్‌లో చేస్తామని చెప్పారు. 2003-04వ సంవత్సరంలో భారతదేశంలోని నేషనల్ కమాడిటీస్ ఎక్స్ఛేంజ్ ద్వారా ఫ్యూచర్ ట్రేడింగ్ 1.29 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది. అది 2004-05వ సంవత్సరానికి 5.7 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. 2005-06వ సంవత్సరంలో 21.43 లక్షల కోట్ల రూపాయల ఫ్యూచర్ ట్రేడింగ్ ఈ ఎసెన్షియల్ కమాడిటీస్‌లో జరుగుతోంది. ప్రభుత్వం దీన్ని అరికట్టకపోతే, రాబోయే కాలంలో అది భయంకరమైన ప్రభావం చూపబోతోంది. ఫ్యూచర్ ట్రేడింగ్ గురించి మనందరికి తెలిసిందే. డిసెంబరులో మినుములు, వడ్లు, గోధుమల ధర ఎట్లా ఉందో ఇప్పుడు అంత ఉండదు. వంద రూపాయలు అప్పుడు ఉంటే, ఇప్పుడు 150 రూపాయలు ఉంటుంది. 150 రూపాయల పెరుగుదల సైంటిఫిక్‌గా ఉంటే ఇబ్బంది ఉండదు. పెరగకపోతే పెద్దఎత్తున హోర్డింగ్ చేసి కృత్రిమంగా ధర పెరిగితే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజు సెన్సెక్స్ కూడా ఎసెన్షియల్ కమాడిటీస్ వ్యాపారంలో ప్రధానభాగంగా మారింది. ఇది నేను చేస్తున్న విమర్శ కాదు. డిసెంబరు 6న ఎకనమిక్ టైమ్స్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫార్వర్డ్ కాంట్రాక్ట్స్ ఛైర్మన్ సుందరేశన్ చెప్పారు. మీరు ఎప్పుడైతే ఎసెన్షియల్ కమాడిటీస్‌లో ఫ్యూచర్ ట్రేడింగ్‌ని ఆక్సెప్ట్‌చేశారో, ఎసెన్షియల్ కమాడిటీస్‌ని ఒక అసెట్‌గా గుర్తిస్తారో, సహజంగా ఇన్‌వెస్ట్ చేసేవాడు నార్మల్‌గా ఆలోచిస్తాడు కనుక, ఇటు ఈక్విటీ రియల్ ఎస్టేట్‌లాగా పెరిగిపోతుందని చెప్పారు. అందువల్ల శాసన మండలి ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. ఈ ఫ్యూచర్ ట్రేడింగ్‌లో ఫార్వర్డ్ ట్రేడింగ్‌లో ఎసెన్షియల్ కమాడిటీస్‌ని ఎట్టి పరిస్థితులోనూ ఆమోదించవద్దు. ఇది మనం చెప్పింది కాదు. మే 18వ తేదీన చిదంబరం గారు పార్లమెంట్‌లో చేసిన ప్రసంగంలో చెప్పారు. I am not personally convinced that the future trading would help the farmers. అందువల్ల దీనిపైన మనం శాసనమండలిలో తీర్మానం చేయాలి ప్రొక్యూర్‌మెంట్ విషయమై ఇంతకు ముందు కొంత మంది పెద్దలు చెప్పారు. ప్రభుత్వం నిర్దిష్టంగా మార్క్‌ఫెడ్ ద్వారా ఇతరత్రా ఏ రకంగా ప్రొక్యూర్ చేస్తుందో వివరాలు చెప్పాలి. ఈ రోజు దేశ వ్యాప్తంగా వివరాలు ఉన్నాయి. 2000-01వ సంవత్సరంలో గోధుమల ఉత్పత్తి ఈ దేశంలో 6968 లక్షల టన్నులు ఉంది. ఆ రోజు ప్రొక్యూర్‌మెంట్ 206.30లక్షల టన్నులు. 2005-06వ సంవత్సరంలో ప్రొడక్షన్ దాదాపు అంతే ఉంది. కానీ, ప్రొక్యూర్‌మెంట్ 91 లక్షల టన్నులకు పడిపోయింది. రాష్ట్రంలో కూడా వివిధ ఉత్పత్తుల విషయంలో ప్రభుత్వం ఏమి ప్రొక్యూర్‌చేసిందన్నది సభకి స్పష్టంగా చెప్పాలి. ప్రొక్యూర్‌మెంట్ లేకుండా డిస్ట్రిబ్యూషన్ అనేది ఉండడమన్నది అసాధ్యం. రేషన్ కార్డులు అందిస్తున్నారు. రేషన్ పంచకుండా రేషన్ కార్డులు పంచితే లాభం లేదు. రేషన్ పెంచాలంటే, ప్రొక్యూర్‌మెంట్ పెరగాలి. ప్రొక్యూర్‌మెంట్ పెరిగిందా, దాని వివరాల్లోకి వెళ్లి మేము విమర్శించడం లేదు. ప్రొక్యూర్‌మెంట్ ఎలా చేశారో మీరు సభకు వివరించండి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ని యూనివర్సలైజేషన్ చేసి, దాన్ని సార్వత్రికం చేసి, పిడిఎస్. ద్వారా సప్లై చేసే వాటి సంఖ్యను పెంచాలి. ఇది నా

రికమండేషన్ కాదు. ప్లానింగ్‌కమీషన్ 2005-06 సంవత్సర ఆన్యువల్ ప్లాన్‌లో చెప్పింది. The most significant instrument to moderate the open market prices is the Public Distribution System అని చెప్పింది. ప్రణాళికా సంఘం నివేదికలో చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకొని, రాష్ట్రంలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ప్రకారం యూనివర్శలైజేషన్ చేయడానికి కొత్త రకమైన ఐటమ్స్‌ని ఎప్పటికప్పుడు చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోందని అడుగుతున్నాను. అడపాదడపా ధరలు పెరిగితే మనం రియాక్ట్ అవుతున్నాము. ఉదాహరణకు మొబైల్ సూపర్‌మార్కెట్స్ పెడుతున్నాము. ఇవన్నీ లాంగ్‌టర్మ్ మెజర్స్‌కావు. లాంగ్‌టర్మ్ మెజర్స్ లేకుండా ధరల నియంత్రణ సాధ్యం కాదు. అందువల్ల ప్రొడక్షన్ ఇన్‌సెన్‌టీవ్ ప్యాకేజీ ఉండాలి. ఈ రోజు మనం స్పెషల్ ఎకనామిక్ జోన్‌లలో పరిశ్రమలు పెట్టిన వారికి వేల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్నాము. దాన్ని నేను తప్పు పట్టడం లేదు. ఆ సబ్జక్ట్ వచ్చినప్పుడు మాట్లాడతాను. పరిశ్రమలు పెడుతున్నామంటే ల్యాండ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇస్తున్నాము. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కి అది అవసరమన్నప్పుడు, దేశ ప్రజలకు పౌష్టికాహారం అవసరం ఉన్నప్పుడు వెజిటబుల్ ప్రొడక్షన్‌కి కూడా, ఈ రైతులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏరకమైన ప్యాకేజీ ఇస్తుంది. రాబోయె కాలంలో ఏమి ఇవ్వబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను. యు.పి. రాష్ట్రం నుండి టమాటాలు బాక్స్‌ల్లో వస్తున్నాయి. మదనపల్లి నుండి వస్తాయి. రెండు నెలల క్రితం, టమాటా కిలో 50 పైసలు, 60 పైసలకు అమ్మారు. ఈ రోజు అది కిలో రూ.30లుగా ఉంది. ఈ ధరలను నియంత్రించలేమా. ఎంతో అధునాతనమైన టెక్నాలజీ ఉంది. పంటలు విస్తారంగా పెంచడానికి అవకాశం ఉంది. తక్షణమే కోల్డ్ స్టోరేజీలను డిమాండ్ ఉన్న చోట్ల ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరించ వచ్చు. జిల్లాకి ఒక కోల్డ్ స్టోరేజీ పెడతామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మంచి ఆలోచన. ప్రధానంగా డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీలు పెట్టి, మార్కెట్‌లో అవసరం ఉన్నప్పుడు రిలీజ్ చేస్తే బాగుంటుంది. అలాగే ఎక్స్‌పోర్ట్స్ ఇంపోర్టులపైన కూడా ఆలోచించాలి. షుగర్ ఎక్స్‌పోర్టులపై ఆంక్షలను ఎత్తి వేశారు. రెండు మూడు నెలల్లో షుగర్ ధరలు విపరీతంగా పెరుగుతాయి. యూరోపియన్ మార్కెట్‌లో పాల డిమాండ్ పెరిగింది. ఆస్ట్రేలియా నుండి సరఫరా ఆగిపోవడం ద్వారా పాల ఉత్పత్తి ఎగుమతులు పెరిగిపోయాయి. అందువల్ల ప్రభుత్వం ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ విస్తరించి, దానిని మరింత స్ట్రెంథెన్ చేసి, పాలు, నిత్యవసర వస్తువుల ఎక్స్‌పోర్టుల్లో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే, దేశీయ కన్స్యూమర్‌పై భారం వేసి, విదేశీ కన్జ్యూమర్‌కి చాలా చౌకగా మనం ఎక్స్‌పోర్టు చేసిన వారమౌతాము. ఎక్స్‌పోర్టు, ఇంపోర్టు ప్లానింగ్‌ని ప్రభుత్వం చాలా నిర్దిష్టంగా ప్రకటించాలి. ఇవి చేయకుండా ధరలను తగ్గించలేము. అందువల్ల నిర్దిష్టంగా ప్రొడక్షన్‌లోనూ, ట్రాన్స్‌పోర్టులోనూ, స్టోరేజీలోను, ప్రొక్యూర్‌మెంట్ లోనూ, డిస్ట్రిబ్యూషన్‌లోనూ ఈ ఐదింటిలో నిర్దిష్టమైన కార్యాచరణ ప్రభుత్వం ప్రకటించాలి. దీనిపైన నిపుణుల సంఘాన్ని నియమించండి. శాసనమండలి సభ్యులతో హౌజ్ కమిటిని వేయండి. నిర్దిష్టంగా షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ మెజర్స్‌ని రెస్టోర్ చేయండి. యింప్లిమెంటేషన్ చేయడానికి యాక్షన్ ప్లాన్ ప్రకటించండి. దానిపై మనం సమీక్ష చేద్దాం. దీంట్లో రాజకీయాలకు ఆస్కారం లేదు. ఈ రకమైన చర్యలు తీసుకోవడం ప్రభుత్వం యొక్క తొలి బాధ్యత కావాలి. చివరగా, తమిళనాడులోని శివగంగ పార్లమెంట్ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుడు 1998 ఈ విధంగా అన్నారు. 'కాస్తంత హృదయం ఏ ప్రభుత్వానికైనా ఉంటే, ధరల నియంత్రణ అనేది, ఆ ప్రభుత్వం యొక్క మొట్ట మొదటి బాధ్యత కావాలి. కడుపులో చెయ్యిపెట్టుకొని ప్రజలు ఓటు వేస్తారు, ప్రభుత్వాలకు హెచ్చరిక ఇది ' అన్నారు. ఆ సభ్యుడెవరో సామాన్యుడైతే నేను ప్రస్తావించేవాణ్ణి కాదు. ఆయన ప్రస్తుత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం గారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, అధికార పార్టీకి ఆర్థిక సాత్వికుడు. ఆయన మాటలనైనా వెంటనే పట్టించుకొని డీటేల్డ్ యాక్షన్ ప్లాన్ పెట్టుకోవాలని కోరుతున్నాను.

•[*] శ్రీ కె.ఆర్. ఆమోస్:- అధ్యక్షా, ఎసెన్షియల్ కమాడిటీస్ గురించిన చర్చలో బాగంగా కూరగాయలు, పండ్లు, పప్పుదినుసులు వీటన్నిటినీ ఆధారంగా చేసుకొని, ఎసెన్షియల్ కమాడిటీస్ క్రింద నోటిఫై చేస్తున్నారు. మా మిత్రులు మాట్లాడినట్లు, ఒక హౌజ్ కమిటిని కాన్స్టిట్యూట్ చేసి, ఏ ఏ ఐటమ్స్ ఎసెన్షియల్ కమాడిటీస్ క్రింద రావాలో వాటిని చర్చించి, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటే బాగుంటుందని నేను కూడ చెపుతున్నాను. ఫార్వర్డ్ ట్రేడింగ్ గురించి కూడా సభ్యులు చెప్పారు. పట్టణాల్లో మాల్స్, సూపర్ మార్కెట్స్ వచ్చిన తరువాత ముఖ్యంగా ఎసెన్షియల్ కమాడిటీస్ని హోర్డింగ్ చేసుకొని, సామాన్య మానవుడికి అందుబాటులోకి లేకుండా చేస్తున్నారు. విజిలెన్స్ వ్యవస్థను పటిష్టపరచి, అటువంటి హోర్డింగ్ని అడ్డుకోకపోతే మార్కెట్లో పప్పుధాన్యాలు బీద ప్రజలకు ఉపయోగించుకొనే అవకాశం లేకుండా పోతుంది. సూపర్ మార్కెట్లో ఎంతైనా వెచ్చించి కొనుక్కోడానికి ధనికులు సిద్ధంగా ఉంటారు. కానీ, దాన్ని కూడా చూడాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉంది.

మ.**1.30**

ఇకపోతే చాలామటుకు ధాన్యాలకు సంబంధించి కూరగాయలకు సంబంధించి ఇక ఆనియన్ స్టోరేజీకి సంబంధించి కూడా మనం కోల్డ్ స్టోరేజీలు స్టార్ట్ చేయాలనుకుంటున్నాం . వాటిని ప్రభుత్వమే చేయాలంటే కష్టంగా వుంటుంది. అందువల్ల ప్రైవేట్ పార్టిసిపేషన్తొ ప్రతి మండలంలోనూ వాటిని ఏర్పా చేసే విషయం పరిశీలించాలని మంత్రి గారికి సూచన చేస్తున్నాను. మనం నాసిక్ నుంచి ఆనియన్ తీసుకొచ్చి ఏడు రూపాయల చొప్పున ఇక్కడ విక్రయిస్తున్నాం.

దానికి ప్రభుత్వం కిలోకు రు. 5 చొప్పున సబ్సిడీ భరించాల్సి వస్తున్నది. అలాగే చింతపండు మొదలైన వాటికి సబ్సిడీ క్రింద కనీసం ఐదారు కోట్ల నుండి పది కోట్ల రూపాయల వరకు ప్రభుత్వంపై భారం పడుతున్నది. ఇంతకుముందు స్నేహితులు చెప్పారు. రాష్ట్రంలో కోటి 69 లక్షల తెల్ల కార్డులిచ్చిన తరువాత బిలో పావర్టీలైన్ వారికి రు. 9కి కిలో చొప్పున బియ్యాన్ని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడితో చౌకధరల దుకాణాల ద్వారా ఇవ్వటం జరుగుతున్నది. ప్రభుత్వమే మార్కెట్లో ప్రవేశించి తక్కువ ధరలకు అన్ని వస్తువులు సరఫరా చేయాలని కొంతమంది మిత్రులు సూచిస్తున్నారు. ప్రభుత్వమే ఆ పని చేస్తే ప్రభుత్వమే బిజినెస్ చేసే పరిస్థితి వస్తుందికాబట్టి అప్పుడు బిజినెస్ చేసే వారి నుండి వ్యతిరేకత వచ్చే ప్రమాదముంటుంది. రాష్ట్రంలో ఒక కోటి 60 లక్షల తెల్ల కార్డులివ్వటం జరిగింది. కేంద్రం నుండి వచ్చే సబ్సిడీ బియ్యాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం బిలోపావర్టీ లైన్లో వున్న వారికి రు. 5.25 కిలో చొప్పున చౌక ధరల దుకాణాల ద్వారా ఇస్తున్నది.దానిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐదు రూపాయల సబ్సిడీనిస్తున్నది. పప్పుధాన్యాలు మొదలైన వాటి ధరల విషయంలో ప్రభుత్వం మార్కెట్ ఇటర్వెన్షన్ ద్వారా వాటిని నియంత్రించాల్సిన అవసరమున్నది. నిత్యావసర వస్తువుల ధరల విషయంలో ఎక్కడెక్కడ ప్రభుత్వం అక్కడ మార్కెట్ను నియంత్రించటానికి అవసరమైన మేరకు ఇంటర్వెన్షన్ చేయాల్సిన అవసరమున్నది. వీటి కోసం అవసరమైతే చట్టాలను సవరించటానికి కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. మార్కెట్ నియంత్రణకు అవసరమైన చట్టాలు, చర్యల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు సుమారు రెండు గంటల సేపు చాలా సుదీర్ఘంగా, సున్నితంగా తమ అభిప్రాయాలు తెలియజేయటం జరిగింది. శ్రీయుతులు దాడి వీర భద్ర రావు

---

[*] An asterisk before the name indicates confirmation by the Member.

గారు, పాలడుగు వెంకటరావుగారు,పువ్వాడ నాగేశ్వర్ రావు గారు, డాక్టర్ పి.నాగేశ్వర్ గారు, సిహెచ్.సీతారాము గారు, శ్రీ కె.ఆర్ ఆమోస్ గారు ప్రస్తుతమున్న ధరల పెరుగుదల మీద చాలా వివరంగా, విపులంగా మాట్లాడారు. ఈ మధ్య కాలంలో ధరలు పెరిగిన మాట వాస్తవం. అందుకే గౌరవ ముఖమంత్రి గారు సంబంధిత మంత్రిగా నన్ను, అగ్రికల్చర్ శాఖ మంత్రి గారిని మరియు సంబంధిత అధికారులను పిలిచి మీటింగ్ పెట్టి మార్కెట్ ఇంటర్వెన్షన్‌చేయాలనేదానిగురించి చాలా వివరంగా, విపులంగా చర్చ చేయటం జరిగింది. సివిల్ సప్లయ్స్ యాక్టివిటీ ఈజ్ ఎ వెరీ బిగ్ అండ్ వాస్ట్ సబ్జెక్ట్ ఈ రాష్ట్రంలో సుమారు 41,433 మంది డీలర్సున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ధనికులు ధనికులుగాను, పేదలు పేదలుగానే మిగిలిపోతున్నారు కాబట్టి వారి మధ్య అఘాతం పెరిగిపోతున్నందున దానిని తగ్గించాలనే ఉద్దేశంతో ఎంత ఖర్చు అయినా భరించాలని రు. 140 కోట్లు ఐరిస్ కార్డుల మీద ఖర్చు పెట్టి 2కోట్ల 22 లక్షల 19 వేల 873 మందికి కార్డులివ్వటం జరిగింది. ఇందులో అర్బన్ ఏరియాస్‌లో 36 లక్షల 29వేల920 మందికి తెల్లకార్డులు, రూరల్ ఏరియాస్‌లో ఒక కోటి 31 లక్షల,41 వేల 060 కలిపి కోటి 68 లక్షల70 వేల960 మందికి మొత్తం తెల్లకార్డులివ్వటం జరిగింది. అదేవిధంగా ఎఎవై క్రింద 20,205 కార్డులు రూరల్ ఏరియాస్‌లో, 12 లక్షల,32 వేల634 అర్బన్ ఏరియాస్‌లో కలిపి మొత్తం 14 లక్షల 35 వేల195 ఇవ్వటం జరిగింది. అన్నపూర్ణ కార్డులు 6,711 అర్బన్ ఏరియాస్‌లో, 49,019 గ్రామాలలో కలిపి మొత్తం 55,930 ఇవ్వటం జరిగింది. అంటే టోటల్‌గా అర్బన్ ఏరియాస్‌లో38 లక్షల,39 వేల148, గ్రామాలలో కోటి 45 లక్షల22వేల730 వెరసి కోటి 83 లక్షల,61వేల850 తెల్ల కార్డులు ఇవ్వటం జరిగింది. ఇక పింక్ కార్డులు పట్టణ ప్రాంతాలో38లక్షల 58వేల016 వున్నాయి. ఇందులో 350 టన్నుల బియ్యాన్ని ప్రతినెల పంపిణీ చేయటం జరుగుతున్నది. తెల్లకార్డుదారులకు ఒక్కొక్కరికి నాలుగు కిలోల చొప్పున సగటున 20 కిలోలు ఒక కుటుంబానికి కిలోరు. 5.20 పైసలకు చొప్పున ఇవ్వటం జరుగుతున్నది. ఎఎవై క్రింద రు. 3.50 పైసలకు కిలోకి చొప్పున నెలకు 35 కిలోలవరకు ఇవ్వటం జరుగుతున్నది. అదేవిధంగా పింక్ కార్డుదారులకు రు.9కి కిలోకు రు. 35 కిలోల వరకు ఇవ్వటం జరుగుతున్నది. అన్నపూర్ణ క్రింద పది కిలోల బియ్యం ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇస్తున్నాము. బిపిఎల్ వారికి రు. 13.50 పైసలకు కిలో చొప్పున 35 కిలోల వరకు చౌకధరల దుకాణాల ద్వారా ఇవ్వటం జరుగుతున్నది. కిరసనాయిల్ రు. 9.50 పైసలకు లీటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌లో అయితే పది లీటర్లు మునిసిపాలిటీ ఏరియాస్‌లో ఐదు లీటర్లు, రూరల్ ఏరియాస్‌లో మూడు లీటర్లు చొప్పున ఇవ్వటం జరుగుతున్నది.

మ. 1.40

ఈ విధంగా ఇంత పెద్ద ప్రక్రియ ఈ రాష్ట్రంలో జరుగుతున్నది. చాలామంది తెల్ల కార్డుల కోసం ఎమ్ఆర్ఒ, ఆర్‌డిఒ ఆఫీసుల చుట్టూ తిరిగి వేసారిపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం రు.140 కోట్లు ఖర్చు పెట్టి చాలా కార్డ్సు ఇవ్వడం జరిగింది. మన ప్రజాపథంలో 1.5 కోట్ల మంది కార్డులు కావాలని వచ్చారు. అంటే ఈ రాష్ట్రంలో ప్రతి వాడికీ కార్డు వచ్చిందని అర్థం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అందరికీ కార్డ్సు అందించే ప్రయత్నం చేసింది. ధరల పెరుగుదల గురించి చాలామంది చెప్పారు. దానితో మేము కూడా ఏకీభవిస్తున్నాము. ప్రతి నెల నేను, అగ్రికల్చర్ మినిస్టర్ గారు , మార్కెటింగ్‌మినిస్టరుగారు, సంబంధింత ఉన్నతాధికారులు ( మార్క్‌ఫెడ్, ఆయిల్ ఫెడరేషన్, సివిల్ సప్లైస్) ధరలను నియంత్రించడానికి ప్రయత్నం చేస్తున్నాము. రాష్ట్రంలో ఉన్న 100 రైతు బజార్లలో ఉల్లిగడ్డలు, టమాటాలు మొదలైనవి అందిస్తున్నాము. ఆనియన్స్ 19,354 క్వింటాల్సును కిలో రు.7లకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. వాటి ధర ఈ మధ్య

రు.24 ల వరకు పెరిగిన మాట వాస్తవమే. అవి ఈ రోజు కిలో రు.11 లేదా రు.12లకు దొరుకుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా ఇంటర్‌వెన్షన్ చేసింది. రాష్ట్రంలో విపరీతమైన వర్షాలు పడ్డాయి. కర్నాటక, మహారాష్ట్రలలో కూడా పంట దెబ్బతిన మాట వాస్తవము. న్యాచురల్ కెలామిటీ వచ్చినప్పుడు , ట్రాన్స్‌పోర్టు ఇబ్బంది వచ్చినప్పుడు, 600 కి. మీ.ల నుండి తీసుకురావాలంటే కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. అయినప్పటికీ ఆ ప్రాంతానికి సివిల్ సప్లైస్ అధికారులను పంపించి అక్కడి నుండి ఉల్లిగడ్డలు తీసుకురావడం జరిగింది. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చైనా భరించి 100 రైతు బజార్ల ద్వారా వాటిని పంపిణీ చేస్తుంది. రెడ్‌గ్రామ్‌ను ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా కన్స్యూమర్‌కు అందించి వెసులుబాటు కల్పించాలని రైతు బజార్ల ద్వారా విక్రయం చేస్తున్నాము. 330 క్వింటాల్సు రెడ్‌గ్రామ్ మొబైల్ వ్యాన్స్ ద్వారా కౌంటర్సు పెట్టి నిత్యావసర వస్తువులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు అందించాలని వారు ఇండ్ల వద్దకు తెచ్చి అమ్మే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. దీని గురించి అందరూ ఆలోచన చేసి వారి వారి జిల్లాల్లో ఉన్న రైతు బజార్లను, మొబైల్ కౌంటర్సును సందర్శించి బాగుందని చెబితే రాష్ట్ర ప్రభుత్వం అన్ని చోట్ల ఈ కార్యక్రమం ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది. రెడ్‌గ్రామ్ 1267 క్వింటాల్సు స్పెషల్ కౌంటర్సు పెట్టి విక్రయించడమే కాకుండా , మిల్లర్స్ ద్వారా కిలో రు. 32లకు విక్రయిస్తున్నారు. చింతపండు 42వేల క్వింటాల్సు కిలో రు. 30లకు రైతు బజార్లలో సప్లై చేస్తున్నాము. పామోలివ్ ఆయిల్ బయట ఉన్న రేటు కంటే రు.2 తగ్గించి ప్రతి రైతు బజార్‌లో వచ్చే జనవరి వరకు సప్లై చేద్దామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌరవ సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. డీజిల్, పెట్రోల్ ధర పెరిగిందని, ఉల్లి పాయల గురించి దాడి వీరభద్రరావుగారు చెప్పారు. హాస్టల్సులో సరిగా ఆహారం పెట్టడం లేదని అన్నారు. అటువంటివి ఉంటే సంబంధిత మంత్రిగారిదృష్టికి తీసుకువస్తే ఆ లోటుపాట్లను సరిదిద్దుతాము. అటువంటి అధికారుల మీద చర్య తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని మీకు మనవి చేస్తున్నాను. ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే అంతకుముందున్న ధరల నియంత్రణ చేసే కొన్ని చట్టాలలో మార్పు తేవడం వల్ల బ్లాక్‌మార్కెట్ చేసే వారి మీద చర్య తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. అప్పుడున్న కేంద్ర ప్రభుత్వానికి అప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కూడా చట్టాల సవరణలో సహకరించి ఉండాలి. దాని వల్ల రవాణా స్వేచ్ఛ వచ్చింది. అందువల్ల విపరీతమైన రేట్సు పెరగడం అనేది వాస్తవము. మనందరం పార్టీలకు అతీతంగా రైతు బజార్లకు వెళ్లి పరిశీలించుదాము. రోజు మాట్లాడిన సభ్యులందరి ప్రజా హృదయ ఘోషను అర్థం చేసుకున్నాము. ఆ విధంగా ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తాము. వారికి కృతజ్ఞతలు. పాలడుగు వెంకట్రావుగారు స్టోరేజ్ కెపాసిటీ పెంచాలని అన్నారు. దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి మండల స్థాయిలో డివిజన్ స్థాయిలో ఎక్కడ తీసుకుంటే బాగుంటుందని ఆలోచన చేస్తున్నాము. అంతేకాక శాసనసభ సమావేశాల తరువాత ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులతో చర్చించి వారి సహకారంతో స్టోరేజ్ కెపాసిటీ పెంచి, ఇలాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు రేట్సు పెరగకుండా ఉండేలా చేస్తాము. పువ్వాడ నాగేశ్వరరావుగారు సమీక్ష జరగాలని అన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్స్ ఆధ్వర్యంలో సమీక్షలు జరగక పోతే గవర్నమెంట్ ఉత్తర్వులు ఇస్తుంది. అవసరమైతే రాష్ట్రంలో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్సు, జాయింట్ కలెక్టర్సు పర్యవేక్షించి రేట్సును నియంత్రించే కార్యక్రమం చేస్తుంది. ఆహార సంఘాలు పెరుగుతున్న మాట వాస్తవము. కొన్ని చోట్ల ఆహార సంఘాలు ఏర్పాటు చేయలేదని నాకు తెలిసింది. గౌరవ సభ్యుల సూచనలు తీసుకొని జాయింట్ సభ్యులతో మాట్లాడే ప్రయత్నం కూడా చేస్తాము. రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్‌తో మాట్లాడి రైస్ కిలో రు. 10 .50కి విక్రయిస్తున్నాము. బయట కిలో రు. 18 ఉంటే రైతు బజార్లలో వాటిని రు. 15లకు విక్రయిస్తున్నారు. ఈ విధంగా మేము చేస్తున్నాము. సీతారామయ్యగారు కల్తీ నిల్వల గురించి చెప్పారు. ఈ రాష్ట్రంలో వెయిట్స్

అండ్ మెజర్స్ డిపార్ట్‌మెంట్ ఉందా అనే అనుమానం నాకు కూడా వస్తుంది. పత్రికలలో, మీడియా ద్వారా చూస్తున్నాము. లీగల్ మెటీరియాలజీ డిపార్ట్‌మెంట్ ద్వారా బ్లాక్ మార్కెట్ ఉన్న చోట ఏ వస్తువునైనా లోటుపాట్లు లేకుండా రైడ్స్ చేస్తున్నాము. ఆ విదంగా ధరలను కట్టుదిట్టం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంకా లోతుగా వెళ్లి రైడ్స్ జరిపి సంస్కారం లేని వ్యాపారం చేసే వారికి సరైన పద్ధతిలో వ్యాపారం చేయించే ప్రయత్నం చేస్తుంది. దిలీప్ కుమార్ గారు మాట్లాడుతూ రిలయన్స్ షాప్స్ వచ్చాయని చెప్పారు. భారత దేశం అంతా రిలయన్స్ షాప్స్ ప్రతి పట్టణంలో వచ్చాయి. వేరే రాష్ట్రాలలో ఎలా రియాక్ట్ అయ్యారో చూసుకొని రాష్ట్రప్రభుత్వం కూడా తగిన రీతిలో స్పందించడానికి ప్రయత్నం చేస్తుంది. మోహన్ రెడ్డిగారు ఉల్లిపాయల, గురించి టమాటాల గురించి అడిగారు . వాటి స్టోరేజ్ గురించి ప్రయత్నం చేస్తాము. డా. నాగేశ్వర్ మాట్లాడుతూ శాసనసభ నిపుణుల సంఘం వేయాలని, రైతు బజార్లలో మార్పులు తేవాలని, హార్టీ కల్చర్ స్పెషల్ జోన్ పెట్టాలని మంచి సూచన చేశారు. ప్రభుత్వ పరిధిలో దాని గురించి ఆలోచన చేస్తాము. ప్రణాళికా సంఘం గురించి చెప్పిన విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం మరింత లోతు అధ్యయనం చేసి వాటిలో ఉన్న మంచిని తీసుకొని చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. స్టోరేజ్ గురించి పెద్దయెత్తున ఇన్ ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఆలోచన చేసి తగిన విధంగా ముందుకు పోతుంది. సూపర్ మార్కెట్సు గురించి, హౌస్ కమిటీ గురించి కూడా సభ్యులు చెప్పారు. 303 క్వింటాల్సు టమాటాలు రైతు బజార్లలో కిలో రు.15 లకు దొరుకుతున్నాయి. షుగర్ కూడా కిలో 14.50లకు పిడిసిఎస్ సిస్టమ్‌లో విక్రయిస్తున్నాము. ముఖ్యంగా ఆనియన్స్, పామ్ ఆయిల్, రైస్, రెడ్‌గ్రామ్ , దాల్ మొదలైన నిత్యావసర వస్తువులు సామాన్య మానవుడికి కావలసిన వస్తువులు రైతు బజార్లలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఫిబ్రవరి నెలలో కేంద్రం నుండి కొన్ని ప్రత్యేక అనుమతులు తీసుకొని దాడి చేసి రు.89 కోట్లు పప్పుదినుసులు సీజ్ చేయడం జరిగింది.

మ.1.50

అవి మార్కెట్‌లోకి వస్తే కొంత రేట్లు తగ్గడానికి ఆస్కారం కలుగుతుంది. నాకు తెలిసినంతవరకు రెడ్‌గ్రామ్, బ్లాక్‌గ్రామ్, గ్రీన్ గ్రామ్ తదితరవన్నీ కలిసి 3.89 లక్షల క్వింటాళ్లున్నాయి. ఈ మధ్య కాలంలో సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు ద్వారా బియ్యం 5323 టన్నులు పంపిణీ చేయడం జరిగింది. రెడ్‌గ్రామ్ మొత్తం 1459 క్వింటాళ్లు పంపిణీ చేయడం జరిగింది. పామాయిల్ 595608 పాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా ఆనియన్స్ 17619 క్వింటాళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈవిధంగా రైతు బజారులో అన్ని రకాలుగా పంపిణీ చేస్తున్నాం .

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ గురించి, ధరల స్థిరీకరణ గురించి ప్రభుత్వం ముఖ్యమంత్రిగారితో కలిసి కొన్ని నిర్ణయాలు తీసుకున్నదని చెప్పారు. ఆ నిర్ణయాలేమిటో చెప్పాలని కోరుతున్నాను. ఈ ధరల స్థిరీకరణకు ఒక నిధిని ఏర్పాటు చేస్తామని గతంలో ప్రకటించారు. ఆ నిధిని ఏమైనా ప్రకటించడానికి అవకాశం వుందా? రైతులు తాము పండించిన ఉత్పత్తులను తీసుకువెళ్లి అమ్మడానికి వీలుగా గతంలో కొన్ని బస్సులుండేవి, వాటిని విత్‌డ్రా చేశారు. తిరిగి ఆ బస్సులను రెస్టోర్ చేస్తారా?

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : తప్పకుండా మీరు ఇచ్చిన సూచనలను పరిశీలిస్తాం .

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య ః అధ్యక్షా, ఈ నిత్యావసర వస్తువుల మీద ఈ మధ్య కాలంలో శాంపిల్‌గా తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, కర్ణాటక తదితర రాష్ట్రాలు అవేర్‌నెస్ క్యాంపులు కండక్ట్ చేశాయి. డొమెస్టిక్ ప్రొడక్ట్ క్రింద ఎంకరేజ్ చేస్తున్నారు. ఇన్‌క్లూడింగ్ ఫిష్ కల్చర్, ప్రాన్ కల్చర్ తదితర వాటిని రూఫ్ గార్డెన్స్‌లో, మిద్దెల మీద, ఓపెన్ ప్లేసెస్‌లో టేకప్ చేయడానికి ప్రోత్సహిస్తున్నారు. అలాంటి కాన్‌సెప్ట్‌ను, కల్చర్‌ను మన రాష్ట్రంలో కూడా డెవలప్ చేయాలని కోరుతూ ఒక సూచన చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు ః గత ప్రభుత్వం కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకుంది, దాని వల్ల ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు ఇతరత్రా పెరగడానికి అవకాశం కలిగిందని మంత్రిగారు చెప్పారు. ఆ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఈ ప్రభుత్వమైనా పునఃసమీక్షించి తగిన విధంగా నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం వుందని చెబుతున్నాను . ఉదాహరణకు ఫ్యూచరిస్టిక్ ట్రేడింగ్ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే. ఈ ప్రభుత్వం దాన్ని తిరగదోడి ప్రజల తరపున మంచి నిర్ణయాలు తీసుకోవాలి. సభ తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపిస్తే బాగుంటుందని నా అభిప్రాయం . దాని మీద మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి ః కొన్ని లక్షల కార్డులు పెరిగాయని మంత్రిగారు చెప్పారు. 1992-93 లో ఎన్ని రేషన్ షాపులైతే వున్నాయో ఇప్పుడు కూడా అనే వున్నాయి, ఒక్కటి కూడా పెరగలేదు. దీనివల్ల ప్రజలు నిజంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపుల సంఖ్య పెంచితే డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరుగుతుంది, సమస్యలు తగ్గుతాయి. కావున రేషన్ షాపుల సంఖ్యను పెంచాలని కోరుతున్నాను.

SRI SYEDAITAF HYDER RAZVI:S It is a v ery important issue relating to common men problem. We have to find out certain way and find out solution also. The implementation programmes are there. The systems are there. We must see whether those programmes are implemented or not. That is why agitations are there. There has to be some long term programme to benefit the common man.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి ః ఈ రేషన్ షాపులను పెంచాలన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి త్వరితగతిన ఒక నిర్ణయం తీసుకుంటుంది ఈ ప్రభుత్వం . ప్రభుత్వంలో ఈ విషయం పరిశీలనలో వుంది. సభ్యులు చెప్పినటువంటి ఈ విషయాన్ని త్వరితగతిన పరిశీలిస్తాం .

MR. CHAIRMAN ; Now the House is adjourned to meet again at 10.00 AM tomorrow the 19th July, 2007.

(The house then adjourned at 1.57 PM to meet again at 10.00 AM on Thursday the 19th July, 2007)